WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం, 16 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 74
పేజీలు: 08 | వెల: రూ.2:00




## స్టూడెంట్ వీసా రద్దు..

అగ్రరాజ్యం నుంచి విద్యార్థిని వెనక్కి

న్యూఢిల్లీ, మార్చి15(సాక్ష్యం): అక్రమ వలసదారులను వెతికి మరీ వెనక్కి పంపిస్తున్న అగ్రరాజ్యం అమెరికా.. తాజాగా ఓ విద్యార్థిని వీసాను రద్దు చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా అమెరికా వెనక్కి పంపుతున్న వారిలో ఎలాంటి పత్రాలు లేకుండా అడ్డదారుల్లో సరిహద్దులు దాటి అమెరికా చేరుకుని నివసిస్తున్నవారే ఉన్నారు. కొందరు మాత్రం స్టూడెంట్ వీసాపై వెళ్లి.. చదువు పూర్తయిన తర్వాత వీసా గడువు ముగిసిన తర్వాత

మిగతా 2 లో..



## బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం

జాకీ పెట్టిలేపినా బీఆర్ఎస్ లేవదు
కేంద్ర మంత్రి బండిసంజయ్

కరీంనగర్,మార్చి15(సాక్ష్యం): రాష్ట్రంలో పాలన అదుపు తప్పిదని.. కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. బీజేపీ నేత రాజాసింగ్ కామెంట్స్‌పై బండి సంజయ్ స్పందించారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు

మిగతా 2 లో..

# ఆడ బిడ్డలకు స్వేచ్ఛ కల్పించాం

ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం

- రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం..
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం..
- 5000 స్కూల్స్ ను బీఆరెస్ మూసివేసింది
- 1000 ఆర్టీసీ బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చాం
- బతుకమ్మ చీరల పేరుతో దోపిడీ చేశారు
- అందుకే బతుకమ్మ చీరలను రద్దు చేశాం
- రొజా రొయ్యల పులుసు తినలేదా కేసీఆర్..
- కృష్ణాజలాలపై చర్చకు సిద్ధమా?
- బీఆరెస్ మార్చురీలో ఉందని అన్నాను
- కేసీఆర్‌ను అన్నట్టు తప్పుడు ప్రచారం
- కేసీఆర్ 100 సంవత్సరాలు ఆరోగ్యంతో బతకాలి
- కేసీఆర్ ప్రతిపక్షంలో అక్కడ అలాగే ఉండాలి..
- మేం అధికారపక్షంలో ఇక్కడ ఇలాగే ఉంటాం
- రైతు సమస్యలపై కేసీఆర్‌తో ఎపుడైనా చర్చకు సిద్ధం
- 15నెలల్లో రెండుసార్లు హాజరు
- 57లక్షల జీతం మాత్రం జమ
- కేసీఆర్ గైర్హాజరుపై రేవంత్ మండిపాటు
- సభకు వచ్చి చర్చల్లో పాల్గొనాలని సూచన
- రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా మండలిలో బీఆర్ఎస్ వాకౌట్
- గుత్తా సుఖేందర్‌రెడ్డి తాతా మధుపై అసహనం
- గుత్తా తీరును తప్పుపట్టిన ఎమ్మెల్సీ కవిత



## రెండోసారి మళ్లీ నేనే ముఖ్యమంత్రిని

- చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి
- జర్నలిజం ముసుగులో విషసంస్కృతి
- సమాజానికి చీడపురుగులా తయారైయ్యారు
- ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా?
- వాళ్ల కామెంట్స్ చూస్తుంటే రక్తం మరిగిపోతుంది
- ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఊరుకుంటున్నాం
- లేకుంటే పరిస్థితి ఇంకోలా ఉంటుంది
- మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి15(సాక్ష్యం): రెండో సారి కూడా తానే ముఖ్యమంత్రి అవుతానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనమండలి వాయిదా అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'మొదటి సారి భారాసపై వ్యతిరేకతతో ఓటు వేశారు. రెండో సారి మా మీద నమ్మకంతో ప్రజలు ఓటేస్తారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తా. ఇచ్చిన

మిగతా 3 లో..

హైదరాబాద్,మార్చి15(సాక్ష్యం): గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై మాట్లాడిన రేవంత్ రెడ్డి చాలా అంశాలపై స్పందించారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను ఓడించిన ప్రజలే తప్పు చేశారని బీఅరెస్ నేతలు అంటున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజలను తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు వాళ్ల స్టేచర్‌పైన ఉన్న ఆలోచన తెలంగాణ ఫ్యూచర్ పైన లేదా అని నిలదీశారు.ప్రజలు ఇచ్చిన తీర్పుతో బీఆరెస్ మార్చురీలో ఉందని తాను మాట్లాడినట్టు వివరణ ఇచ్చారు. దాన్ని కేసీఆర్‌ను అన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి మాటలు కేసీఆర్‌ను అనేంత కుంచిత బుద్ధి తనకు లేదన్నారు. కేసీఆర్ 100 సంవత్సరాలు ఆరోగ్యంతో బతకాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కేసీఆర్ ప్రతిపక్షంలో అక్కడ అలాగే ఉండాలి..

మిగతా 2 లో..

# నిలిపివేయండి

## రాయలసీమ ఎత్తిపోతలకు అటవీ శాఖ అనుమతి నిరాకరణ

తెలంగాణ ఫిర్యాదుతో కేంద్రం నిర్ణయం
మళ్లీ విధి విధానాలు తయారు చేయాలని ఆదేశాలు జారీ

హైదరాబాద్,మార్చి15(సాక్ష్యం): రాయలసీమ ఎత్తిపోతల పథకానికి కేంద్ర అటవీ శాఖ నిపుణుల మదింపు కమిటీ(ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ) అనుమతిని నిరాకరించింది. గతనెల 27న వివిధ ప్రాజెక్టుల అనుమతి కోసం జరిగిన ఈఏసీ సమావేశంలో ఈ ప్రాజెక్టుకు మళ్లీ అనుమతి కోసం విధివిధానాల (టర్మ్ అండ్ రిఫరెన్స్)ను జారీ చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితుల్లోనూ పర్యావరణ అనుమతి ఇవ్వరాదని కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖకు రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,

మిగతా 3 లో..



## కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం

- తెలంగాణకోసం పదవులు వదులుకున్న చరిత్ర మాది
- పదవులకోసం వెంపర్లాడిన వ్యక్తి ఉత్తమ్
- మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్,మార్చి15(సాక్ష్యం): కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నాటి నుంచి నేటి వరకు అన్యాయమే జరిగిందని, ఇప్పుడు జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు

మిగతా 3 లో..

## హైపర్‌లూప్ ట్రైన్ రాబోతుంది

- బుల్లెట్ ట్రైన్‌కు ధీటుగా భారత్‌లో హైపర్‌లూప్
- ప్రయోగాత్మక దశలో ప్రాజెక్టు

న్యూఢిల్లీ, మార్చి15(సాక్ష్యం): భారతీయ రైల్వే సహకారంతో చెన్నై ఐఐటీ టీమ్ 422 మీటర్ల హై స్పీడ్ టెస్ట్ ట్రాక్ సిద్ధం చేసింది. కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ హైపర్ లూప్ ప్రాజెక్ట్‌ను సందర్శించి పురోగతిపై సమీక్షించారు. హైపర్ లూప్ ట్రాక్ ప్రాజెక్ట్‌లో పురోగతిపై హర్షం వ్యక్తం చేశారాయన. ఈ ప్రాజెక్ట్ కోసం ఎంతో కృషి చేస్తున్న చెన్నై ఐఐటీ టీమ్‌ను అభినందించారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు రెండు విడతలుగా కేంద్రం దాదాపు 18 కోట్లు మంజూరు చేసింది. మూడో విడతగా మరో 8 కోట్ల నిధులను ప్రకటించారు. చైన్నై ఐఐటీ ప్రొఫెసర్లు..స్టూడెంట్స్‌తో ఇంటారాక్టయ్యారు అశ్వీనీ వైష్ణవ్. వేగంతో పాటు భద్రతకు ప్రాధాన్యతను ఇస్తూ ఈ ప్రాజెక్ట్‌ను సక్సెస్ చేయాలని సూచించారు . హైపర్‌లూప్ అంటే వేగంగా ప్రయాణించేందుకు తయారుచేసే హైస్పీడ్ ట్రాక్ , ప్రత్యేకంగా విద్యుదయస్కాంత ట్రాక్‌ను తయారుచేస్తారు .ఒక ప్రత్యేకమైన ట్యూబ్‌లో ఈ ట్రాక్ ఉంటుంది. ఈ



హైపర్‌లూప్‌లో రైళ్లు గంటకు వెయ్యి కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తాయి. మరింత అభివృద్ధి చేస్తే ఈ హైపర్‌లూప్ గంటకు 12వందల కిలోమీటర్ల వరకు వెళ్లగలదు. ఒక ట్యూబ్‌లో వ్యాక్యూమ్ సృష్టించడం ద్వారా ఇది పరుగులుదీస్తుంది. ప్రస్తుతం ఇది ప్రయోగాత్మక దశలో ఉంది.

# విమానాశ్రయాల తరహాలో బేగంపేట రైల్వే స్టేషన్



- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులు ప్రారంభం

హైదరాబాద్,మార్చి15(సాక్ష్యం): అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి బేగంపేట రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైల్వేలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు. త్వరలోనే బేగంపేట రైల్వే స్టేషన్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. మరో 10 శాతం పనులు పూర్తి కావాల్సి ఉందని, విమానాశ్రయాల తరహాలో రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రూ.26.55 కోట్లతో మొదటి విడత పనులు జరుగుతున్నాయని, మరో రూ.12 కోట్లతో రెండో విడత పనులు పూర్తి చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా దశల వారీగా అభివృద్ధి

మిగతా 3 లో..




# సంపాదకీయం

## దక్షిణాది తురుపుముక్క పవన్ కళ్యాణ్ !

జనసేనాని,ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం వేదికగా పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగం పరిశీలిస్తే..ఆయనలో పరిణతి చెందిన రాజకీయ నాయకుడిని చూడవచ్చు. దేశం పట్ల, ప్రజల సమస్యల పట్ల నిబద్ధత కలిగిన నాయకుడిని చూడవచ్చు. అలాగే దక్షిణాదిలో ఇక నాయకులకు కొరత లేదన్న విషయమూ గమనించవచ్చు. ఎంతో హుందాగా, ఉన్నది ఉన్నట్లుగా.. ముక్కుసూటిగా ఆయన తన అంతరంగాన్ని ఆవిష్కరించారు. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు, విద్యాసాగర్ రావు లాంటి నేతల తరవాత అంతకన్నా బలమైన నాయకుడు ఆయనలో కనిపించాడు. తెలుగుదేశం నుంచి రామ్మోహన్ నాయుడు మంచి వక్తగా పేరు పొందారు. పార్లమెంటులో కూడా చురుకైనా పాత్ర పోషిస్తున్నారు. ఆయన కూడా దక్షిణాది నుంచి మంచి నేతగా ఎదిగే లక్షణాలను పుణికి పుచ్చు కున్నారు. అయితే పవన్ కళ్యాణ్ ఓ రకంగా దక్షిణాదికి తురుపుముక్కగా చెప్పుకోవచ్చు. పవన్ మాట్లాడినప్పుడల్లా ప్రకాశ్ రాజ్ లాంటి వారు విమర్శలు చేస్తూనే ఉన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడినా విమర్శించన ఘనుడు ప్రకాశ్ రాజ్. తాజాగా కూడా దక్షిణాన హిందీ గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడిన దానికి విపరీత వ్యాఖ్యాలను చేశారు. ఇదంతా పక్కన పెడితే దక్షిణాదిలో గట్టిగా నిలబడే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఉంటారని చెప్పడంలో సందేహం లేదు. దేశం గురించి, సమస్యల గురించి బాగా అవగాహనతో ఉన్న నేత పవన్ కళ్యాణ్ అనడంలో సందేహం లేదు. ఆయన చేసిన ప్రసంగం, సమస్యలు, దేశం పట్ల ఉన్న అవగాహన ఇవన్నీ కూడా పరిణతి చెందిన నేతగా నిలబెట్టాయనడంలో సందేహం లేదు. జనసేన 11 ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని,..ఎన్నో కష్టష్టాలను ఓర్చుకుని..వేధింపులను తట్టుకుని...అరాచక పార్టీని అధికారం నుంచి దింపడమే కాదు...11 సీట్లకే పరిమితం చేశామని జనసేనాని తన పోరాట పటిమను, పడ్డ కష్టాలను వివరించారు. నిజానికి ఎపిలో జగన్ రాజ్యంలో విపక్ష నేతలను కట్టి పడేయడం లక్ష్యంగా పాలన సాగించారు. అసెంబ్లీ గేటును కూడా తాకనివ్వమని చెప్పిన వారిని అధికారానికి దూరం చేశామని పవన్ అందుకే అన్నారు. ఆయనలో ఉన్న కసి, పట్టుదలను ఈ సందర్భంగా మనం గమనించవచ్చు. ఎంతపట్టుదల, నమ్మకం, సమస్యల పట్ల అవగాహన, ప్రజల పట్ల విశ్వాసం ఉంటే తప్ప రాజకీయనేతగా నిలబడలేరు. ఎన్టీఆర్ తొలినాళ్లలో రాజకీయాల్లోకి వచ్చిన సందర్భంగా మాట్లాడిన తీరును బేరీజు వేసుకుంటే ఇప్పుడు..పవన్ కళ్యాణ్ తీరు అలాగే ఉంది. ఆయనకు దేశం పట్ల ఉన్న అంకితభావం కనిపిస్తోంది. హిందీభాష పట్ల జరుగుతున్న రగడ, సనాతన ధర్మాన్ని కించపరుస్తున్న తీరును కూడా ఆయన గట్టిగానే ఎదుర్కొన్నారు. పివి నరసింహారావు తరవాత దక్షిణాదిలో పలువురు నేతలు వెలుగులోకి వచ్చారు. ప్రముఖంగా వెంకయ్యనాయుడు, జైపాల్ రెడ్డి ఉన్నారు. వీరి తరవాత ఇప్పుడు నాయకులు లేకుండా పోయారు. భాషపై స్పష్టమైన ఆధిక్యం ఉండాలి. అలాగే తాను చేయగలనన్న ధైర్యం ఉండాలి. ఇవి పవన్‌లో చూస్తున్నాం. ఎన్నికల్లో ఓడినా అడుగు ముందుకే వేశామని, ఎన్నికల్లో విజయం సాధించామని పవన్ కళ్యాణ్ అనడంలో ఓ ధైర్యం కనిపించింది. 'మనం నిలబడ్డాం.. పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టాం. 2019లో మనం ఓడిపోయినప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు. మన ఆడపడుచుల్ని అవమానించారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టారు. ఇదేం న్యాయం అని వీర మహిళలు అడిగితే కేసులు పెట్టి జైళ్లలో వేశారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిని కూడా జైల్లో పెట్టారు. నన్ను అణచివేసేందుకు అనేక కుట్రలు చేశారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని ఛాలెంజ్ చేశారు. 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంట్‌లో అడుగు పెట్టాం. దేశమంతా మన వైపు చూసేలా 100 శాతం స్ట్రయిక్ రేట్ సాధించాం అంటూ ఆయన ఉద్వేగపూరితంగా చేసిన ప్రసంగం నిజంగానే ధీరోదాత్త నాయకుడి పాత్రను ఆవిష్కరించారు. భయం లేదు కాబట్టే ఇంత దూరం వచ్చా. గుండె ధైర్యమే కవచం' అని పవన్ చేసిన ప్రసంగ పాఠం ఆయనలో లోలోతుగా ఉన్నా పరిణతి చెందిన నాయకుడిని చూడవచ్చు. 'జనసేన జన్మస్థలం తెలంగాణ.. కర్మస్థానం ఆంధ్రప్రదేశ్. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్యుల కవిత్వంతో ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించడమే గాకుండా దేశం కోసం నిలబడ తామని ప్రకటించిన తీరును చూశాక తప్పకుండా పవన్ దక్షిణ్రాది రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తారనడం లో ఎలాంటి సందేహం లేదు. అలాగే ఆయన మాటమీద నిలబడతారని కూడా చెప్పవచ్చు. డిప్యూటి సిఎంగా ఇప్పటికే ఆయన చేపట్టిన పనులు ప్రజల్లో విశ్వాసం నింపాయి. సమస్యలపై పట్టుదలతో ముందుకు సాగుతున్న తీరు కూడా ప్రజల్లో ఆదరణను పెంచాయి. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తాం.. అనే మాటలు నిజం చేశాం. బహు భాషలే భారతదేశానికి మంచిదని ప్రకటించారు. తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలకు ఒకే సిద్ధాంతం ఉండాలని హిందీవ్యతిరేక తీరును గట్టిగానే తూర్పార బట్టారు. జనసేన వంద శాతం స్ట్రయిక్ రేట్ సాధించిందంటే.. అందుకు ఏడు సిద్ధాంతాలే కారణం. ఎంతో ఆలోచించి ఏడు సిద్ధాంతాలు పెట్టాం. సినిమాల్లోనూ దేశ భక్తి ఉండాలని తపించేవాడిని. సమాజంపై అవగాహన లేకుండానే పార్టీ పెట్టేస్తామా? సమాజంలో మార్పు కోసం వచ్చా.. ఓట్ల కోసం కాదు. భిన్నమైన వ్యక్తుల్లో ఏకత్వం చూడగలగడమే నా ఐడియాలజీ అని భావోద్వేగంతో చేసిన ప్రసంగం ఇప్పుడు రాకీయాల్లో మార్పుకు శ్రీకారం అవుతుందనడంలో సందేహం లేదు. రాజకీయాల్లో సైద్ధాంతిక విధానాన్నే ఎంచుకున్నా. ఎంత పోరాటం చేస్తే ఇక్కడికి వచ్చాం.. అర్థం చేసుకోవాలి. బలమైన దేశం కావాలంటే.. బలమైన ప్రజలు ఉండాలి. దేశం కోసం బలంగా నిలబడే యువత ఉంటేనే దేశం మారుతుంది. భవిష్యత్తును నిర్మించే యువ నాయకత్వం రావాలి. భవిష్యత్తుకు దిశా నిర్దేశర చేయాల్సిన సమయం. సనాతన ధర్మం నా రక్తంలోనే ఉంది.. నిరూపించుకోవాల్సిన అవసరం లేదని ఇలా చెబుతూ పోతుంటే...ఆయన ధృడసంకల్పాన్ని చూడవచ్చు. ఎవరెన్ని విమర్శలు చేసినా, రాజకీయంగా విభేదించినా పవన్ కళ్యాణ్ దక్షిణ భాతర దేశంలో మరో అద్భుతమైన నేతగా నిలబడతారనడంలో సందేహం లేదు.

# ఆడ బిడ్డలకు స్వేచ్ఛ కల్పించాం

మొదటిపేజీ తరువాయి..

మేం అధికారపక్షంలో ఇక్కడ ఇలాగే ఉంటామని అభిప్రాయపడ్డారు. కెసీఆర్ సభలో ఉండి వారి అనుభవంతో సూచనలు ఇస్తే వాటిని తీసుకోవడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు రేవంత్. నోటిఫికేషన్లు ఇచ్చామని చెప్పుకుంటున్నవాళ్ళు పదేళ్లలో ఎందుకు ఉద్యోగాలను భర్తీ చేయలేదని ప్రశ్నించారు. దేశ చరిత్రలోనే 57,924 ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అని చెప్పుకొచ్చారు. వాళ్ల హయాంలో 22.9 శాతం ఉన్న నిరుద్యోగ సమస్యను %ూ% 18.1 శాతానికి తగ్గించిన చరిత్ర తమదని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అన్ని యూనివర్శిటీ వీసీల నియామకం సామాజిక వర్గాల వారిగా ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేశామన్నారు. వీసీ లిస్టు తీద్దాం.. మేం సామాజిక న్యాయం చేసింది నిజమో కాదో చూద్దామన్నారు. విలాసవంతమైన జీవితాలకు భంగం కలిగించానని వాళ్లకు కోపం ఉండొచ్చన్నారు రేవంత్. కానీ కుల దురహంకారం ప్రదర్శించడం న్యాయమా? అని ప్రశ్నించారు. గవర్నర్, స్పీకర్‌లను గౌరవించరు%ూ% ఏకవచనంతో సంభోదిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని సమర్థించుకుంటూ ధర్నాలు చేస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లు.. దావత్‌లు ఇచ్చే దోస్తులేనా బీఆరెస్‌కు కావాల్సిందీ అని నిలదీశారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి బీఆరెస్‌కు పట్టదా అని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సమస్యలపై కేసీఆర్‌తో ఎపుడైనా చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు రేవంత్ రెడ్డి. తెలంగాణలో మహిళలు ఇంటిబిడ్డగా తనను చూసుకుంటున్నారని అన్నారు. ఆడ బిడ్డలకు స్వేచ్ఛ కల్పించాలని ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని



తెలిపారు. "రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 5000 స్కూల్స్ ను బీఆరెస్ మూసివేసింది. స్కూల్ యూనిఫాంలు కుట్టే బాధ్యత మహిళా సంఘాకు ఇచ్చాం. 1000 ఆర్టీసీ బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చాం. 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే బాధ్యత మహిళా సంఘాలకు ఇచ్చాము." అనితెలిపారు. బతుకమ్మ చీరల పేరుతో దోపిడీ చేశారని వాటిని రద్దు చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు చీరలు ఇస్తున్నామని వెల్లడించారు. కోటి 30 లక్షల చీరలు నేతన్నలకు ఆర్డర్ ఇచ్చామని వివరించారు. ఒక భావోద్వేగంతో తెలంగాణను అభివృద్ధి చేయాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. నేను ఏదైనా తప్పు చేస్తే .. కేసీఆర్, బీఆర్ఎస్ క్షమాపణ చెప్పేందుకు నేను రెడీ అన్నారు. మీరు స్ట్రెచర్ గురించి మాట్లాడుతున్నారు.. మీకు స్టేట్ ఫ్యూచర్ అవసరం లేదున్నట్టు ప్రవర్తిస్తున్నారు. మార్చురీ అనే పదం %దీ=ూ% పార్టీని అన్నాను...కెసిఆర్ ను కాదు అని స్పష్టం చేశారు.

కెసిఆర్ కుర్చీని నాలుగుకోట్ల మంది గుంజుకుని నాకు ఇచ్చారు.. ఇప్పుడు కెసిఆర్ తో ఉందేమిటి? కెసిఆర్ ఎల్లప్పుడు ఆయుర్ అనారోగ్యాలతో ఉండాలని రేవంత్ ఆకాక్షించారు. నిండు నూరేళ్లు కెసిఆర్ ప్రతిపక్షంలో ఉండాలి. నేను ఇక్కడే ఉండాలి. అప్పట్లో ఏపీ మినిస్టర్ రోజా చేసిన రొయ్యల పులుసు తిన్నది కెసిఆర్ కాదా? రాయలసీమ లను రత్నాల సీమ చేసింది కెసిఆర్ కాదా ? రొయ్యల పులుసు తిని.. పాలమూరు ఎంపీగా చేసిన మాకు ఎండబెడతావా? ఇదా మీ.. నీతి జాతి.? కమిషన్ లకు అమ్ముడుపోకుండా జూరాల నుండి కృష్ణా నీళ్లు తీసుకుంటే%ూ% ఇప్పుడు ఏపీ మన ముందు మోకరిల్లేదన్నారు. మొత్తంగా తెలంగాణను అందినకాడికి దోచుకొన్న తండ్రి, కొడుకు,అల్లుడు లు పైశాచికానందం పడుతున్నారు. రాష్ట్రంలో విషాదం అయ్యితే చాలు వారు అంతులేని ఆనంద పడుతున్నారు. 15 నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్న ఏకైక ప్రతిపక్షనేత కెసిఆర్ అని సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సమాధానం చెబుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకూ రూ.57 లక్షల జీతం తీసుకుని కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. నిద్రపోయే వారిని లేపొచ్చు కానీ.. నటించే వారిని లేపలేం. సభకు వచ్చి కేసీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలి. ఆయన సభకు రాకుండానే లక్షల రూపాయలు జీతంగా తీసుకుంటున్నారు. అసెంబ్లీకి కేసీఆర్ రారు.. ఆయన తన నియోజకవర్గంలోనూ క్షేత్రస్థాయిలో పర్యటించరని అన్నారు. . రైతుల ఆత్మహత్యలకు వారి అప్పులే ప్రధాన కారణం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం. ఆరు నెలల్లోనే రూ.25 వేల కోట్ల రుణమాఫీ కింద చెల్లించాం. అన్నదాతలకు క్వింటాల్ వరికి రూ.500 బోనస్ ఇస్తున్నాం. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకుండానే 1.57 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ప్రజలే అంటున్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే రైతులకు నీరిస్తున్నాయి. ఎన్నికల కోడ్ సాకుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రైతుబంధు చెల్లించాం. భూమి లేని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఇచ్చాం. రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చే పథకం తెచ్చాం. కాళేశ్వరం నుంచి చుక్కనీరు లేకుండా రికార్డు స్థాయి పంటలు పండాయి. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లే అని గతంలో కేసీఆర్ అన్నారు. కానీ మేం మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం. అలాగే మహిళా సాధికారతకు ఎన్నో పథకాలు చేపట్టాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ

బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దాని కోసం రూ.1,775 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో కేసీఆర్ ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఇచ్చారా?. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే మా లక్ష్యం. మహిళా సంఘాలకు వెయ్యి ఆర్టీసీ అ÷–దదె బస్సులు ఇచ్చాం. వారికి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ఎ÷–లాంట్లు అందిస్తాం. కేసీఆర్ విషయంలో స్ట్రెచర్‌పై మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నామని రేవంత్ చెప్పారు. కాగా, తెలంగాణ శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుండగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పెద్దఎత్తున నిరసనకు దిగారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం శాసనమండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు. రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే రాయలసీమను రతనాల సీమ చేస్తా అని అన్నారని.. కానీ గుండెల్లో పెట్టుకుని మహబూబ్‌నగర్ ప్రజలు రాజకీయ భిక్షపెడితే గుండెల మీద తంతారా అని, ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారన్నారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని గుర్తుచేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా అని నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రాజెక్ట్ పనులే చేపట్టలేదన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సానుభూతి చూపించాల్సిన బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ మండిపడ్డారు. 'మీ స్ట్రేచర్ గురించి ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ మీద లేదా. బీఆర్ఎస్ ఇప్పుడు మార్చురీలో ఉందని అన్నా.. తప్పేముంది. నేను కేసీఆర్‌ను కించపరిచినట్టు కేటీఆర్, హరీష్ రావు విమర్శిస్తున్నారు. కేసీఆర్ వందేళ్లు జీవించి ప్రతిపక్షంలోనే ఉండాలని కోరుకుంటున్నా' అంటూ సీఎం వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయని సీఎం అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వానికి ప్రజాస్వామ్య విలువలు

పాటించలేదని విమర్శించారు. మహిళా గవర్నర్‌ను గత ప్రభుత్వం అవమానించిందన్నారు. గవర్నర్ ప్రసంగం గాంధీభవన్‌లో కార్యకర్త ప్రసంగంలా ఉందని కొందరు తమ అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉండదని.. తమ కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజాపాలన అని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తి కాదన్నారు. బలహీనవర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అవహేళన చేసిందంటూ వ్యాఖ్యలు చేశారు సీఎం. అయితే సీఎం మాట్లాడుతున్న సమయంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం ప్రసంగాన్ని వినబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. బీఆర్ఎస్ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సున్నానే మిగులుతుందంటూ ఎద్దేవా చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన అంశాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయని తెలిపారు. కనీస అవగాహన లేకుండా విపక్ష నేతలు మాట్లాడుతున్నారన్నారు. ప్రజల కోసం విపక్షాలు సూచనలు చేస్తే స్వీకరిస్తామన్నారు. గత ప్రభుత్వం కేబినెట్ ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగం ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు గవర్నర్ వ్యవస్థపై నమ్మకం లేదన్నారు. అప్పులతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. మొదటి ఏడాదిలోనే రూ.20 వేల కోట్లకుపైగా రుణమాఫీ చేశామన్నారు. మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామన్నారు. రైతుల నుంచి ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేస్తామని వెల్లడించారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. గతంలో ఎక్కడ పంట పండినా కాళేశ్వరం వల్లే అన్నారని.. కానీ కాళేశ్వరం నీళ్లు లేకున్నా రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిందని తెలిపారు. గత ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేసిందన్నారు. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ అనలేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శనివారం సభలో అసహనం ప్రదర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై కోపాన్ని చూపించారు. 'ఏందయ్యా నీ లొల్లి.. రోజూ న్యూసెన్స్ చేస్తున్నావ్..' అంటూ గద్దింపు ధోరణిలో మాట్లాడారు. సాటి సభ్యుల ముందు తాతా మధును అగౌరవపరిచారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీరును బీఆర్ఎస్ పార్టీ తప్పుపట్టింది. సభలో ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి తమ సభ్యుడిని ఉద్దేశించి న్యూసెన్స్ అనే పదం వాడటం కరెక్టు కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దీనిపై ఆమె మండలిలో మాట్లాడుతూ.. సభలో మా సభ్యుడిని ఉద్దేశించి మీరు న్యూసెన్స్ అనే పదం వాడారని, తాను మీకు చెప్పేందుకు పెద్దదాన్ని కాదని, ఆ పదాన్ని దయచేసి రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. కాగా, మండలి ఛైర్మన్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మీడియా సమావేశం పెట్టనున్నట్లు తెలిసింది. మీడియా సమావేశం పెట్టి స్పీకర్ తీరును విమర్శించనున్నట్లు సమాచారం.

## బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం

మొదటిపేజీ తరువాయి..

పార్టీల మధ్య రహస్య సమావేశాలు జరిగి ఉండవచ్చని చెప్పారు. రాజాసింగ్ చేసిన కామెంట్లను తాను చూడలేదని బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీకి ఎవరితోనూ రహస్య ఎజెండాలు, సమావేశాలు ఉండవని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు.. బీజేపీని అడిగే ఇచ్చారా అని ప్రశ్నించారు. పంటలు ఎండుతుంటే కాంగ్రెస్‌కు పట్టదా అని నిలదీశారు. బీఆర్ఎస్‌ను జాకీ పెట్టి లేపినా ఇక లేవదని విమర్శించారు. డిలిమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం జరగలేదని అన్నారు. ఒక వర్గం, ప్రాంతం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని తేల్చిచెప్పారు. కేంద్రం ప్రకటన చేయకముందే ప్రతిపక్షాలు హడావుడి చేస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ డ్రగ్స్‌కు అడ్డాగా మారిందని బండి సంజయ్ ఆరోపించారు.

## స్టూడెంట్ వీసా రద్దు..

మొదటిపేజీ తరువాయి..

కూడా అక్కడే తిష్టవేసినవారు కొందరున్నారు. మొత్తంగా అక్రమంగా అమెరికాలో ఉంటున్న భారతీయుల్లో అత్యధికంగా పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి ఉత్తర, పశ్చిమ భారత రాష్ట్రాలకు చెందినవారే ఉన్నారు. దక్షిణాది నుంచి వెళ్లేవారు చదువుకోసం స్టూడెంట్ వీసాపై, ఉద్యోగం కోసం వీసాపై వెళ్తుంటారు. డాక్యుమెంట్లు పక్కాగా ఉంటాయి. వీసా గడువు ముగిసేలోపే కొనసాగింపు తెచ్చుకోవడం.. కుదరకపోతే వెనక్కి వచ్చేయడం జరుగుతుంది. కానీ ఇప్పుడు అర్ధాంతరంగా ఓ విద్యార్థిని వీసాను రద్దు చేయడమే కొత్త చర్చకు తెరలేపింది. మెరికాలోని కొలంబియా యూనివర్శిటీలో "అర్బన్ ప్లానింగ్" అంశంపై పరిశోధన విద్యార్థి గా ఉన్న రజనీ శ్రీనివాసన్ ఇప్పుడు వివాదాల్లో చిక్కుకున్నారు. ఆమె అహ్మదాబాద్‌లోని "సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంటల్ ప్లానింగ్ అండ్ టెక్నాలజీ "లో డిజైన్‌లో డిగ్రీ పూర్తి చేసిన తర్వాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలోని గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ డిజైన్‌లో క్రిటికల్ కన్జర్వేషన్‌లో మాస్టర్స్ డిగ్రీని అభ్యసించారు. అది కూడా ఫుల్‌బ్రైట్ నెహ్రూ, ఇన్‌లాక్స్ స్కాలర్‌షిప్‌లకు అర్హత సాధించి మరీ మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు.మాస్టర్స్ తర్వాత లక్ష్మీ మిట్టల్ సౌత్ ఏషియా ఇన్‌స్టిట్యూట్ సహాయంతో వలస పాలన అనంతర భారతదేశంలో ఆర్థిక వ్యవస్థల్లోని కుల హక్కుల కొనసాగింపు, పరివర్తన అంశాలపై రీసెర్చ్ కూడా చేశారు. అలాగే వాషింగ్టన్, %ణజ%లోని ఎన్విరాన్మెంటల్ కన్జర్వేషన్ అండ్ ప్లానింగ్ అడ్వొకసీ సంస్థలో ప్రాజెక్ట్ అసోసియేట్‌గా, దక్షిణాసియాలోని అంతర్జాతీయ అభివృద్ధి సంస్థలకు క్షేత్ర పరిశోధకురాలిగా కూడా పనిచేశారు. అంత ప్రతిభావంతురాలు ఒక్క విషయంలో అమెరికా ప్రభుత్వానికి తీవ్ర ఆగ్రహం తెప్పించారు. అమెరికా ప్రభుత్వం దృష్టిలో రజనీ శ్రీనివాసన్ చేసిన తప్పు ఒక్కటే. కొలంబియా యూనివర్సిటీలో జరిగిన పాలస్తీనా అనుకూల ఆందోళనల్లో పాల్గొనడమే ఆమె చేసిన తప్పు. "హింస, ఉగ్రవాదం కోసం వాదిస్తున్నందుకు" రంజనీ శ్రీనివాసన్ వీసాను రద్దు చేసినట్లు ట్రంప్ సర్కార్ తెలిపింది. "ఉగ్రవాద సంస్థ 'హమాస్'కు మద్దతు ఇచ్చే కార్యకలాపాలలో పాలుపంచుకున్నారు" అంటూ ఆమెపై ప్రభుత్వం అభియోగాలు మోపింది. ఈ కారణంతో ఆమెను అరెస్ట్ చేసే అవకాశం సైతం ఉంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మొదలైనప్పటి నుంచి కొలంబియా విశ్వవిద్యాలయం పాలస్తీనా అనుకూల విద్యార్థుల నిరసనలకు వేదికగా మారింది. అమెరికా మొదటి నుంచి ఇజ్రాయిల్ పక్షాన నిలిచింది. పాలస్తీనాలో అధికారంలో ఉన్న 'హమాస్' సంస్థను ఉగ్రవాదులుగా అమెరికా పేర్కొంటుంది. ఈ పరిస్థితుల్లో గత వారం, పాలస్తీనా సంతతికి చెందిన మాజీ కొలంబియా విద్యార్థి మహమూద్ ఖలీల్‌ను అమెరికా అధికారులు అరెస్ట్ చేశారు. గత ఏడాది యూనివర్సిటీ క్యాంపస్‌లో పాలస్తీనా అనుకూల నిరసనలకు ఖలీల్ ఆద్యుడని ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ అభియోగాల నేపథ్యంలో అతడికి మంజూరు చేసిన గ్రీన్ కార్డ్ (శాశ్వత నివాస హోదా)ను కూడా ప్రభుత్వం రద్దు చేసింది.



అలాగే, కొలంబియా యూనివర్సిటీని చెందిన మరో విద్యార్థిని లెకా కోర్డియా విద్యార్థి వీసా గడువు దాటినప్పటికీ అమెరికాలోనే ఉన్నందుకు ఆమెను ఇమ్మిగ్రేషన్ అధికారులు అరెస్టు చేశారు. ఆమె గత ఏడాది న్యూయార్క్‌లో పాలస్తీనా అనుకూల నిరసనల్లో పాల్గొన్నారు. తాజాగా రజనీ శ్రీనివాసన్ వీసాను మార్చి 5న రద్దు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ మార్చి 10న దేశంలో అక్రమంగా ఉంటున్న వారి కోసం సెల్ఫ్ డిపోర్టేషన్ రిపోర్టింగ్ ఫీచర్‌తో కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ హోమ్ యాప్‌ను ప్రారంభించింది. ఈ యాప్‌లో నమోదు చేసుకుని తమంతట తాముగా అమెరికా విడిచి వెళ్లిపోతే.. వారు భవిష్యత్తులో చట్టబద్ధంగా అమెరికా తిరిగొచ్చే అవకాశం ఉంది. ఒకవేళ అలా చేయకపోతే.. అమెరికన్ అధికారులు వారిని కనిపెట్టి మిలటరీ విమానాల్లో వెనక్కి పంపిస్తారు. అప్పుడు వారు ఎట్టి పరిస్థితుల్లో అమెరికా తిరిగొచ్చేందుకు అవకాశం ఉండదు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ చేసిన ఈ ప్రకటనతో రజనీ శ్రీనివాసన్ యాప్‌ను ఉపయోగించి "స్వీయ బహిష్కరణ" ఆప్షన్ ఎంచుకున్నట్టు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ తెలిపింది. ఆమె హింసను సమర్థించినట్టు తమ వద్ద ఎలాంటి ఆధారాలు ఉన్నాయన్నది మాత్రం చెప్పలేదు. రజనీ శ్రీనివాసన్ లాగార్డియా విమానాశ్రయంలో సూట్‌కేస్‌ని లాగుతున్నట్టు కనిపిస్తున్న వీడియోను హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టి నోయెమ్ శుక్రవారం %శ%లో పోస్ట్ చేశారు.

## రన్యారావు సవతి తండ్రి రామచంద్రకు చిక్కులు

### బలవంతపు సెలవుపై పంపించిన ప్రభుత్వం

బెంగళూరు,మార్చి15(సాక్ష్యం): బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టయిన కన్నడ నటి రన్యారావు సవతి తండ్రి, సీనియర్ పోలీసులు అధికారి కె.రామచంద్రావు చిక్కుల్లో పడినట్టే కనిపిస్తోంది. కర్ణాటక స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డీజీరించింది. తక్షణం ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు ఉన్నతాధికారులు ప్రకటించారు. అయితే ఆయనను కంపల్సరీ లీవుపై పంపడం వెనుక కారణాలు ఏమిటనేవి వెంటనే తెలియలేదు. ఈ నెల ప్రారంభంలో రన్యారావు దుబాయి నుంచి బెంగళూరు కెంపెగౌడ విమానాశ్రయానికి చేరుకోగానే డీఆర్ఐ అధికారులు ఇటీవల అడ్డుకుని, అక్రమంగా తీసుకువస్తున్న 14.8 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. తాను దుబాయ్, అమెరికా, యూరప్ దేశాల్లో పలుమార్లు పర్యటించినట్టు డీఆర్ఐ విచారణలో తొలుత అంగీకరించిన రెన్యారావు.. తనను అక్రమంగా ఇరికించారని, తాను అమాయకురాలినని చెప్పారు. ఈ నేపథ్యంలో డీఐర్ఐ సమాచారంతో సీబీఐ సైతం దర్యాప్తు బృందాన్ని బెంగళూరు పంపింది. ఎయిర్ పోర్ట్ అధికారులు, సిబ్బంది ఎవరైనా రన్యారావుకు సహకరించారా అనే కోణం నుంచే కాకుండా, డీజీపీ కె.రామచంద్రరావు ప్రమేయంపై కూడా దర్యాప్తు సంస్థలు విచారణ చేస్తున్నాయి. కాగా, రన్యారావు అరెస్టు వెలుగుచూసిన వెంటనే దీనిపై రామచంద్రరావు స్పందించారు. తనకు కూడా మీడియా వార్తలు చూసిన తర్వాతే అరెస్టు విషయం తెలిసిందని, తాను కూడా అందరిలాగానే దిగ్భ్రాం÷–రతికి గురయ్యానని చెప్పారు. రన్యారావు తమతో ఉండటంలేదని, తన భర్తతో వేరేగా ఉంటోందని, వారి మధ్య ఏదైనా కుటుంబ సమస్యలు ఉండవచ్చని అన్నారు. అంతకుమించి చెప్పేదేమీ లేదన్నారు. ఈ క్రమంలోనే రామచంద్రరావుపై వినిపిస్తు?న్న ఆరోపణలపై విచారణకు ఒక అధికారిని కూడా కర్ణాటక ప్రభుత్వం నియమించింది. తాజాగా, ఆయనను 'కంపల్సరీ లీవు'పై వెళ్లాలనే ఆదేశాలు జారీ అయినట్టు ప్రభుత్వం తెలిపింది. రామచంద్రరావు ప్రస్తుతం నిర్వహిస్తున్న బాధ్యతలను అడిషనల్ డెరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (రిక్రూట్‌మెంట్) కెవీ శరత్ చంద్రకు అప్పగించారు.

## పసుపు ధర పెంచి రైతులను ఆదుకోండి

### కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల లేఖ

హైదరాబాద్,మార్చి15(సాక్ష్యం): పసుపు ధరలను పెంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనిమంత్రి తుమ్మల నాగేశ్వరరా రావు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. పసుపు ధర పడిపోయే సూచనలు కనిపిస్తున్నాయం మంత్రి లేఖ రాశారు. రాష్ట్రంలో పసుపు ధరలపై దృష్టి సారించి పసుపు రైతులను ఆదుకోవాలని తుమ్మల లేఖలో కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద పసుపును కొనుగోలు చేయాలని కోరారు. ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపు సేకరణ చేయాలనీ కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌ను మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్రంలో పసుపు సాగు సుమారు 42,093 ఎకరాలు అని.. 1,25,436 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందన్నారు. ప్రస్తుతం, పసుపు ధర క్వింటాల్‌కు రూ.17,000 నుంచి రూ.11,000 మధ్య ఉందన్నారు. అయితే ఇది మరింత తగ్గే సూచనలు ఉన్నాయన్నారు. ఇంకా గత సంవత్సరం పసుపు నిల్వలు అమ్ముడుపోలేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో పసుపు ధరల నాణ్యత ఆధారంగా దాదాపు 17? నుంచి 27? వరకు తగ్గాయన్నారు. రైతులను ఆర్థిక నష్టాల నుంచి రక్షించడానికి తక్షణ జోక్యం చేసుకోవాలని వినతి చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సు మేరకు సాగు ఖర్చు ఆధారంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రైస్‌తో ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపును కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలో కోరారు. అంతకు ముందు కూడా కేంద్రమంత్రికి లేఖ రాసిన మంత్రి.. మార్చి నెలలో అధికమొత్తంలో పసుపు పంట మార్కెట్ కు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో పసుపు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. సీజన్ ప్రారంభం నుంచే సరైన గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్న పరిస్థితి. అంతేకాకుండా మార్కెట్‌లో దోపిడీకి అంతేలేకుండా పోయింది. చాలా ఏళ్ల నుంచి పసుపు సాగు చేస్తున్నప్పటికీ ఇల్లాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని రైతులు వాపోతున్నారు. పసుపుకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ రైతులు రో÷–డడెక్కి ధర్నాలు కూడా చేశారు.

## జర్నలిస్టుల సమస్యలపై స్పందించే సంఘం టీడబ్ల్యూజేఎఫ్

### -ఎమ్మెల్యే వెంకట్రావు
### -జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలని విజ్ఞప్తి

భద్రాచలం, మార్చి 15: భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో జర్నలిస్ట్ ఫెడరేషన్ బలంగా ఉందని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతుందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమస్యలను ప్రభుత్వం ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల





ఆనందం, బండి విజయ్ కుమార్, కార్యదర్శి కల్రా అనిల్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వెంకట్రావు మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ జర్నలిస్టుల సంఘం చాలామంది జర్నలిస్టులకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం అభినందనీయని అన్నారు.
ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. పాత్రికేయ సంఘాలు పాలకుల పక్షం ఉండకుండా ప్రజల పక్షం, పాత్రికేయుల పక్షం ఉండాలన్న లక్ష్యంతో ఫెడరేషన్ జర్నలిస్టుల పక్షాన పోరాడుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడబ్ల్యూజేఎఫ్ నెంబర్ వన్ జర్నలిస్టు యూనియన్ గా బలపడుతుందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతంలో కంటే ఈసారి ఫెడరేషన్ సభ్యత్వం రెట్టింపు కావాలని ఆయన సూచించారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పూదోట సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కల్రా అనిల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గుండెబోయిన వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు డి.రవికుమార్, జిల్లా నాయకులు మధులిక, కటారి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదంతో బీజేపీ నేతను కాల్చి చంపిన పొరుగింటి వ్యక్తి

### నిందితుడిని హత్యచేసిన పోలీసులు

చండీగఢ్, మార్చి 15(సాక్ష్యం): పొరుగింటికి చెందిన వ్యక్తి బీజేపీ నేతను కాల్చి చంపాడు. ఆయనను వెంబడించగా ఒక షాపులోకి వెళ్లాడు. అక్కడ గన్‌తో కాల్పులు జరిపి బీజేపీ నేతను హత్య చేశాడు. ఈ హత్యకు భూవివాదం కారణమని పోలీసులు తెలిపారు. బీజేపీ పాలిత హర్యానాలో ఈ సంఘటన జరిగింది. సోనిపట్‌కు చెందిన బీజేపీ నేత సురేంద్ర జవహర్, పొరుగింటికి చెందిన మోను బంధువుల నుంచి భూమిని కొనుగోలు చేశాడు. నాటి నుంచి భూమి విషయంలో వారిద్దరి మధ్య వివాదం నెలకొన్నది. ఈ నేపథ్యంలో ఆ భూమిలోకి అడుగుపెట్టవద్దని సురేంద్రను మోను హెచ్చరించాడు. కాగా, భూ వివాదాన్ని పరిష్కరించుకునేందుకు బీజేపీ నేత సురేంద్ర జవహర్ ప్రయత్నించాడు. శుక్రవారం రాత్రి ఆ భూమి వద్దకు ఆయన వెళ్లాడు. అయితే మోను దీనిపై ఆగ్రహించాడు. సురేంద్రపై గన్ ఎక్కుపెట్టడంతో ఆయన భయంతో అక్కడున్న ఒక షాపులోకి పరుగులు తీశాడు. మరోవైపు సురేంద్రను మోను వెంబడించాడు. షాపులోకి ప్రవేశించిన అతడ్ని అడ్డుకునేందుకు అక్కడున్న ముగ్గురు వ్యక్తులు ప్రయత్నించారు. అయినప్పటికీ చేతిలోని గన్‌తో సురేంద్ర తలపై మోను కాల్పులు జరిపాడు. దీంతో ఆయన అక్కడికక్కడే మరణించారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సురేంద్ర జవహర్ మృతదేహన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయనను హత్య చేసిన నిందితుడు మోనును శనివారం ఉదయం అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మేము వ్యతిరేకించేది హిందీని కాదు..

### మోదీ ఇతర భాషలను బలవంతంగా రుద్దే విధానాన్ని : డీఎంకే ప్రతినిధి డాక్టర్ సయ్యద్ హఫీజుల్లా

చెన్నై, మార్చి 15(సాక్ష్యం): తమిళనాడు ఎప్పుడూ హిందీని వ్యతిరేకించినట్టు కాదని, మేము వ్యతిరేకించేది ప్రజలపై హిందీ లేదా మరే ఇతర భాషను బలవంతంగా రుద్దొద్దని డాక్టర్ హఫీజుల్లా అన్నారు. తమిళనాడు సుదీర్ఘ కాలంగా హిందీకి బలవంతపు ప్రాధాన్యత ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో భాషా విధానం, విద్యలో ప్రాంతీయ భాషల ప్రాముఖ్యతను ప్రోత్సహించేందుకు డీఎంకే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జాతీయ విద్యా విధానం ద్వారా కేంద్రం హిందీని ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తోందని, అయితే తాము దీన్ని నిరంతరం వ్యతిరేకిస్తున్నామని ఆయన చెప్పారు. హిందీని స్వేచ్ఛగా నేర్చుకోవాలనుకునే వారికి ఎలాంటి అభ్యంతరం లేదని, ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ క్రమంలో తమిళనాడు భాషా విధానంపై పవన్ కల్యాణ్‌కు సరైన అవగాహన లేనట్లు ఉందన్నారు. తమిళ సినిమాలు హిందీలోకి డబ్ చేయడం వాణిజ్య ప్రయోజనాల కోసం మాత్రమేనని డీఎంకే నాయకులు అన్నారు. మూవీలు డబ్బింగ్ చేయడం ఒక వ్యాపార నిర్ణయం. కానీ భాషా విధానం ఒక సామాజిక, రాజకీయ అంశం. వీటిని కలిపి చూడటం తగదని హఫీజుల్లా స్పష్టం చేశారు. ప్రజలు తమ ఇష్టంతో హిందీ నేర్చుకోవాలనుకుంటే వారికి ఎలాంటి అడ్డంకులు లేవన్నారు. కానీ, ప్రభుత్వం అనుసరించాల్సిన భాషా విధానం వేరుగా ఉంటుందని డీఎంకే తెలిపింది. సీనియర్ డీఎంకే నాయకుడు టికెఎస్ ఎలంగోవన్ మాట్లాడుతూ తమిళనాడు భాషా విధానం చాలా కాలంగా స్థిరంగా ఉందని చెప్పారు. 1938 నుంచే తమిళనాడు హిందీకి వ్యతిరేకంగా పోరాడుతోంది. 1968లో ద్విభాషా విధానం అమలులోకి వచ్చింది. పవన్ కళ్యాణ్ అప్పటికీ జన్మించలేదు కూడా. తమిళనాడు భాషా విధానంపై ఆయనకు అవగాహన ఉండకపోవచ్చని ఎలంగోవన్ వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ ఇటీవల తమిళనాడు రాజకీయ నాయకులపై విమర్శిస్తూ, తమిళ సినిమాలు వాణిజ్య ప్రయోజనాల కోసం హిందీలోకి డబ్ చేయించుకోవడం అర్థం అయితే, అదే హిందీని వ్యతిరేకించడమంటే ఏంటని ప్రశ్నించారు. ఆయన ఈ వ్యాఖ్యలు చేయడంతో డీఎంకే, ఇతర తమిళ రాజకీయ నేతలు తీవ్రంగా స్పందించారు.

# నిలిపివేయండి

మొదటిపేజీ తరువాయి..

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆ శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖలు రాశారు. నేరుగా కలిసి, ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. దీంతో.. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతిని నిరాకరిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను అక్రమంగా తరలించడానికి చేపట్టిన ఈ పథకానికి పర్యావరణ అనుమతి నిరాకరించడం పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమంటూ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. "ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కృష్ణా జలాలపై ఏ ప్రాజెక్టును నిర్మించాలన్నా.. కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) డీపీఆర్‌ను పరిశీలించాల్సి ఉంటుంది. కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) క్లియరెన్స్, టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ(టీఏసీ) సాంకేతిక అనుమతి, అపెక్స్ కౌన్సిల్ అనుమతి తప్పనిసరి. నీటి కేటాయింపులు లేకుండా ఏ విధంగా ప్రాజెక్టు నిర్మాణం చేపడతారు?" అని ఆయన ప్రశ్నించారు. కృష్ణా జలాలపై విచారణ కీలక దశలో ఉన్న సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అప్పటి నుంచి తెలంగాణ నీటి వాటాను కాపాడేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే రాయలసీమ ఎత్తిపోతలకు వ్యతిరేకంగా ఎన్జీటీలోనూ పోరాటం చేస్తున్నామని, కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాను సాధించడానికి ట్రెబ్యునల్‌లో బలమైన వాదనలను వినిపిస్తున్నామని వివరించారు. తెలంగాణ వాదనతో అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదం చట్టం-1956లోని సెక్షన్-3 ప్రకారం రాష్ట్రాలవారీగా నీటి కేటాయింపులపై వాదనలు వినాలని ట్రైబ్యునల్ నిర్ణయం తీసుకుందని, ఇది కూడా పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమని పేర్కొన్నారు. "రాయలసీమ ఎత్తిపోతల పథకంపై కేంద్ర పర్యావరణ శాఖ మంత్రిని కలిశాం. వాస్తవాలను వివరించాం. ఎన్జీటీ ఉత్తర్వులను ఉల్లంఘించి, రాయలసీమ ఎత్తిపోతలను ఏపీ నిర్మిస్తోందనే విషయాన్ని స్పష్టంగా చెప్పడం వల్లే.. పర్యావరణ అనుమతి ఆగిపోయింది. రాయలసీమ ఎత్తిపోతలను అడ్డుకోకపోతే తెలంగాణలో సాగు, తాగునీటికి ఇబ్బందులు తలెత్తేవి" అని వ్యాఖ్యానించారు.

# విమానాశ్రయాల తరహాలో బేగంపేట రైల్వే స్టేషన్

మొదటిపేజీ తరువాయి..

పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్‌కు వస్తే ముక్కు మూసుకొని రావాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛభారత్ ద్వారా స్వచ్ఛ రైల్వేస్టేషన్ పేరుతో వినూత్న మార్పులను తీసుకొచ్చారని గుర్తు చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ని కూడా అధునాతనంగా నిర్మించుకొని ప్రారంభించుకున్నామని, బేగంపేట రైల్వేస్టేషన్‌లో అందరూ మహిళలే ఉద్యోగులు ఉండేలా చూస్తామని అన్నారు. త్రిభాషా విధానం దేశంలో కొత్తది ఏమీ కాదని, కేంద్ర ప్రభుత్వం బలవంతంగా తమపై హిందీ రుద్దుతోందని దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఏ ఒక్కరిపై కూడా బలవంతంగా హిందీని రుద్దే ప్రయత్నం చేయలేదని, ఏ భాష కావాలంటే అందులో చదువుకునే అవకాశం ఉందని తెలిపారు. తమిళ భాషలో తీసిన సినిమాలు హిందీలో డబ్ చేసి రూ.కోట్లు లాభాలను నిర్మాతలు పొందుతున్నారని, వాళ్లకా లాభాలు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. భాష పేరుతో దేశాన్ని విభజించాలని చూడటం సరికాదని అన్నారు. సీఎంగా స్టాలిన్ ఏం చేశాడో చెప్పి తమిళనాడు ప్రజల్ని ఓట్లు అడగాలని కోరారు. ఆయనేం చేయలేదు కాబట్టే భాష పేరు మీద దుష్ప్రచారం చేస్తూ ఎన్నికలు దాటేయాలని



చూస్తున్నారని అన్నారు. పునర్విభజనకు సంబంధించి 2009 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కొత్త విధానం రాలేదని, డీ లిమిటేషన్ చేస్తే సీట్లు తగ్గుతాయనేది దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు.

# రెండోసారి మళ్లీ నేనే ముఖ్యమంత్రిని

మొదటిపేజీ తరువాయి..

ప్రతి హామీ అమలుచేసి ప్రజల వద్దకు వెళతాం. సంక్షేమ పథకాల లబ్దిదారులే మా ఓటర్లు అని అన్నారు. నేను పనిని నమ్ముకొని ముందుకు వెళ్తున్నా. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ నాకు ముఖ్యం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ జరిగింది. కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తాం. వారంతా ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు మాకే వేస్తారు. గతంలో నేను చెప్పింది జరిగింది.. భవిష్యత్‌లోనూ నేను చెప్పిందే జరుగుతుంది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తాం. వచ్చే ఆర్థిక సంవత్సరంలోపు వందశాతం బకాయిలు చెల్లిస్తాం. ఆదాయాన్ని పెంచి..పేదలకు పంచడమే మా విధానం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల వద్దకు వెళతానని ఆయన శాసనమండలిలో మీడియాతో ముచ్చటించిన సందర్భంలో అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని రేవంత్ చెప్పారు. . తాను పనిని నమ్ముకుని ముందుకు వెళుతున్నానని, సంక్షేమ పథకాల లబ్దిదారులే తమ ఓటర్లని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు ప్రజలు తనను నమ్మి మళ్లీ గెలిపిస్తారని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణలో కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తానని సీఎం హామీ ఇచ్చారు. మహిళలు ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు తమకే వేస్తారని సీఎం నమ్మకంగా చెప్పారు. గతంలో తాను చెప్పిందే జరిగిందని, భవిష్యత్?లో కూడా తాను చెప్పిందే జరుగుతుందని రేవంత్ చెప్పారు. జనాభా లెక్కలపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అంచనాలు అడిగిందని, 2027లో జనాభా లెక్కలు నోటిపై చేస్తారని అంటున్నారని సీఎం రేవంత్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తొలిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ప్రజలు తమకు ఓటేసినా, రెండోసారి తమపై ప్రేమతో ఓటు వేస్తారని సీఎం రేవంత్ చెప్పడం గమనార్హం.



తెలంగాణలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వ్యక్తులు జర్నలిస్టులు ఎలా అవుతారని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి. ప్రభుత్వం గుర్తించిన పత్రికలు, మీడియా సంస్థలు, అక్కడ పని చేసే ప్రతినిధులు జర్నలిస్టులా లేకా కుటుంబాలపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా అని ప్రశ్నించారు. వాళ్ల కామెంట్స్ చూస్తుంటే రక్తం మరిగిపోతుందని అన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఊరుకొని ఉంటున్నామని అన్నారు. లేకుంటే పరిస్థితి ఇంకోలా ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. గతంలో ఛానల్స్ ఏదో సెటైరిక్ స్టోరీలు వేస్తే వాటిని ఆ ఛానల్స్‌ను కేసీఆర్ ఏడాది పాటు బ్యాన్ చేశారని గుర్తు చేశారు. అలాంటిది తాము ఎవర్నీ ఏమి అనడం లేదని తెలిపారు. కానీ జర్నలిజం ముసుగులో కొందరు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని వాటిని చూస్తుంటే రక్తం మరిగిపోతుందని అన్నారు. అసలు జర్నలిస్టులు అంటే ఎవరని... వారిని అలా గుర్తింపు ఇచ్చింది ఎవరని ప్రశ్నించారు. జర్నలిస్టు ముసుగులో చేసే కామెంట్స్‌పై అందరూ స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి కొన్ని రెగ్యులేషన్స్ తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇదో విష సంస్కృతిలా మారిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్టు కామెంట్స్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటే చాలా బాధ కలుగుతుందన్నారు రేవంత్. అందుకే దీనిపై అందరూ బాధ్యతగా స్పందించాలని సూచించారు. అవసరమైతే చట్టం తీసుకొచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. జర్నలిస్టు సంఘాలతో మాట్లాడాలని సూచించారు. జర్నలిజం ముసుగులో కొందరు చేసే వ్యక్తిగత కామెంట్స్‌ను చూస్తుంటే తనతోపాటు చాలా మంది బాధపడుతున్నారని అన్నారు రేవంత్. ఇదే విషయం ప్రజలకు పార్టీ కార్యకర్తలకు తెలిస్తే బట్టలూడదీసి రోడ్డుపైకి తీసుకొచ్చి కొడతారని హెచ్చరించారు. నీచమైన భాషతో వాళ్లు చేసే కామెంట్స్‌లో తన పేరు తీసేసి వాళ్లను ప్రోత్సహించే వాళ్ల పేర్లు పెట్టుకొని చూడలని సూచించారు. ఆ బాధ ఏంటో అప్పుడు తెలుస్తుందన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి చూసీచూడనట్టు వెళ్లిపోతున్నామని ఇకపై ఉపేక్షిస్తే ఇది మరింత పెచ్చురిల్లితుందని ఆందోళన వ్యక్తం చేశారుజర్నలిస్టులపై అసెంబ్లీలో రేవంత్ చేసిన కామెంట్స్ ఆయన మాటల్లోనే...... "పెయిడ్ ఆర్టిస్టులను తెచ్చి వాటిని రికార్డు చేసి సోషల్ మీడియా పెడితే వాళ్లపై పోలీసులు కేసులు పెడితే మీకు దుఃఖం వస్తుంది. సోషల్ మీడియాలో పెట్టిన ఆ భాషను ఒక్కసారి చూడండి అధ్యక్ష. 2014లో కొత్తగా ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఛానల్స్‌లో ఏదో వెటకారంతో ఏదో వేస్తే ఏడాది బ్యాన్ చేశారు. చాలా మందిని జైల్లో పెట్టారు. ఇవాళ జైలుకు వెళ్లిన అమ్మాయి కూడా అప్పట్లో జైలుకు పోయి వచ్చారు. ఎవరు జర్నలిస్టులు అని నేను ఈ వేదికపై నుంచి అడగదలచుకున్నాను. ఐఅండ్‌పీఆర్ లేదా డీఐబీపీ ఆమోదించిన పత్రికలు ప్రసార సాధనాలు, వాళ్లు ఇచ్చే ఐడీ కార్డులు ఉన్న వాళ్లు జర్నలిస్టులా? ఎవడు పడితే వాడు ఏదో ట్యూబ్ పెట్టుకొని ఇష్టారాజ్యంగా అధ్యక్షా... ప్రజా జీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడతున్నాం అధ్యక్షా... రక్తం మరుగుతుంది. ఏందా భాష అధ్యక్షా? నిజంగా మీరు మనుషులా అని అడగదలుచుకున్నాం. మీకు భార్య బిడ్డలు లేరా? తల్లిదండ్రులు లేరా, మీ అమ్మనో చెల్లినో ఇలా అంటే వింటారా అని నేను అడుగుతున్నాను ఈ అరెస్టును ఖండించినవాడిని. నా భార్యను బిడ్డను తిడుతుంటే నాకు నొప్పి అవుతుంది కానీ ఓ ఆడపిల్లను అవమానిస్తుంటే నీకు నొప్పిలేదా? మీరుఏ సంస్కృతిలో ఉన్నారని అడుగుతున్నాను. తోలు తీస్తాను ఒక్కొక్కడ్ని ముఖ్యమంత్రిగా చెబుతున్నాను. బట్టలు విప్పి రోడ్డు మీద తిప్పిస్తా. ప్రజాజీవితంలో ఉన్న మమ్మల్ని విమర్శించండి. విశ్లేషించండి. మా గురించి మాట్లాడండి. ఇంట్లో ఉన్న ఆడబిడ్డల గురించి మాట్లాడే సంస్కృతి ఎక్కడి నుంచి వచ్చింది. తెలంగాణ సమాజం ఇదేనా. ఈ చైతన్య ప్రాంతంలో ఎదురించి నిలబడిన వాడే మొనగాడు. ఆధిపత్యంపై కొట్లాడిన గడ్డ ఇది. ఈ సంస్కృతిని సర్వనాశనం చేసి విష సంస్కృతిని నోటికి వచ్చిన మాట్లాడించి వాటిని పోస్టు చేయించి ఇదేం పైశాచిక ఆనందం. వాళ్లు తిట్టిన తిట్లకు నా పేరు తీసి మీరు పెట్టండి. మీకు అన్నం తినబుద్ధి అవుతుందేమో చూస్తాను. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే బలహీనమైపోయినట్టా అధ్యక్ష. అట్లా అనుకుంటున్నారా. ఓపిక పట్టిన. ఇంకా ఎంతమంది ఉన్నారో తెలియదు. నాకు చికాకు వచ్చిందని తెల్వదు. లక్షల మంది రోడ్లపైకి వచ్చి బట్టలిప్పదీసి కొడతారు. నేను వద్దంటున్నా కాబట్టి చట్టంపై గౌరవం ఉంది కాబట్టి ఏమనకుండా ఊరుకుంటున్నాం. చంద్రశేఖర్‌రావు మీ పిల్లలకు చెప్పుఇది మంచిది కాదు. మానసికంగా కుంగదీసి దెబ్బ తీయొచ్చని అనుకుంటున్నారేమో. అలా కుదరుదు. హద్దుదాటితే, మాట జారితే ఫలితం ఎలా ఉంటుందో మీరు అనుభవిస్తారు. పదవి ఎంతకాలం ఉందనేది కాదు. ఎట్ల ఉన్నామో అన్నదే నేను లెక్కగడతా. ఆత్మగౌరవం చంపుకొని లాలూచి పడి రాజకీయం నేను చేయను అధ్యక్ష. ఉన్నతం కాలం నిటారుగా ఉంటా, ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోను. అవసరం అయితే చట్టాన్ని సవరించే పని చేస్తాం. ఆడపిల్లలు ఆ రకమైన భాషను వాడి సోషల్ మీడియాలో పోస్టు చేస్తే ఇది మంచిదా అధ్యక్ష. తెలంగాణ ఇలాంటి సంప్రదాయం ఉందా అధ్యక్ష. తెలంగాణ ఉద్యం పీక్‌లో ఉన్నప్పుడు కూడా ఇలాంటి భాషా ప్రయోగం జరగలేదు. వీటిని క్షమించే సమస్య లేదు. చంద్రశేఖర్ రావు వినండి మీ పిల్లలకు చెప్పండి. ఇలాంటి సంస్కృతిని భవిష్యత్ తరాలకు ఇవ్వదలుచుకోలేదు. ఇక్కడనే ఉప్పుపాతరేయదలుచుకున్నాను. ఎవర్నీ వదలను. ప్రజాస్వామ్యయుతంగా విమర్శించండి. సరిద్దికోవడానికి సిద్ధంగా ఉన్నాం. గౌరవిస్తాం. దీనిపై చర్చ జరగాలి. జర్నలిస్టు సంఘాలు కూడా ముందుకు రావాలి. జర్నలిస్టు అనే పదానికి అర్థమేంటో ఇవ్వండి.... ఆలిస్టు కూడా ఇవ్వండి. ఆ లిస్టులో ఉన్న వాళ్లు ఇలాంటి తప్పులు చేస్తే ఏం శిక్ష వేస్తారో మీరు నిర్ణయించండి. ఆ లిస్టులో లేనోళ్లు జర్నలిస్టు కాదు. వాళ్లను క్రిమినల్‌గానే చూస్తాం. ఆ క్రిమినల్స్‌ను ఎట్లా జవాలు చెప్పాలో అట్లానే చెబుతాం. ముసుగేసుకొని వస్తే ముసుగు ఊడబీకి బట్టలూడదీసి కొడతాం. తమాషా చేయొద్దు. అన్నిచట్టపరిధిలోనే చేస్తాం. చట్టాని ఎక్కడా దాటబోం. ప్రతి దానికి ఒక శిక్ష, విధానం ఉంది. విశృంఖలత్వాన్ని ఆపాలి. తెలంగాణ సమాజానికి చీడపురుగులా మారుతుంది. దాని నియంత్రణకు చట్టం చేద్దామని అన్నారు.

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం

మొదటిపేజీ తరువాయి..

జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్ల సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీష్‌రావు విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కేసీఆర్ అని గుర్తుచేశారు. 573 టీఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బీఆర్ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బీఆర్ఎస్ అని తెలిపారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం.. కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వగలిగామని గుర్తుచేశారు. హుజూర్ నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సమాధానం ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రసంగంపై మాజీ మంత్రి హరీశ్ విమర్శలు గుప్పించారు. అటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై విమర్శలు చేశారు. అసెంబ్లీ లాబీలో మాట్లాడిన ఆయన.. పోతిరెడ్డిపాడుపై తాము 40 రోజులు కొట్లాడామని చెప్పారు. కిరణ్ కుమార్‌రెడ్డి తనకు మంత్రి పదవి ఇస్తాడనే ఆశతో ఉత్తమ్ కుమార్‌రెడ్డి నోరు మూసుకున్నాడని అన్నారు. తెలంగాణ హక్కుల కోసం పదవులు వదులుకున్న చరిత్ర తమదని, ద్రోహ



చరిత్ర ఉత్తమ్‌దని చెప్పారు. కృష్ణా జలాలకు సంబంధించి సెక్షన్ 3 తీసుకొచ్చింది కేసీఆర్ అని హరీశ్‌రావు అన్నారు. కృష్ణా జలాల కోసం పోరాడింది తామని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను వ్యతిరేకించింది తామేనని చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో పంటలు ఎండడానికి కారణం కాంగ్రెస్ పార్టేనని ఆరోపించారు. వారి చేతగాని తనంవల్ల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఉత్తమ్ తప్పులు మాట్లాడి సభను తప్పు దోవ పట్టించారని ఆరోపించారు. ఃగా÷శిఇ గురించి నాడు కాంగ్రెస్ నేతలు మాట్లాడలేదని, పులిచింతల నిర్వాసితులకు తాము సహాయం చేశామని చెప్పారు. రాష్టాన్ని అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలను ఖండిస్తూ తాము ఆయన ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేశామని తెలిపారు. కేసీఆర్ సభలో ప్రతిపక్ష నాయకుడని, ఆయనను అగౌరవపర్చడం సబబు కాదని సూచించారు. తమకు స్పీకర్ మైక్ ఇవ్వలేదని, సభలో ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని కోరామని అన్నారు.
కానీ రేవంత్‌రెడ్డి విజ్ఞత, సంస్కారం లేకుండా మాట్లాడారని హరీశ్‌రావు అన్నారు. ఇంత నీచపు మాటలు మాట్లాడే సీఎంను తానెప్పుడూ చూడలేదని చెప్పారు. ఉత్తమ్ కుమార్ పచ్చి అబద్దాలు మాట్లాడారని, కృష్ణా జలాలలో అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టేనని ఆరోపించారు. విద్యాసాగర్ వెళ్లి తాత్కాలికంగా ఒప్పందం చేసుకున్నారని, అప్పుడు ప్రాజెక్టులు లేక 299 టీఎంసీలకు ఒక్క సంవత్సరానికి ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. తెలంగాణ అధికారులు ఈ సంవత్సరం ఎందుకు ఒప్పుకున్నారని ప్రశ్నించారు. అప్పుడు పోతిరెడ్డిపాడు కోసం 40 రోజులు అసెంబ్లీని స్తంభింపజేసింది తామేనని మాజీ మంత్రి చెప్పారు. నాడు పదవుల కోసం ఉత్తమ్ పెదవులు మూసకున్నారని, తెలంగాణకు ద్రోహం చేసి ఉత్తమ్ మంత్రి అయ్యారని విమర్శించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి చంద్రబాబు వద్ద భోజనం చేసి కృష్ణ నీటిని అప్పగించారని ఆరోపించారు.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**మల్కాజిగిరి నియోజకవర్గం మార్చ్ 15 (సాక్ష్యం న్యూస్)** అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అల్వాల్ సర్కిల్ ఇందిరాగాంధీ బొమ్మ దగ్గర మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసిన మెదక్ రెవిన్యూ డివిజనల్ అధికారి



**మెదక్ జిల్లా ప్రతినిధి 15 మార్చ్ సాక్ష్యం** రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశములు అనుసరిస్తూ జిల్లా ఎన్నిక అధికారి మరియు జిల్లా కలెక్టర్, మెదక్ గారి ఆదేశాల అనుగుణంగా శనివారం మెదక్ ఆర్డీవో కార్యాలయంలో అన్నీ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్డీవో రమాదేవి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఆర్డీవో రమాదేవి ప్రధానంగా ఫారం6, 7,8 ల గురించి రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగినది. ఓటరు జాబితా నిరంతర నమోదు మరియు బూత్ స్థాయి ప్రతినిధుల నియామకం గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి 15 మార్చ్ సాక్ష్యం:** మెదక్ ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను 45 రోజుల్లో పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని అంచనా వేశారు. ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ పథకం ద్వారా పేదలకు మంచి గృహాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. పనుల్లో ఆలస్యం లేకుండా, నాణ్యతతో కూడిన నిర్మాణం జరగాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి.డి గృహ నిర్మాణ శాఖ మాణిక్యం, ఈ.ఈ పి ఆర్ నరసింహులు,డి .ఈ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే



**మెదక్ జిల్లా ప్రతినిధి 15 మార్చ్ సాక్ష్యం:** మెదక్ పట్టణంలో గిరిజన మినీ గురుకులం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు .మెదక్ పట్టణంలో గిరిజన మినీ గురుకులాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మినీ గురుకులాన్ని సందర్శించి, వాటిల్లోని పరిశుభ్రతా చర్యలు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యార్థుల శ్రేయస్సు, బోధనా సామర్థ్యాలు, ఆహార భద్రత, తదితరాల వంటి వాటిని పరిశీలించి, మెనూ ప్రకారం ఆహారం అందించాలని తెలిపారు. తరగతి గదులలో విద్యార్థులతో మమేకమై వారి విద్యా ప్రతిభను పరీక్షించి, పలు సూచనలు చేశారు.విద్యార్థులు ఆరోగ్యముపట్ల మానసికంగా దృడంగా ఉన్నప్పుడు విద్య పట్ల ఆసక్తి చూపుతారని ఆ దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ట్రైన్ కింద పడి యువకుడి మృతి



**సాక్ష్యం న్యూస్ జనగామ జిల్లా డిస్టిక్ బ్యూరో:** జనగామ పట్టణ అధ్యక్షుడు రాకేష్ శనివారం మధ్యాహ్నం ట్రైన్ కింద పడి మృతి చెందాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని బీరప్ప గడ్డ ప్రాంతానికి చెందిన రాకేష్ ఆలేరు పెంబర్తి రైల్వే మార్గంలో గుర్తు తెలియని ట్రైన్ కింద పడి మరణించినట్లు తెలిపారు.నిన్నటి వరకు చురుకుగా పని చేసిన రాకేష్ నేడు విగతజీవిగా మారడంతో స్థానికులు,మిత్రులు కన్నీటి పర్యంతం అయ్యారు.రాకేష్ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని డెడ్ బాడీని భువనగిరి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి 15 మార్చి సాక్ష్యం :** శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.ఆసుపత్రిలో పేషంట్ల హక్కులు, కర్తవ్యం వివరాలు తెలిపే బోర్డును ప్రదర్శించాలన్నారు.కలెక్టర్ వెంట వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీరుడి బిక్షపతి కుటుంబానికి నేనున్నాను అని భరోసా కల్పించి పదివేలు ఆర్థిక సహాయం అందజేసిన ఆపద్బాంధవుడు!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని పోతుల బోగూడ గ్రామానికి చెందిన నీరుడి బిక్షపతి అనారోగ్యం తో మృతి చెందాడు ఆ కుటుంబాన్ని పరామర్శించి నేనున్నాను అని భరోసా కల్పించి సొంత నిధుల నుండి 10,000 వేల రూపాయలు మరియు ఒక నెలకు సరిపడా నిత్య అవసర సరుకులు ఆ కుటుంబానికిఅందజేశారు.ఈ కార్యక్రమంలో పత్రాల ప్రశాంత్ గౌడ్, పెంట గౌడ్,, శ్రీకాంత్ గౌడ్, గద్దె శ్రీకాంత్,మెట్టు బాబు,చాకలి రవి, మంద అశోక్, కుమ్మరి ఆంజనేయులు మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభకు సర్వం సిద్ధం

- ఒక్క ఏడాదిలోనే 800కోట్ల అభివృద్ధి పనులు మంజూరు
- నేడు మధ్యాహ్నం12గంటలకు సీఎం సభా స్థలికి రాక
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి (నేడు )అదివారం వస్తున్న నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా , వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం 12:00గంటలకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం శివునిపల్లి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా 50వేల మందితో భారీ కృతజ్ఞత సభను నిర్వహిస్తున్నట్లు, ఈ సభను నియోజకవర్గ ప్రజలు, మహిళలు, రైతులు, యువకులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. శంకుస్థాపనలు చేయనున్న అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తి అయి అగ్రిమెంట్లు కూడా అయ్యాయని, శంకుస్థాపన చేసిన వెంటనే పనులు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. ప్రారంభం అయిన పనులను 18నెలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్ల పైచిలుకు నిధులు కేటాయించారాని, ఇంత పెద్ద మొత్తంలో ఏ నియోజకవర్గానికి నిధులు మంజూరు కాలేదని ఇది స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల పట్ల సీఎం ప్రేమకు నిదర్శనమని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే కాదనకుండా నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికి భారీ జన సమీకరణతో కృతజ్ఞతలు తెలపనున్నట్లు వెల్లడించారు. కావున ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సభలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ16న స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలో నిర్వహించనున్న సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, 46 కోట్లతో 100 పడకల అస్పత్రి, 26 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, 148 కోట్లతో దేవాదుల కెనాల్ సిసి లైనింగ్ నిర్మాణం, 38 కోట్లతో పంచాయతీ రాజ్ బిటి రోడ్ల నిర్మాణం, 5 కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణం,స్టేషన్ ఘనపూర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా అప్గ్రేడేషన్ తోపాటు 24 కోట్లతో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మారుమూల తాండలకు రోడ్లు,బంజారా భవన్ నిర్మాణం, 102 కోట్లతో మహిళ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులు మరియు బ్యాంక్ లింకేజ్ లోన్ లు, 12 కోట్లతో 5 సబ్ స్టేషన్ లు, ఒక డివిజనల్ ఆఫీస్ నిర్మాణం, 250 కోట్లతో 5000 వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, 35 కోట్లతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించుకోబుతున్నామని తెలిపారు.త్వరలో వరంగల్ జిల్లా రూపురేఖలు మారబోతోన్నాయని ఎంపీ డా కడియం కావ్య స్పష్టం చేశారు. వరంగల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి కి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వరంగల్ నగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తున్నారని వెల్లడించారు. ఏయిర్ పోర్ట్ నిర్మాణ పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధి జరుగుతుందన్నారు. కాజీపేట డివిజన్ ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయని డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ అన్నారు. నష్కల్ నుండి చింతలపల్లి నష్కల్ నుండి హసన్ పర్తి రైల్వే బైపాస్ లైన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, నూతన బైపాస్ లైన్ ఔటర్ మీదగావస్తే ఏలాంటి ఇబ్బందులు ఉండవని కేంద్ర మంత్రిని కలిసి కోరం అన్నారు. మనందరి సమిష్టి కృషితో రానున్న రోజులలో వరంగల్ జిల్లాను మరింత అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ఆలయంలో అయ్యప్పస్వామికి ఘనంగా జన్మదిన వేడుకలు

పడిపూజ మహోత్సవం

కరెన్సీ నోట్లతో అలంకరణ



**నర్సంపేట మార్చి15(సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంనందు అయ్యప్పస్వామి 25వ సంవత్సరపు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మూలవిరాట్టు పంచలోహ స్వామి విగ్రహానికి కరెన్సీ నోట్లతో,పూలమాలలతో అలంకరించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్త ఆధ్వర్యంలో నర్సంపేట శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ మూలవిరాట్టు పంచలోహ స్వామి విగ్రహానికి 25వ సంవత్సరపు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో జన్మదిన వేడుక సందర్భంగా ఏర్పాటుచేసిన పడిపూజ మహోత్సవంలో నిత్య అర్చకులు దేవిశ్మిశ్రా ఫ్రాన్స్ శివ అంకిత్ గురుస్వాముల పూజా విధానంలో 18 కౌశలపై కుంకుమ పసుపు పూలు గంగా పూజలతో ఆలయ కమిటీ, స్థల దాతలు దాతలు కలశాలను శిరస్సుపై ధరించి స్వామి వారికి అభిషేకాలు చేశారు. ఆవుపాలు నెయ్యి చక్కర లతో తయారుచేసిన కేక్ కట్ చేయగా నర్సంపేట అయ్యప్పస్వామి కి భక్తులందరు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. భక్తులకు అనేక వసతి సౌకర్యాలు నిమిత్తం ఆలయ నూతన నిర్మాణం యందు దాతలు పూర్తిస్థాయిలో వేసవి కాలాన్ని వినియోగించుకోవాలని ఆలయ చైర్మన్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా చింతల కమలాకర్ రెడ్డి దొడ్డ రవీందర్ గుప్తా శ్రీరామ్ ఈశ్వరయ్య మాదారపు చంద్రశేఖర్ భూపతి లక్ష్మీ నారాయణ గుప్తా ఇరుకుల్ల వీరలింగం దోమకుంట్ల సదానందం స్వామి పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీనివాస్ వేంశెట్టి శ్రీనివాస్ డాక్టర్ మోహన్ రావు విమల శింగిరి కొండ ఆండాలమ్మ గురుస్వాములు భక్తులు తలదాతలు మహారాజా పోషకులు రాజ పోషకులు పోషకులు అన్నదాతలు దాతలు ఆలయ కమిటీ బృందం గుమస్తా దేశి రాము భక్తులు పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో నిరసన! పట్టించుకోని అధికారులు!



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత రెండు సంవత్సరాలుగా మిషన్ భగీరథ నీరు రాక కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం ఉదయం కాలనీ ప్రజలు, మహిళలు గ్రామంలో ఖాళీ బిందెలు, డ్రమ్ములు పెట్టి ప్రభుత్వానికి, అధికారుల తీరుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ.. తమ కాలనీకి వచ్చే మిషన్ భగీరథ పైపు లైన్ చెడిపోయి నీళ్లు రాక రెండేళ్లు అవుతుందన్నారు.సంవత్సరాలుగా తమకు నల్లాల నీళ్లు రాక పడరాని పాట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఎస్సీ వాడపై అధికారులు చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. తమ సమస్య పరిష్కారం కోసం అధికారుల చుట్టు తిరిగి తమ చెప్పులు అరిగిపోయాయని, సమస్య మాత్రం పరిష్కారం కాలేదని ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శి మూడు రోజులకోసారి ట్యాంకర్ ద్వారా నీళ్లు పంపుతున్నారని, కేవలం ఒక ఇంటికి రెండు డ్రమ్ములు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు.

రెండు డ్రమ్ములతో మూడు రోజులు ఎలా గడుపాలని ప్రశ్నిస్తున్నారు.నీరు సరిపోక పంటపొలాల వద్ద బోర్ల నుంచి తెచ్చుకుందామంటే తమ పంటలకే నీరు సరిపోవడం లేదంటూ రైతులు నీళ్లు ఇవ్వడం లేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయానికి ఖాళీ బిందెలతో వెళ్లి ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుకోవాలి

-మరిపెడ టీఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 15 సాక్ష్యం న్యూస్** విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి తల్లిదండ్రులు, గురువుల ఆశయాలను నెరవేర్చే విధంగా ముందుకెళ్లాలని మరిపెడ టీఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్ అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్లో పేరెంట్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సెస్సీ తర్వాత విద్యార్థులు ఏది చదవాలనే అంశంపై విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా ఇటీవల విద్యార్థులు విహార యాత్రకు వెళ్లిన వింతులు, విశేషాలను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో ఆశయాలతో పిల్లల చదువుకు నానా ఇబ్బందులు పడతారని, వారి ఆశయాలు నెరవేర్చే విధంగా భాగా చదువుకొని ప్రయోజకులు కావాలన్నారు. విద్యార్థులకు ఆసక్తి ఉన్న సబ్జెక్టు ఎంచుకొని చదువుకునేల వారిని ప్రోత్సహించాలే తప్పా మనం అది చదువు, ఇది చదువు అని వారికి ఇష్టం లేని సబ్జెక్టును బలంతగా రుద్దవద్దన్నారు.ఎస్సెస్సీ పరీక్షలు ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తల్లిదండ్రులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ పేరెట్స్ కమిటీ మాజీ అధ్యక్షుడు గండి విష్ణు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏఐ ఆధారిత అభ్యాసన కార్యక్రమం ప్రారంభించిన మండల విద్యాధికారి



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాథమిక పాఠశాలలో ఏఐ ఆధారిత బోధనా అభ్యసన కార్యక్రమాన్ని మండల విద్యాధికారి బుచ్చ నాయక్ ప్రారంభించారు. అనంతరం మండల విద్యాధికారి బుచ్చా నాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పిల్లలకు కంప్యూటర్ ద్వారా కృత్యాల ద్వారా ఎఫ్ ఎల్ ఎన్ పాఠాలు నేర్పించడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు సురేందర్, ఇందుమతి మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాములమ్మ ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్ప మేడం ప్రధానోపాధ్యాయులు సురేష్, దయానంద రెడ్డి, నారాయణరావు, జీవరత్నం, అరుణ మేడం, సంతోష్ కుమార్, గౌరీ శంకర శర్మ, నర్సింగరావు, తాజా మాజీ సర్పంచ్ నరేందర్, పాపాయి చారి ,ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నారాయణ గౌడ్,రాజేందర్ రెడ్డి,సుబ్బారెడ్డి, ఈశ్వరమ్మ ,స్వాతి, సిఆర్పిదాసు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముంద్రాతి రామమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీసీ రాష్ట్ర నాయకులు!



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ముంద్రాతి రామమ్మ మరణించిన విషయం తెలుసుకున్న బీసీ రాష్ట్ర నాయకులు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రముఖ సంఘ సేవకులు ,బండారి గంగాధర్ రామమ్మ మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించరు అనంతరంవారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి తన సొంత డబ్బులు 5000 రూపాయలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే వారి కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నాతోని సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుల్లయ్య గారి కిష్టయ్య , బండారి ముత్యాలు , బి జి ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు , బి జి ఆర్ యువ కిరీటం బండారి సాయి కిరణ్, గాండ్ల దాసు, బండారి శ్రీకాంత్ ,డప్పు నర్సింహులు , ఆంధ్ర వెంకటేష్ , ముంద్రాతి అశోక్ , కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సంతాన వేణు గోపాల స్వామి కల్యాణ మహోత్సవం



**కోదాడ మార్చి 15 ( సాక్ష్యం)** కోదాడ మండలం, తొగర్రాయి గ్రామం లోని ప్రముఖ శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారు అమ్మవార్లకు తిరుకళ్యాణ మహోత్సవం జరిపారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, పట్టువస్త్రాలు సమర్పణ, జీలకర్ర బెల్లం, ఆభరణాల సమర్పణ, మాంగల్య ధారణ, ముత్యాల తలంబ్రాలు వంటి వైదిక క్రతువులను వేద మంత్రాలతో వేద పండితులు నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణ ఆచార్య, రాజన్ ఆచార్య, దేవాలయ అర్చకులు ముడుంబ విష్ణువర్ధన ఆచార్య, గ్రామ పురోహితులు రాకేష్ శర్మ, నందుల లక్ష్మీనరసింహశాస్త్రి, దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, యాదా రమేష్, శ్రీనివాసరావు, అచ్యుతారాం, దేవరశెట్టి నారాయణరావు, దేవాలయ కమిటీ సభ్యులు సింగరయ్య, ఏడుకొండలు, ఉపేందర్, గోపిరెడ్డి, యర్రయ్య, పల్లె బాబు మరియు హరిహర భజన మండలి కార్యకర్తలు దొంగల అనిత, నాగమణి, లింగేశ్వరి, లక్ష్మి, రాంబాయి, అరుణ పాల్గొన్నారు.

## అన్నదానానికి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విరాళం

**కోదాడ మార్చి 15 (సాక్ష్యం)**కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మరకత మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో శనివారం శ్రీ మరకత మహాలక్ష్మి అమ్మవారి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణకు వాసవి క్లబ్ కోదాడ తరుపున దాతల సహాయం తో 5,543 రూపాయలు అమ్మవారి ట్రస్ట్ సభ్యురాలు పార్వతమ్మ కు వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాస రావు అందజేశారు. దాతలకు యస్ యస్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు,సెక్రటరీ పత్తి నరేందర్,కోశాధికారి వెంపటి ప్రసాద్, ఉపాధ్యక్షులు చుండూరు నాగమల్లేశ్వరరావు, ఆర్ ఎస్ రీజియన్ బండారు శ్రీనివాసరావు దాతలు వెంపటి సాయి నితిష్, శ్రీలౌఖ్య, చల్లా లక్ష్మీ నర్సయ్య, నరేంద్రుని సురేష్.చిత్తలూరి భాస్కర్,ఉప్పలవంచు శ్రీనివాసరావు,రేపాల వెంకట బ్రహ్మాజి,ఉప్పల శ్రీనివాస్ వంగవీటి లోకేశ్వరావు లు పాల్గొన్నారు.

# ప్రస్తుత కాలంలో చరిత్ర యొక్క ప్రాధాన్యత పై విస్తృత ఉపన్యాసం



**కోదాడ మార్చి 15 (సాక్ష్యం)** నేటి పోటీ ప్రపంచంలో చరిత్ర యొక్క ఆవశ్యకత , ఉద్యోగ సాధనలో చరిత్ర యొక్క ప్రాధాన్యత గురించి స్థానిక కె ఆర్ ఆర్ ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో విస్తృత ఉపన్యాసాన్ని చరిత్ర శాఖ ఏర్పాటు చేసింది. హైదరాబాదులోని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర సహాచార్యునిగా పనిచేస్తున్న డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు కళాశాల విద్యార్థులను ఉద్దేశించి నేటి ఆధునిక యుగంలో చరిత్ర స్థానం, చరిత్ర చదువుకుంటే ఎటువంటి ఉద్యోగాలు వస్తాయి, దేశభక్తి ఎలా పెరుగుతుంది, వారసత్వం మరియు సంస్కృతి ఎలా కాపాడబడుతుంది, గత గుణపాటాలతో భవిష్యత్తుకి ఎలా బంగారు బాటలు వేసుకోవచ్చు అనే విషయాలపై విస్తృత ఉపన్యాసం చేశారు. విద్యార్థులతో చర్చాగోష్టి నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదస రాణి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చందా అప్పారావు, చరిత్ర శాఖ అధిపతి జి. సైదులు, లెక్చరర్ టి రాజు పాల్గొన్నారు.

# ఘనంగా బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**కోదాడ మార్చి 15 (సాక్షం)** పట్టణ పరిధిలోని తమ్మరబండ పాలెం బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. శనివారం వేదపండితుల ఆధ్వర్యంలో పూర్ణాహుతి నిర్వహించారు. వేడుకల్లో ఆలయ చైర్మన్ ముడుంబ వేణుగోపాలచార్యులు, అర్చకులు ముడుంబ రామలక్ష్మణాచార్యులు, ఈఓ తుమ్మల వెంకట చలపతి, భక్తులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ తరగతులను ప్రారంభించిన ఎంఈఓ



**చిట్యాల మార్చి 15(సాక్ష్యం);** చిట్యాల మండలం నేరడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు కంప్యూటర్ ఆధారితంగా వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతుల ప్రారంభించిన విద్యాధికారి సైదా నాయక్ తదుపరి నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో రాబోయే విద్యా సంవత్సరం గాను అనుసరించవలసిన ప్రణాళికలను సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపు కోసం కృషి చేయగలరని కోరారు. విద్యార్థుల ప్రతిభను కొనియాడారు.ఈ కార్యక్రమం లో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి రామ్ మోహన్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జి మాధవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి నాగరాజు, ఉపాధ్యాయులు హేమలత, రంగా రామలింగయ్య, లింగస్వామి, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# శ్రీ కనకదుర్గ అమ్మవారి 22వ వార్షికోత్సవ ఉత్సవాలు



**చిట్యాల మార్చి 15(సాక్ష్యం);** చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి 22వ వార్షిక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ అర్చకత్వంలో దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున సుప్రభాతము పంచామృతాలతో క్షీరాభిషేకం, గణపతి పూజ,స్వస్తి వాచనము మంటపారాధన నిర్వహించారు.అనంతరం దుర్గా హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వార్షిక మహోత్సవంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తాననీ ప్రజలందరూ దైవచింతన కలిగి ఉండాలన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్, ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,నాయకులు పోకల దేవదాసు,జడల చిన్న మల్లయ్య,వనమా వెంకటేశ్వర్లు, ఎద్దులపూరి కృష్ణ,పాటి మాధవ రెడ్డి, బొబ్బలి రాంరెడ్డి, కుక్కల మోహన్,పొన్నం లక్ష్మయ్య,మారగోని రమేష్ గౌడ్,మిర్యాల గణేష్, జిట్ట బిక్షం,దాసరి వెంకటేశం, సహార్చకులు గోవింద మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## పన్నాల మోహన్ రెడ్డికి నివాళులర్పించిన సిఐటియు నాయకులు



చిట్యాల మార్చి 15(సాక్ష్యం);చిట్యాల పట్టణానికి చెందిన రైస్ మిల్లు డ్రైవర్ పన్నాల మోహన్ రెడ్డి అనారోగ్యం కారణంగా మరణించటం పట్ల సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్ర సంతాపం తెలిపారు.చిట్యాల లో శనివారం నాడు మోహన్ రెడ్డి మృతదేహం పై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.మోహన్ రెడ్డి కి బార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు బొబ్బలి సుధాకర్ రెడ్డి,ఐత రాజు యాదయ్య,మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటీయు) అధ్యక్షులు ఏళ్ల మారయ్య, నాయకులు గోధుమగడ్డ వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, మేకల పెంటయ్య,సిలివేరు యాదయ్య, బెల్లి కృష్ణయ్య, శేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.బిజెపి నాయకుల సంతాపంచిట్యాల పట్టణానికి చెందిన పండాల మోహన్ రెడ్డి అనారోగ్యం కారణంగా మరణించడంతో ఆయన పార్దేవదానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, నాయకులు బానుక ఉదయ్,పాలకూరి వెంకటేశం గురిజా రాజేష్,దోనూరు హనుమంత రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ,బీఆర్ఎస్‌ల బాహాబాహీ



ఉద్రిక్తల మధ్య రాజకీయ ప్రభలు.. స్వల్ప లాఠీ చార్జీ

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :వరంగల్ జిల్లాలోని నర్సంపేటడివిజన్ దుగ్గొండి మండలంలోని వివిధ గ్రామాల నుండి కొమ్మాల జాతరకు బయలుదేరిన ప్రభలు శనివారం పార్టీల జెండాలు, కార్యకర్తల నృత్యాలు, బోనాలు, డీజే సౌండ్ల మోతలతో ఆకట్టుకున్నాయి. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ ఎస్, వామపక్షాల పార్టీల ప్రభలు ఆకర్షణగా నిలిచాయి. ఉదయం నాలుగు గంటల నుండి సాయంత్రం వరకు గిర్నిబావి సెంటర్ జనాలతో కిక్కిరిసిపోయింది. రాజకీయ ప్రభలతో పాటు పలువురు మొక్కుబడిగా ఒంటె, ఏనుగు, గుర్రం బొమ్మలతో తీసుకొచ్చిన ప్రభలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**ఉద్రిక్తల మధ్య ప్రభలు.. స్వల్ప లాఠీ చార్జీ**

వివిధ గ్రామాల నుండి బయలుదేరిన రాజకీయ ప్రభలు శనివారం ఉదయం గిర్నిలాని సెంటర్ కు చేరుకున్నాయి. గిర్నిబావి సెంటర్ వద్ద ప్రభల శోభాయాత్రలో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ప్రభలుముందు వెళ్లడానికి తోపులాట చోటు చేసుకోవడంతో ఇరు పార్టీల వారు నినాదాలు చేయడంతో పోలీసులు కలుగజేసుకొని సద్దిచెప్పే ప్రయత్నం చేశారు. దాంతో ఇరు వర్గాల కార్యకర్తలు ఒకరిపై ఒకరు పోలీసులు అమర్చిన బారీ కేడ్లను విసిరేసుకునే ప్రయత్నం చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇరు వర్గాల కార్యకర్తలపై లాఠీచార్జ్ చేసి చదరగొట్టారు. పోలీసులు లాఠీ చార్జ్ చేయడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలకు గాయాలయ్యా యి. బీఆర్ఎస్ కార్యకర్తలపై లాఠీఛార్జ్ కు నిరసనగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి రహదారిపై బైఠాయించి నిరసనతెలుపుతూ పోలీసుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. రాజకీయ ప్రభల శోభాయాత్ర సందర్భంగా గిర్ని బావి వద్ద కొంతమేర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఉదయం నుండి రోడ్డుపైకి వచ్చిన రాజకీయ ప్రభలను పోలీసులు బారికేడ్ల సహాయంతో నియంత్రించారు. మధ్యాహ్న సమయంలో గిర్ని బావి సెంటర్ వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభలు ఒక్కసారిగా వెళ్లడానికి ప్రయత్నించడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు పార్టీ కార్యకర్తలపైకి లాఠీచార్జ్ చేసిన సందర్భంలోనూ గంటల తరబడి రోడ్డుపై వాహనాలు నిలిచిపోయాయి.

**ఉద్రిక్తల మధ్య ప్రభలు :**

కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, బీజేపీ ప్రభలు, జెండాలు, కార్యకర్తల నృత్యాలు, బోనాలు, డీజే సౌండ్ల మోతలతో నృత్యం చేస్తూ జాతర సంబరాలు చేసుకున్నారు. గిర్నిబావి సెంటర్ వద్ద ప్రభల శోభాయాత్రలో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ప్రభలు ముందు వెళ్లడానికి తోపులాట చోటు చేసుకోవటంతో ఇరు పార్టీల వారు నినాదాలు చేశారు. దాంతో పోలీసులు కలుగజేసుకొని సద్దిచెప్పడం తో గొడవ సద్దుమణిగింది. ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆందోళన కారులను శాంతింపజేశారు. నర్సంపేట సబ్ డివిజన్ నుండి 200 మందికి పైగా పోలీసులు దుగ్గొండి సీఐ సాయిరమణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# బూతు లెవల్ ఏజెంట్లను నియమించాలి: కలెక్టర్




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి , మార్చి 15 ,(సాక్ష్యం న్యూస్ ), రాజకీయ పార్టీ లు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలని, బూత్ లెవెల్ ఏజెంట్లు జాబితా పార్టీ జిల్లా ఇంచార్జ్ ధ్రువీకరణ చేసి అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. శనివారం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో హాయ్ రా,అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా రూపకల్పన ,ఓటరు జాబితా సంబంధిత ఫారాలు 6,7, 8 లపై రాజకీయ పార్టీ నాయకులకు అవగాహన కల్పించారు.రాజకీయ పార్టీలు ఎన్నికల నిర్వహణకు పోలింగ్ బూతులు, ఓటరు జాబితాలో ఏదైనా సమస్యలు ఉంటే సూచించాలని వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఓటరు జాబితాలో నూతన ఓటరు నమోదు, తప్పుల సవరణ, ఓటర్ తొలగింపు తదితర అంశాలపై రాజకీయ పార్టీలకు పూర్తి అవగాహన అవసరమన్నారు. ఫామ్ 6 దరఖాస్తు ద్వారా నూతనంగా ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఫామ్ 7 ద్వారా తొలగింపు, అభ్యంతరాలు పై దరఖాస్తు చేసుకోవచ్చని, వచ్చిన దరఖాస్తులను బి ఎల్ వో లు విచారణ చేపట్టి, నోటీసులు జారీ చేసిన తర్వాత మాత్రమే తొలగింపు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఫామ్ 8 ద్వారా తప్పుల సవరణ, ఫోటో మార్పు, ఓట్ షిఫ్టింగ్ తదితర సేవలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా ఫామ్ 6,7, 8 లలో 19,514 దరఖాస్తులు రాగా అందులో 10944 దరఖాzస్తులు పరిష్కరించబడ్డాయని,1,310 దరఖాస్తులు తిరస్కరించ బడ్డాయని, 7,260 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని వివరించారు. ఓటర్లు నూతన ఓటు హక్కు రిజిస్ట్రేషన్, మార్పులు చేర్పులు తదితర సేవలకు ఎక్కడకు తిరిగే అవసరం లేకుండా బిఎల్ఓ యాప్ ద్వారా అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయని, రాజకీయ పార్టీ నాయకులకు వచ్చేబి ఎల్ ఓ యాప్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ఓటర్లకు అవగాహన కార్యక్రమా లు నిర్వహించడం ద్వారా 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్, నేషనల్ కాంగ్రెస్, బి ఆర్ యస్ , బిజెపి,సిపిఐ మరియు సిపిఎం రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 15 ,(సాక్ష్యం న్యూస్),** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, గ్రామ పంచాయతీలకు సంబంధం లేకుండా ప్రభుత్వమే వారి జీతాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, వారికి జీతాలు చెల్లించాలని జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి. ముత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తిన్నానే అనుబంధ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పినపాక మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీ,చాలని వేతనాలతో, చెత్తా,చెదారం మధ్య పని చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి, వీధులను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. వారికి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా తక్కువ వేతనాలు చెల్లిస్తూ, ఆ వేతనాలు కూడా ప్రతినెలా చెల్లించకుండా నెలల తరబడి పెండింగ్ పెడుతున్నారన్నారు. నెలల తరబడి వేతనాలు చెల్లించకుండా పెండింగ్ పెడితే వారు కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ప్రభుత్వమే నేరుగా వారి జీతాలు చెల్లించాలని, పి ఆర్ సి సూచించిన వేతనాన్ని, వారి బేసిక్ వేతనంగా నిర్ణయించాలని, అప్పటివరకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, జీవో నెంబర్ 51 ను సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, వివిధ కేటగిరీలను యధావిధిగా కొనసాగించాలని, గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఇన్సూరెన్స్, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ కార్మికులకు 5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, వారి స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి అవకాశం కల్పించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ పినపాక మండల అధ్యక్ష, కార్యదర్శులు చంటి, రామకృష్ణ, నాయకులు దాసరి. రవి, నాగరాజు ఈసం. వెంకట్ నారాయణ, కొమరం. లక్ష్మయ్య, కొమరం. భాస్కర్, కోడిరెక్కల. తిరుపతి, బుజ్జి బాబు, సుమన్, కొమరం. వెంకటనారాయణ, సంపత్ ,తదితరులు, పాల్గొన్నారు.

# అశ్వాపురం మండలంలో రెచ్చిపోతున్న దొంగలు



భయాందోళనలో ప్రజలు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 15,( సాక్ష్యం న్యూస్),** అశ్వాపురం మండలంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. నిన్న మొన్నటి వరకు కాపర్ ట్రాన్స్ఫార్మర్, బోరు మోటర్ల దొంగతనాలు మరువక ముందే, దొంగల ముఠా సరికొత్త మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తుంది. ఆరబయట నివాస గృహాలు, వ్యాపార సంస్థలను లక్ష్యంగా ఎంచుకొని తమ మార్గానికి పదును పెడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే శుక్రవారం ప్రధాన రహదారిపై సితార రెస్టారెంట్ వెనుక వైపు తాళం పగలగొట్టి దొంగలు రెస్టారెంట్ లోని ఫర్నిచర్ ను ధ్వంసం చేసి హల్చల్ చేశారు.షాపులోని వివిధ వస్తువులను క్రిందపడివేసి షాపులో కౌంటర్లోని నగదును అపహరించుకొని పోయారు. ఉదయం యజమానులు రెస్టారెంట్లో ఫర్నిచర్ ను కంగు తిన్నారు. రెస్టారెంట్లో చోరీ జరిగిందని గ్రహించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు వెంటనే స్పందించి, రెస్టారెంట్ ను సందర్శించి, ఘటన వివరాలను యజమానిని అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా యజమానులు మాట్లాడుతూ.. ప్రధాన రహదారిపై నిత్యం రద్దీగా ఉండే రెస్టారెంట్ లోని దొంగలు ఫర్నిచర్ ను, సొత్తును అపహరించారని, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరారు

# అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

జెసిబి ని సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు..



భద్రదికొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 15 ,(సాక్ష్యం న్యూస్ ), అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్త్రు రాజ్ కుమార్ అన్నారు శనివారం విశ్వసనీయ సమాచారం మేరకు పినపాక మండలం ఏడుల్లబయ్యారం క్రాస్ రోడ్లో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో అధికంగా ఇసుక నిల్వలుఉన్నాయని తెలియడం తో వెంటనే స్పందించిన రెవెన్యూ ,పోలీస్ యంత్రాంగం ,తహసిల్దార్ అద్దంకి నరేష్ బంకుకు చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు.అక్కడ ఉన్న ఇసుకకు ఎటువంటి అనుమతి లేకపోవడంతో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 20ట్రాక్టర్ల ఇసుకను, సంబంధిత జెసిబి ని సీజ్ చేశారు.ఇండియన్ ఆయిల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎవరైనా సరే ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఇసుక అక్రమ రవాణా చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. మండలంలో ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లయితే తమకు సమాచారాన్ని ఇవ్వాలని తెలిపారు. ఇసుక అవసరమున్నవారు ర్యాంపు నుండి డిడి ద్వారా తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసీల్దార్ సమ్మయ్య , ఆర్ ఐ గణపతి, హెడ్ కానిస్టేబుల్ దిలీప్ కుమార్, సెక్రటరీ చంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల మార్చి 15(సాక్ష్యం);** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన రూపని ఐద్దమ్మ సంతాప సభలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ అనంతరము నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారము ఆ కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చీమల వీరేశం యాదవ్, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, అరూరు నరసింహ, కాటం సత్తయ్య,అంశాల సత్తయ్య,అంతటి శోభా వెంకటేష్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీఐని కలిసిన కోదాడ పీఏసీఎస్ చైర్మన్



కోదాడ మార్చి 15 (సాక్ష్యం) తాజాగా కోదాడ సిఐగా భాధ్యతలు చేపట్టిన శివ శంకర్ నాయక్ పిఎసిఎస్ కోదాడ చైర్మన్ వైస్ చైర్మన్, బుడిగం నరేష్ డైరెక్టర్ ప్రభాకర్, వెంకటేశ్వర్లు తమతం వెంకటయ్య శివ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐకి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## ఎండిన వరి పొలాలను పరిశీలించిన:సిపిఎం నాయకులు

పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

చిట్యాల మార్చి 15(సాక్ష్యం); వరి పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి ఇరువై ఐదు వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి,ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు.చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో శనివారం నాడు సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఎండిపోయిన వరి పొలాలు పరిశీలించి, రైతులను కలిసి మాట్లాడారు.భూగర్బ జలాలు అడుగంటి పెట్టిన పెట్టుబడి వెళ్ళే పరిస్థితి లేక రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పొలం ఎండని రైతు లేడని, కరువు జిల్లాలో ఉక్కిరి బిక్కిరి చేయడమే కాకుండా వేసవి లో తాగునీటి సమస్య తీవ్రంగా ఏర్పడుతున్నందన సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం చిన్నకాపర్తి గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని గ్రామపంచాయతీ ముందు ధర్నా చేసి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోనేటి రాములు, రైతు సంఘం మండల నాయకులు రూపని ఐలయ్య, శీలం హనుమయ్య, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి వీరమళ్ల వెంకటేశ్వర్లు,దేశపాక సైదులు, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు దుడారపు పార్వతమ్మ, జయమ్మ,గోపమ్మ, చంద్రయ్య, శంకరయ్య, నర్సింహ, యాదగిరి, మెట్టు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 15 ,(సాక్ష్యం న్యూస్ ), గిరిజనులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు .శనివారం దమ్మ పేట మండలం పూసుకుంట గ్రామంలో గిరిజనులకు గిరిజనులకు ఎలక్ట్రికల్ కుక్కర్ వినియోగించడం పై ఆయన అవగాహన కల్పించారు.ఎలక్ట్రికల్ కుక్కర్ పై స్వయంగా ఏ విధంగా సులువుగా వంట చేసుకోవచ్చు అని గిరిజనులకు చూపించారు. కుక్కర్ ఉపయోగించి వంట ను సులభంగా తయారు చేయవచ్చని, మారుతున్న కాలానికి అనుగుణంగా అందుబాటులో ఉన్న అన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని గిరిజనులు అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పూసుకుంట గిరిజన మహిళలు, సంబంధిత అధికారులు , తదితరులు,పాల్గొన్నారు.

## కొమ్మాల జాతరకు భారీగా కదిలిన బీజేపీ ప్రభ బండ్లు



నర్సంపేట మార్చి12(సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ జిల్లా గీసు కొండ మండలం కొమ్మాల లక్ష్మి నరసింహ స్వామి జాతరను పురస్కరించుకొని నర్సంపేట నియోజకవర్గం నుండి కొమ్మాల జాతరకు భారీగా బీజేపీప్రభ బండ్లు కదిలాయి.బీజేపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి ,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డిలు లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం నుండి హోలీ పర్వదినం నుండి ప్రారంభమయ్యే కొమ్మాల లక్ష్మి నరసింహ స్వామి జాతరకు నర్సంపేట నియోజకవర్గం తో పాటు వరంగల్ జిల్లాలో ప్రభ బండ్లను కట్టే ఆనవాయితీ ఉందన్నారు. ప్రజలందరూ ప భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను అనుసరించడం మంచిదని తెలిపారు.శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జాతరలో ఉత్సాహంతో మెల తిరిగి లక్ష్మి నరసింహ స్వామి కరుణాకటాక్షాలకు పాత్రులై ఈ ప్రాంత మంతా కూడా సుభిక్షంగా ఉండాలని కోరారు. అంతేకాకుండా కొమ్మల లక్ష్మి నరసింహ స్వామి ఎంతో మహిమ గల దైవమని ఆ లక్ష్మి నరసింహస్వామి దీవెనలతో నర్సంపేట నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో బీజేపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర శ్రీనివాస్,జిల్లా ,నియోజకవర్గ నాయకులు ,నియోజకవర్గంలోని బీజేపి మండల అధ్యక్షులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గుడిసె శీనుకు సంతాపసభ

### కార్మికులకు ఆదర్శం గుడిసె శ్రీను

### బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిఐటియు కొండ ఉప్పలయ్య



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 15 సాక్ష్యం న్యూస్ గుడిసె శ్రీనివాస్ మరణం మండలంలోని కార్మికులకు మా యూనియన్ కు తీరంలో టు వారి ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్తామని వారు కన్న కలలను కార్మిక వర్గం లోకి తీసుకెళ్లి వారిని ఆదర్శంగా తీసుకొని కార్మిక హక్కుల సాధన పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్తామని బిల్డింగ్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు ఈరోజు మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గ్రామ అధ్యక్షులు గుడిసె శ్రీనివాస్ యొక్క సంతాప సభకు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ గుడిసె శ్రీను కార్మిక వర్గ ఉద్యమంలో బిల్డింగ్ కార్మికులు ముందు నడపడంలో ముఖ్యపాత్ర పోషించాడు కులాల మతాల కతీతంగా కార్మికుల అందరిని ఐక్యత చేసి హక్కుల కోసం నడవాలని అందరికీ చెప్తుతూ అందరి మన్ననలు పొందినటువంటి కార్మిక వర్గ సంఘ నాయకుడు గుడిసె శ్రీనివాస్ అని వారన్నారు బిల్డింగ్ వర్కర్లకు ఏ ఆపద వచ్చిన నేనుంటానంటూ ముందు నడిచిన మహా నాయకుడిని మమ్మారి గుండెపోటు తనకు యమపాశమై మా నాయకుడిని బలిగొనటం మాకు చాలా బాధాకరంగా ఉందని వారు బాధ పడ్డారు గుడిసె శీను మాకు భౌతికంగా దూరమైన తన ఆశయాలు తన ఆశయ సాధన మమ్ములను ఎప్పటికప్పుడు ముందు నడిపిస్తుందని అన్నారు గుడిసె శ్రీను కుటుంబానికి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఎల్లవేళలా తోడు నీడలాగా ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మరిపెడ మండల బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి యాదగిరి నాయకులు ,ముత్తయ్య వెంకన్న ,రమేష్, ఉపేందర్ ,శ్రీను, తదితర ఎల్లంపేట బిల్డింగ్ కార్మికులందరూ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

### జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్



సాక్ష్యం న్యూస్ జనగామ జిల్లా డిస్టిక్ బ్యూరో జనగామ జిల్లాలోని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాత జిల్లాలో అడుగు పెట్టాలి. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో శివుని పెల్లి గ్రామంలో 117 ఎకరాల్లో రూపాయలు 275 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో లెదర్ పార్కు నిర్మాణం చేయాలని 1999లో ప్రతిపాదనలు చేశారు. రెండు విడతల్లో 120 మందికి పైగా లెదర్ ఉత్పత్తుల తయారీపై చెన్నైలో శిక్షణ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటివరకు లెదర్ పార్కు మోక్షం లేదు పాలకుర్తి నియోజకవర్గం లో 2009లో పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్ పనులు రూపాయలు 370 కోట్లతో ప్రతిపాదనలు చేసి 2021లో పనులు ప్రారంభించారు.నిధులు కొరతతో అసంతృప్తిగా వదిలేశారు పాలకుర్తి రిజర్వ్ కింద 7516 ఎకరాల్లో చెన్నూర్ రిజర్వాయర్ ద్వారా 25 వేల 165 ఎకరాలు సుమారుగా పంట సాగు కానుంది. దీనివల్ల రైతులు నష్టపోతున్నారని తెలియజేయడం జరిగింది.అదేవిధంగా జనగామ జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కాలేజీ హామీగానే మిగిలిపోయిందని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా మహిళలకు 2500 ఇస్తానని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని హామీలకే పరిమితమైంది ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు జనగామ జిల్లాలో ఏ విధంగా అడుగు పెడతారని భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తుంది. ఈ హామీలన్నీ నెరవేర్చే వరకు భారతీయ జనతా పార్టీ నిరసన కార్యక్రమాలు చేపడుతుందని తెలియజేయడం జరిగింది.మండలాలలో సకాలంలో రిజర్వాయర్ నీటిని నింపకపోవడం వలన గ్రౌండ్ లెవెల్లో నీటి శాతం పడిపోయి ప్రభుత్వ అసమర్థత వలన రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్ల పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నష్ట పోయినా రైతులకు ఎకరానికి 50,000/ నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు K.V.L.N రెడ్డి,ఉడుగుల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య,బొనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ శ్రీనివాస్ గారు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మి నరసయ్య గారు, యువమోర్చా నాయకుడు మహిపాల్, నవీన్ రెడ్డి, రవి, జగదీష్, తదితరులు, పాల్గొనడం జరిగింది.

## బ్యాంక్ అధికారుల వేదింపులతో బట్టల వ్యాపారులు ఆత్మహత్యయత్నం

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : బ్యాంకు అధికారులు వేధిస్తున్నారంటూ శనివారం తమ బట్టల దుకాణం ముందే ఇద్దరు వ్యక్తులు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన వరంగల్ నగరంలో చోటు చేసుకుంది. నగరంలోని జేపీఎన్ రోడ్ లో గల చెలుకుపూరి బ్రదర్స్ క్లాత్ స్టోర్స్ యజమానులు ఆనంద్, హేమ్ కుమారులు రెండు సంవత్సరాల క్రితం ఖాజీపేట్ యూనియన్ బ్యాంకులో స్థలం తాకట్టు పెట్టి కోటి 20 లక్షల రూపాయలు లోన్ తీసుకున్నారు. లోన్ తీ సుకున్న నాటి నుండి లోన్ కట్టకపోవడంతో యూనియన్ బ్యాం క్ అధికారులు ఆనంద్, హేమ్ కుమార్ కు సంబంధించిన ప్రాపర్టీని వేలం నిర్వహించారు.ఆ వేలంలో సంపత్ కుమార్ అనే బి ల్డర్ స్థలాన్ని దక్కించుకున్నారు. నేడు సంపత్ కుమార్ సైట్ వద్ద కు రాగానే బట్టల వ్యాపారులు ఇద్దరు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు చికిత్స నిమిత్తం వారిని ఆసుపత్రికి తరలించారు. బ్యాంక్ అధికారుల వేధింపుల వల్లే తమ కుటుంబం ఇబ్బందులకు గురైందని, తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న వరంగల్ ఏసీపీ నంది రాం నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ముఖ్యమంత్రితో పాయం భేటీ..

### నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 15 ,(సాక్ష్యం న్యూస్), ప్రతి పేద ఇంటి బిడ్డకు నాణ్యమైన విద్యను అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోబేటి అయ్యారు .ఈ సందర్భంగా మాట్లాడుతూమారుమూల ఏజెన్సీ నియోజకవర్గమైన పినపాకకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుకు రూ.200 కోట్ల నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తెలంగాణలో విద్యా వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి తీర్చిదిద్దుతున్నారని వెల్లడించారు. నిరుపేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్తును, దృష్టిలో పెట్టుకొనివిద్యార్థులకోసం తాను చేసిన విజ్ఞప్తిని గుర్తించి, నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తూరూ .200 కోట్ల నిధులను ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి కేటాయించారని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన, పినపాక నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపి, భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారి తీర్థప్రసాదాలను అందజేసినట్లు తెలిపారు. నియోజక వర్గానికి మంజూరైన రెసిడెన్షియల్ స్కూల్ లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్య, సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారని చెప్పారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని రకాల రెసిడెన్షియల్ స్కూళ్లను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నట్లు, వీటిని ఇకపై 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు'గా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంపస్ లు ఏర్పాటు చేస్తారని, ఇందుకోసం రూ.5000 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. పినపాక నియోజకవర్గంలో ఏర్పాటు కానున్న స్కూలుకు రూ .200 కోట్ల నిధులు మంజూరయ్యాయని త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణలోని పాఠశాలల స్థితిగతులు మార్చేందుకు ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపడుతుందన్నారు.

పినపాక నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేసేందుకు శక్తివంచ లేకుండా తాను కృషి చేస్తానని తెలిపారు.

## సీతక్క ని విమర్శించే నైతిక విలువలు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదు

### ఎండి అప్సర్ పాషా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



ములుగు ప్రతినిధి మార్చి 15సాక్ష్యం న్యూస్: రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ని విమర్శించే స్థాయి నైతిక విలువలు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదునీ కన్నాయి గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర పాషా బిఆర్ఎస్ నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారంములుగు జిల్లా ఏటూరునాగారంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మ ణ్ రావు మాట్లాడిన మాటలు కచ్చితంగా వెనక్కి తీసుకోవాలి. లేదంటే తప్పుడు మాటలు మాట్లాడినందుకు గాను చట్టపరమైన చర్య లు తీసుకోవాల్సి వస్తుంది. అన్నారు రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క సొంత నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా ఉంటుందని మాట్లాడినవ్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మీరు 10 సంవత్సరాలు పూర్తి చేయకుండా ఉన్నటువంటి రోడ్లను ఈ 15 నెలల్లో పూర్తి చేసిన ఘనత సీతక్క ది కాంగ్రెస్ పార్టీది హాస్పిటల్స్ కట్టలేని ఏరియాలో కూడా కంటైనర్ హాస్పిటల్ పెట్టించింది మంత్రివర్యులు సీతక్క అలాగే కంటైనర్ పాఠశాలలు మీ ప్రభుత్వ హ యాంలో కొండాయి బ్రిడ్జి నాణ్యత లోపంతో కట్టడం వల్ల కూలిపోతే ఆ బ్రిడ్జి నిర్మాణానికి ఈరోజు నిధులు విడుదల చేపించింది మంత్రివర్యులు సీతక్క అదే ఏటూరునాగారం మండలంలో నీ సొంత ఊరిలో సెంటర్ లైటింగ్స్ పెట్టించిన ఘనత సీతక్క ది ఏటూరునాగారం రామన్నగూడెం రోడ్డు మీరు పూర్తి చేయకుండా మధ్యలో వదిలేస్తే ఆ రోడ్డు ను పూర్తి చేసిన చరిత్ర సీతక్కది అన్నారు.మీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వరదలు వచ్చి కొట్టుకపోయినా ఇండ్లు ఎన్నో ఉన్నాయి ఒక్క కుటుంబానికి ఇల్లు కట్టించిన చరిత్ర మీకున్నదా లక్ష్మ ణరావుకాంగ్రెస్ ప్రభుత్వంలో మీరు గత ప్రభుత్వ హయాంలో ఇసుక మాఫియాతో పొందినటువంటి లబ్ధి ఇప్పుడు చేకూర్చడం లేదనే ఒక కక్షతో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారనేది జిల్లా ప్రజలు గమనించాల్సిన అవసరం ఉన్నదిలక్ష్మ ణ్ రావు మీ కుటుంబంలో ఒక మినిస్టర్ ఉండే తర్వాత పది సంవత్సరాల కాలంలో పెద్ద నాయకుడిని అని చెప్పుకుంటూ తిరిగిన నువ్వు ఏటూరునాగారం కు ఒక్క పని మీరు చేసింది ఏమిటో చెప్పగలరు.


ఎక్కడో ఉంటూ ఎలక్షన్ల సమయంలో వస్తూ నాలుగు పైసలు గుమ్మరిస్తూ ప్రజలకు మాయమాటలు చెబుతూ రాజకీయం చేసే నీచపు బ్రతుకులు మావి కావు ప్రతి గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీల గూడాలలో వేస్తున్నటువంటి రోడ్లను చూసి వారు పొందుతున్నటువంటి 500 రూపాయల బోనస్ చూసి గ్యాస్ బోనస్ చూసి రైతు భరోసాను చూసి ఓర్చుకోలేని దొరబిడ్డవు నువ్వు పదేండ్ల కాలంలో గుర్తుకురాని అభివృద్ధి పనులు ఈనాడు మీకు గుర్తుకొస్తున్నాయి ఆత్మ విమర్శ చేసుకోండి లక్ష్మ ణరావు మీ బ్రతుకు ఎక్కడ స్టార్ట్ అయిందో తెలుసుకోండి ఈరోజు రాజకీయంగా మీరు ఈ స్థాయిలో ఉన్నారంటే సీతక్క పేరు చెప్పుకొని బ్రతికిన నువ్వు ఈరోజు సీతక్క ని విమర్శిస్తున్నావంటే ఈ రాజకీయ భిక్ష పెట్టింది ఎవరో ఒక్కసారి నీ గుండె మీద చేయి వేసుకొని చెప్పు లక్ష్మ ణరావుగత పది ఏళ్లలో కానీ అంతకముందు గాని మీరు ఏటూరునాగారం చుట్టుపక్కల ఉన్న గ్రామాలు మండలాలకు ఏమేమి చేశారో చెప్పండి లేకపోతే అనవసరమైన మాటలు మాట్లాడి తప్పుడు మాటలు మాట్లాడితే కచ్చితంగా దీని పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని గుర్తుపెట్టుకోండి లక్ష్మ ణరావు ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.

## ఆశ వర్కర్లకు పల్స్ పోలియో డబ్బులు చెల్లించాలి



సిర్గాపూర్ మండలం మార్చ్ 15(సాక్ష్యం న్యూస్ ) పెండింగ్లో ఉన్న లెప్రాసి మరియు పల్స్ పోలియో డబ్బులు చెల్లిస్తేనే కొత్త సర్వేలు చేస్తామని ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో సిర్గాపూర్ పిహెచ్సి సూపర్డెంట్ సుగున సూపర్వైజర్ చంద్రశేఖర్ గార్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నారాయణఖేడ్ సిఐటియు డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి లెప్రాసి డబ్బులు మరియు సంవత్సరం నుండి పల్స్ పోలియో డబ్బులు చెల్లించడం లేదని గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లిస్తేనే కొత్త సర్వేలు చేస్తామని కొన్ని రోజులుగా సమ్మె చేయడం జరిగింది ప్రస్తుతం ఈనెల 17 నుండి 30 వరకు సర్వేలు చేయాలని ఆశ వర్కర్లకు ఒత్తిడి చేయడం జరుగుతుంది సిఐటి కోరేది ఒకటే పెండింగ్ డబ్బులు చెల్లించిన నెక్స్ట్ డే నే ఆశ వర్కర్లు కొత్త సర్వేలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు డబ్బులు వచ్చినాయి అని చెప్తున్నారు తప్ప ఆశ వర్కర్ల అకౌంట్లోకి మాత్రం డబ్బులు వేయడం లేదని అన్నారు మాటలు చెప్పడం కాదు చేతలు చేయండి అని అన్నారు దీంతోపాటు ఎగ్జామినేషన్ సెంటర్ గాని ఎలక్షన్ డ్యూటీలు కానీ చేపిస్తున్నారు కానీ డబ్బులు ఇవ్వట్లేదు ఇతర లక్షల రూపాయలు జీతం ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు మాత్రం డ్యూటీ డబ్బులు ఇస్తున్నారు ఆశ వర్కర్లు ఏం పాపం చేశారని ఇవ్వడం లేదు కాబట్టి ఇక మీదట ఎలక్షన్ డ్యూటీ గాని ఎగ్జామ్ డ్యూటీ గాని చెయ్యమని ఈరోజు ఆశ వర్కర్ల యూనియన్ తరఫున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న డబ్బులు చెల్లిస్తేనే కొత్త సర్వేలు చేస్తాం లేదంటే చెయ్యమని ఆశ వర్కర్ యూనియన్ సిఐటియు తరఫున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించే వరకు ఆశ వర్కర్లు అందరూ కొత్త సర్వేలు చేయవద్దని అన్నారు పెండింగ్ డబ్బులు ఇవ్వకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాలు సమ్మెలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ అధ్యక్షురాలు భారతి .జోలిభాయ్ .సాయమ్మ . సరోజన. హేమలత. సువర్ణ. నాగమణి. సుజత. లక్ష్మి . అంభిక.లక్ష్మి .తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమం కోల్పోయి మాట్లాడుతున్న లక్ష్మణ్ బాబు



కరోనా కష్ట కాలంలో కానరాని లక్ష్మణ్ బాబు దొర

ములుగు ప్రతినిధి మార్చి 15 సాక్ష్యం న్యూస్: అధికారం కోల్పోయిందని మతిస్థిమం కోల్పోయి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మ ణ్ బాబు దొర ఏం మాట్లాడుతున్నాడో తనకే అర్థం కావడం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు జాడి రాంబాబు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో కానరాని లక్ష్మ ణ్ బాబు దొర. తన ఇష్టానుసారంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేండ్ల ఇసుక దందా,దోపిడీ చేపట్టిన మీ బి ఆర్ ఎస్ మంత్రి సీతక్క గురించి మాట్లాడుతున్నారా ములుగు నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కనిపించడం లేదా. ములుగు లోనే ఉంటున్నారా. అన్నారు ములుగు నియోజకవర్గంలో దళిత కాలనీ లో రోడ్ లు మంజూరై అభివృద్ధి పనులు జరిగితే జిర్ణించుకోలేకపోతేన్నావా దొర. అన్నారు గత బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏటూరునాగారం వరద లు వచ్చి మునిగితే స్వంత ఊరికి మీరు ఎం చేశారో ములుగు నియోజకవర్గ ప్రజలకు చెప్పాలే.అధికారంలో ఉండి ఏటూరునాగారం కు బస్సు డిపో ఎందుకు తెప్పించిలేదు మంత్రి సీతక్క పై తప్పుడు ఆరోపణలు చేస్తే కేసులు నమోదు చేస్తాం నోరు అదుపులో పెట్టుకో.ఏటూరునాగారం మండల కేంద్రానికి మీరు వచ్చినప్పుడు సెంట్రల్ లైటింగ్ ను చూస్తున్నారా.కొండాయి బ్రిడ్జి కి 16 కోట్లు నిధులు పెంచి టెండర్ ప్రక్రియ జరుగుతుంది మీకు తెలియదు నియోజకవర్గంలో ఉంటే కదా.కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో కోట్ల నిధులతో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుంటే సహించలేకపోతున్నారా దొర. ఏటూరునాగారం మండల ప్రజలకు మీరు ఏమి చేశారో చెప్పాలి.గ్రామ సభలు నిర్వహించడానికి, గ్రామాల్లో సర్పంచ్ లేరు అనేది తెలియదనుకుంటా.

### పదేండ్లలో కొండాయి బ్రిడ్జి ఎందుకు కట్టలేదు మీ ప్రభుత్వం...?

కొండాయి ప్రజల ప్రాణాల్లో వరదలో కలిసి పోతే మీరు ఎక్కడ అప్పుడు.! నీ ప్రశ్నించారు ఏటూరునాగారం నుండి రామన్నగూడెం వరకు మీరు ఎందుకు తెప్పించలేదు... ఒకసారి ఎంత అభివృద్ధి జరుతుందో వెళ్లి చూడగలరు.దళిత, బహుజన వర్గాలకు అభివృద్ధి జరుగుతుంటే దొర బుద్ధి పోల్చుకున్నారు ఏటూరునాగారం బస్సు డిపో, సెంట్రల్ లైటింగ్, మంగపేట బస్టాండ్, ములుగు బస్టాండ్, మల్లంపల్లి మండలం మంత్రి సీతక్క తో కృషి వల్ల ములుగు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది మీకు తెలియడం లేదా దొర కుటుంబంలో మీరు పుట్టిన అట్టాడుగు వర్గాల ఆశజ్యోతి మంత్రి సీతక్క గారిని అనే అర్హత మీకు లేదుఅన్నారు

## ఏడుపాయల వనదుర్గామాత దర్శనానికి పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి



సాక్ష్యం (పాపన్నపేట మార్చి 15 ) ఏడుపాయల వన దుర్గ మాత దర్శనానికి పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి విచ్చేయగా అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు ఆలయ ఈవో చంద్రశేఖర్,ఆలయ అర్చకులు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి వనదుర్గ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పథకాల పేర్లు కాదు ప్రజల బతుకులు మార్చండి పల్లా రాజేశ్వర్ రెడ్డి



సాక్ష్యం న్యూస్ జనగామ జిల్లా డిస్టిక్ బ్యూరో పథకాల పేర్లు మార్చడం కాదు ప్రజల బతుకులు మారాలని ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి శనివారం శాసనసభలో అన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ చిహ్నం నుండి కళాతోరణం చార్మినార్ తీయాలనీ చూస్తున్నారు. వరంగల్ వాళ్ళం ఆత్మగౌరవం కొరకు పోరాడుదాం. రాజ ముద్రలో నుండి కాకతీయ కళాతోరణం చార్మినార్ మార్చవద్దు మారిస్తే మళ్లీ మేము అధికారంలోకి రాగానే మేము తెచ్చుకుంటామని అన్నారు.

## ఇసుక దందా, దోపిడీ చేపట్టిన దొర

### మంత్రి సీతక్క గురించి మాట్లాడుతున్నారా



ములుగు ప్రతినిధి మార్చి 15 సాక్ష్యం న్యూస్: గతం 12 ఏళ్లుగాఇసుక దందా,దోపిడీ చేపట్టిన లక్ష్మ ణ్ బాబు దొర మంత్రి సీతక్క గురించి మాట్లాడుతున్నారా అంటూ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్ ఆయన తీర్పు ఆగ్ర హం వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో మాట్లాడాతూ ఏటూరునాగారం కు 6.5 కోట్ల తో బస్సు డిపో మంజూరైంది కళ్ళు లేని కాబోది.ములుగు నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కనిపించడం లేదా.ములుగు నియోజకవర్గంలో దళిత కాలనీ లో రోడ్ లు మంజూరై అభివృద్ధి పనులు జరిగితే జిర్ణించుకోలేకపోతేన్నావా దొర..చేపల మార్కెట్ రోడ్ అభివృద్ధి పనులు చూడటం లేదా.మంగపేట కు 10 కోట్లు, కన్నాయిగూడెం కు 15 కోట్ల రూపాయ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.ఏటూరునాగారం మండల కేంద్రానికి మీరు వచ్చినప్పుడు సెంట్రల్ లైటింగ్ ను చూస్తున్నారా..కొండాయి బ్రిడ్జి కి 16 కోట్లు నిధులు పెంచి టెండర్ ప్రక్రియ జరుగుతుంది.పదేండ్లలో కొండాయి బ్రిడ్జి ఎందుకు కట్టలేదు మీ ప్రభుత్వం...?కొండాయి ప్రజల ప్రాణాల్లో వరదలో కలిసి పోతే మీరు ఎక్కడ అప్పుడు...?ఏటూరునాగారం నుండి రామన్నగూడెం వరకు రోడ్ మీరు ఎందుకు తెప్పించలేదు... ఒకసారి ఎంత అభివృద్ధి జరుతుందో వెళ్లి చూడగలరు.దళిత, బహుజన వర్గాలకు అభివృద్ధి జరుగుతుంటే దొర బుద్ధి పోల్చుకున్నారు.ఏటూరునాగారం బస్సు డిపో, సెంట్రల్ లైటింగ్, మంగపేట బస్టాండ్, ములుగు బస్టాండ్, మల్లంపల్లి మండలం మంత్రి సీతక్క గారితో కృషి వల్ల ములుగు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది మీకు తెలియడం లేదా దొర కుటుంబంలో పుట్టిన మీరు,అట్టాడుగు వర్గాల ఆశజ్యోతి మంత్రి సీతక్కని అనే అర్హత మీకు లేదు.

# పదవి విరమణ పొందిన హోంగార్డ్ సాంబయ్య

**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం**

ములుగు ప్రతినిధి మార్చి 15 సాక్ష్యం న్యూస్

పోలీస్ డిపార్ట్మెంట్లో 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని శని వారం పదవీ విరమణ చేసిన హోంగార్డ్ సాంబయ్య కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ములుగు జిల్లా ఎస్పీ శాలువా కప్పి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి




ఐపీఎస్ మాట్లాడుతూ హోంగార్డు సాంబయ్య పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ విభాగంలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు " పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ స్వామి, పదవి విరమణ పొందిన సాంబయ్య కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ యువవికాసం పథకంను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

ములుగు ప్రతినిధి మార్చి 15 సాక్ష్యం న్యూస్

రాజీవ్ గాంధీ యువవికాసం పథకం ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలిని మంత్రి సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నవీన్ ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ యూత్



అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి విచ్చేసినారు. ఈ సందర్భంగా ఇస్సార్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువతకు మొదటి ప్రాధాన్యతనిస్తూ నిరుద్యోగ యువతకు 5 లక్షల మందికి 6000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం అమల్లోకి తీసుకోరానున్నది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఐదు లక్షల మందికి వర్తింపు. ఒక్కొక్కరికి మూడు లక్షల ఆర్థిక సహాయం చేసి తెలంగాణా రాష్ట్రంలోని కుటుంబాలను అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా తీసుకుంది. మార్చి 15 నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించనుంది. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు అప్లికేషను పరిశీలన, జూన్ రెండో మంజూరు పత్రాలు నిరుద్యోగ యువతకు అందజేయనున్నారు. కావున ములుగు నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఉన్న యువత సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ,జిల్లా, మండల, గ్రామ యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

ములుగు ప్రతినిధి మార్చి 15 సాక్ష్యం న్యూస్

మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలినీ



కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలినీ జ పైడాకుల అశోక్ శనివారం ఒక్క ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ సభాపతి గడ్డం ప్రసాద్ ని కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను, సభా మర్యాద పాటించకుండా ప్రవర్తించిన తీరుని విమర్శిస్తూ వెంటనే సభాపతి కి బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అన్నారు
కావున ములుగు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# కాన్షీరాం ఆలోచన విధానం తోనే బహుజన రాజ్యాధికారం సాధ్యం

రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు

ములుగు ప్రతినిధి
మార్చి 15సాక్ష్యం న్యూస్

మాన్షిరామ్ కాన్షీరాం ఆలోచన విధానం తోనే బహుజన రాజ్యాధికారం సాధ్యంని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజుఅన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షీరామ్ 91వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక ములుగు జిల్లా రిటైర్డ్ భవన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు పాల్గొనీ మాట్లాడుతూ కాన్షీరామ్ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, గొప్ప సామాజిక సంస్కర్త, దార్శనికుడు,మరియు రాజకీయ వ్యూహకర్త. భారతదేశంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడి,నవభారత రాజకీయ ముఖచిత్రాన్ని మారుస్తూ బహుజనుల కోసం కొత్త బాటను వేశారు.
శతాబ్దాలుగా,కులాన్ని ఆధిపత్య వర్గాలు అణచివేత సాధనంగా ఉపయోగించారు. మనువాద వ్యవస్థ ఎల్లపుడు దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన కులాలను రాజకీయంగా, ఆర్థికంగా బానిసలుగా ఉంచేందుకు పనిచేసింది. కానీ మాన్యవర్ కాన్షీరాం మాత్రం ఫూలే-అంబేద్కర్ మార్గాన్ని అనుసరిస్తూ, అదే కుల వ్యవస్థను ఓ ఆయుధంగా మార్చి, బహుజనుల ఐక్యత ద్వారా మనువాదాన్ని ఎదుర్కొన్నారు. కౌలాలంపూర్, సింగపూర్ లో జరిగిన ప్రపంచ వెనుకబడిన తరగతుల కాన్ఫరెన్సులో కాన్షిరాం మాట్లాడుతూ కులం అనేది ఒక కత్తి లాంటిది. ఇప్పటివరకు అది ఆదిపత్య వర్గాలకు ఆధిపత్యాన్ని బలపరచే ఆయుధంగా ఉపయోగించబడింది కానీ నేను దానికి రెండో వైపు పదును పెట్టాను. ఇకపై, అదే కత్తి ఆధిపత్య కుల లబ్ధిదారులకు కూడా ఇబ్బంది కలిగించగలదు అన్నారు కులాలను సమీకరించి కులరహిత బహుజన సమాజాన్ని తయారు చేశారు. అగ్రవర్ణ పార్టీలు మాత్రమే రాజకీయాలను నియంత్రించాలనే అపోహను ఆయన




విచ్ఛిన్నం చేశారు. జిస్కీ జిత్ని సంఖ్యా భారీ, ఉస్కీ ఉత్ని హిస్సేదారి అన్న ఆయన సిద్ధాంతం ప్రకారం, ప్రజాస్వామ్యంలో జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం ఉండాలని నొక్కి చెప్పారు. 85% ఉన్న బహుజనులు ఓటర్లు మాత్రమే కాకుండా నాయకులుగా ఎదగాలని, పాలనలో భాగస్వామ్యం పెరగాలని ఆయన ప్రయత్నించారు అని అన్నారు. డీఎస్పీ నెగరికంటి సురేష్ ఆధ్వర్యంలో వేరు వేరు గా కాన్షిరామ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీములుగు జిల్లా ఇన్చార్జి లు మైస సతీష్, పసులాది ముకేష్,జిల్లా ఉపాధ్యక్షుడు కలువల నరేష్,అసెంబ్లీ అధ్యక్షుడు కొగిల అజయ్ కుమార్,,అసెంబ్లీ నాయకులు అశోక్ యాదవ్,బుర్రి దేవేందర్,గడ్డం ప్రవీణ్,విష్ణు, ప్రకాష్ రాకేష్.తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా, గంజాయి నిర్మూలన పై కఠిన చర్యలు

ములుగు ప్రతినిధి
మార్చి 15 సాక్ష్యం న్యూస్

ములుగు జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి, ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు ఏటూరునాగారం సబ్-డివిజన్ లో పశువుల అక్రమ రవాణాకు గంజాయి నిర్మూలన కి అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. అన్ని ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు. 2024 సంవత్సరములో అక్రమంగా పశువులను తరలిస్తున్న వారిపై ఏటూరునాగారం సబ్-డివిజన్ లో 10 కేసులు నమోదు చేసి 162 పశువులను సంరక్షించి గోశాలలకు తరలించడం జరిగింది. ఇట్టి 10 కేసులలో 42 మంది నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది. కాగా ఈ సంవత్సరం అనగా 2025 లో జనవరి 1 నుండి నేటి వరకు అక్రమంగా పశు వులను తరలిస్తున్న వారి 10 కేసులు నమోదు చేసి అట్టి 10 కేసులలో 26 మంది నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది. ఇట్టి 10 కేసులో 169 పశు వులను సంరక్షించి గోశాలలకు తరలించడం జరిగింది. గంజాయి వంటి మత్తు పదార్థాలకు సంబంధించి ఏటూరునాగారం సబ్-డివిజన్ లో 2024 సంవత్సరంలో మొత్తం 10 కేసులు నమోదు చేసి 13,74,825 విలువ కలిగిన 48.05 కేజీ ల గంజాయిని స్వాదినం చేసుకోవడం జరిగింది, ఇట్టి 10 కేసులలో మొత్తం 38 మంది నేరస్తులు పాల్గొనగా 37 మంది నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలియజేశారు. 2025 సంవత్సరం జనవరి నుండి నేటి వరకు 01 కేసు నమోదు చేసి 63,000 విలువ కలిగిన 2.547 కేజీ ల గంజాయిని స్వాదినం చేసుకోవడం జరిగిందని, ఇట్టి 01 కేసులో మొత్తం (04) నలుగురు నేరస్తులు పాల్గొనగా వారిలో (03) ముగ్గురు నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలియజేశారు. గంజాయి రహిత సమాజం



కోసం ఏటూరునాగారం సబ్ - డివిజన్ పోలీస్ అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. హై స్కూల్ స్థాయి నుండి డిగ్రీ కాలేజీ స్థాయి వరకు ఏటూరునాగారం సబ్-డివిజన్ లో అన్ని గ్రామాల వారీగా గంజాయి నిర్మూలన కోసం "యాంటీ డ్రగ్ వారియర్స్" పేరుతో ప్రత్యక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది, వాటిని నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుంది.ఏటూరునాగారం సబ్-డివిజన్ లో ఎఎస్పీ స్థాయి నుండి ఎస్ఐ స్థాయి వరకు అందరూ పోలీస్ అధికారులు ప్రభుత్వ, ప్రవేటు హైస్కూల్, ఇంటర్, డిగ్రీ కాలేజీలలో ఉన్న అధ్యాపకుల సహాయంతో అక్కడికి నేరుగా వెళ్లి గంజాయి నిర్మూలన పై విద్యార్థిని, విద్యార్థులలో అనేక అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాము. గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహనా కోసము సబ్- డివిజన్ జిల్లా స్థాయిలో యువత కి వాలీబాల్ టోర్నమెంట్ కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సుమారు రెండు వేల మంది యువ క్రీడాకారులు పాల్గొన్నారు.ఏటూరునాగారం సబ్-డివిజన్ పరిధిలో గంజాయి కేసులో ఉన్నటువంటి పాత నేరస్థులపై సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయడం జరిగింది, నిరంతరం వారిపై నిఘా పెంచడం జరుగుతుంది. ఏటూరునాగారం సబ్-డివిజన్ లో యాంటీ నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందాలతో అన్ని అనుమానిత ప్రదేశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం నిత్యం తనిఖీలు చేయడం జరుగుతుందిని తెలిపారు. ఇటువంటి అనేక కార్యక్రమాలను నిర్వహించి గంజాయి నిర్మూలన కోసం ములుగు పోలీసు ఎనలేని కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు హాని కలిగించే గంజాయి వంటి మాదకద్రవ్యాల రవాణా గురించి ఎవరి వద్ద అయినా ఖచ్చితమైన సమాచారం ఉంటే పోలీస్ శాఖకు వెంటనే డయాల్ 100కి గాని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి గాని కాల్ చేసి సమాచారం తెలియజేయాలనీ ప్రజలను కోరుకుంటూ, అలాంటి నేరస్థులపై పోలీసులు తప్పకుండ కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరుగుతుంది. ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం సమర్థవంతంగా పనిచేస్తున్న పోలీస్ అధికారులను ములుగు ఎస్పీ డా.శబరీష్.పి, ఐపీఎస్ అభినందించడం జరిగింది.

# రాచకట్ల గమన్‌కు అభినందనల వెల్లువ

హనుమకొండ, మార్చి 15 సాక్ష్యం న్యూస్

హనుమకొండలోని స్నేహానగర్ కు చెందిన రాచకట్ల గమన్ గంగపుత్ర ఇటీవలే విడుదలైన గ్రూప్ 2 రాత పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర



స్థాయిలో 51వ ర్యాంకు మరియు బి సి ఏ జోన్ 3లో మొదటి ర్యాంక్ పొందిన సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర రాచకట్ల గమన్ గంగపుత్రను వారి స్వగృహములో కలిసి పుష్పగుచ్ఛము అందచేసి అభినందనలు తెలిపారు అనంతరము తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచు రానున్న రోజులలో రాచకట్ల గమన్ గంగపుత్ర సివిల్స్ లక్ష్యముగా సాధన చేస్తూ ఐ ఏ స్ సాధించి గంగపుత్ర యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలవాలని అభిలాషించారు

## జస్టిస్ అమర్నాథ్ గౌడ్ పిలుపుమేరకు హాజరైన తెలంగాణ న్యాయవాదులు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లా సదాశివపేట హైదరాబాద్ గచ్చిబౌలి బ్రహ్మకుమారిస్ వారి ఆధ్వర్యంలో ఇవాల్యుయేటింగ్ లీగల్ అండ్ పర్సనల్ సక్సెస్ కార్యక్రమానికి హాజరైన త్రిపుర జస్టిస్ అమర్నాథ్ గౌడ్ మరియు జస్టిస్ ఈశ్వరయ్య



పిలుపుమేరకు సకాలంలో తెలంగాణ న్యాయవాదులు హాజరై వివిధ అంశాల పైన సత్సంగంలో పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఇట్టి తరుణంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ప్రజాస్వామ్యాన్ని దృష్టిలో ఉంచుకొని న్యాయవాద వ్యవస్థ గురించి న్యాయవాదుల ప్రాముఖ్యత మరియు నేటి సమాజంలో న్యాయవాదుల పాత్ర గురించి ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని విశ్లేషణాత్మకంగా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ సంతోష్ కుమార్ గౌడ్, సంపత్ కుమార్ గౌడ్ అడ్వకేట్, జగదీశ్వర్ గౌడ్ అడ్వకేట్, కృష్ణ అడ్వకేట్, వై భగవంతరావు అడ్వకేట్ పాల్గొన్నారు.

## వీఆర్వో కృష్ణయ్యకు ఘన నివాళి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 15 సాక్ష్యం న్యూస్:

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామానికి చెందిన సుంకు కృష్ణయ్య మహబూబాబాద్ లో వీఆర్వో గా విధులు నిర్వహిస్తుండగా అనుకోకుండా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండగా ఖమ్మం నుండి హైదరాబాద్ కు తరలించగా శుక్రవారం ఉదయం ఆయన అకాల మరణం చెందారు . అయినా స్వగృహంలోని గుండెపుడి గ్రామంలో ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన పూర్వ విఆర్వోల జిల్లా అధ్యక్షులు షేక్ యాకూబ్ అదేవిధంగా ఆర్ ఐ కృష్ణ ప్రసాద్ కొత్తగూడెం ఎమ్మార్వో తదితరులు కలిసి వచ్చి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను మరియు వ్యవసాయ కూలీలను ఎక్కించుకోకూడదు**

**ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్**

ములుగు ప్రతినిధి మార్చి 11సాక్ష్యం న్యూస్

పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను మరియు వ్యవసాయ




కూలీలను ఎక్కించుకోకూడదుని ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడ్స్ ట్రాలీ. ఆటోలు .డీసీఎం. వాహనాలలో ప్రయాణికులను మరియు వ్యవసాయ కూలీలను ఎక్కించుకొని అధిక లోడుతో వాహనాలు అతివేగంగా ప్రయాణించడం ద్వారా వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని అన్నారు. వాహన యజమానులు డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిమితికి మించి వాహనాలలో వ్యవసాయ కూలీలను ఎక్కించుకొని జాతీయ ప్రధాన రహదారి163 పై అతి వేగంగా వాహనాలు నడపడంతో గతంలో ప్రమాదాలు జరిగి కూలీలు మృతి చెందిన సంఘటనలు చోటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు మరల చోటు చేసుకోకుండా ఉండడం కోసం వాహన యజమానులు డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మద్యం సేవించి డ్రైవర్లు




వాహనాలు నడపకూడదన్నారు. అతివేగంగా డ్రైవింగ్ చేయకూడదని. వాహనాలు ఓవర్టేక్ చేయకూడదన్నారు. నిర్లక్ష్యం మూలంగా నిండు ప్రాణాలను బలి తీసుకోవద్దని హెచ్చరించారు. నిత్యం ప్రతి రోజు వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందని వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులు మరియు వ్యవసాయ కూలీలను ఎక్కించుకొని ప్రయాణిస్తున్నట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

# వెయ్యి డప్పులతో ఖేడ్‌ను దిగ్బంధం చేస్తాం

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కన్వీనర్ అలిగే జీవన్

నారాయణఖేడ్ నియోజకవర్గం,
మార్చి 15(సాక్ష్యం న్యూస్ ):

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మాదిగలకు ఇవ్వాలని, లేనిపక్షంలో నారాయణఖేడ్ నియోజకవర్గం ను వెయ్యి డప్పు లతో దిగ్బంధం చేస్తామని నియోజకవర్గ ఎమ్మార్పిఎస్ కన్వీనర్ అలిగే జీవన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా అయన తహసీల్దార్ గ్రౌండ్స్ లో ఐదవ రోజు నిరసన దీక్షలో మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించకుంటే గ్రామాలలో చైతన్య సదస్సులు నిర్వహించి, వెయ్యి డప్పులతో ఖేడ్ ను దిగ్బ%శీ%దం చేస్తామని, మాదిగలను విస్మరించిన పార్టీలు మనుగడ సాగించాలేవని, రానున్న పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాగల్ గిద్ద మండల కన్వీనర్ ప్రకాష్,ఆకుల లింగాపూర్ మాజీ ఎంపిటిసి రాములు, మనూర్ మండల ఉపాధ్యక్షులు కిష్టయ్య, వికలాంగుల పోరాట సమితి అధ్యక్షులు పీరయ్య, రాజు, నవీన్ పాల్గొన్నారు.



## బహుజన కులాల రాజ్యాధికార సాధకుడు కాన్షీరాం

### శనిగరపు రాజు బీఎస్పీ రాష్ట్రకార్యదర్శి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : హనుమకొండ జిల్లా పరకాల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరాం 91వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని పోచమ్మ గుడి నుండి బస్టాండ్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద కాన్షీరాం చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పరకాల నియోజకవర్గ అధ్యక్షులు కాకి శరత్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు హాజరై మాట్లాడుతూ భారతదేశంలో అట్టడుగు వర్గాలకు బహుజన



కులాలకు రాజ్యాధికారం రుచి చూపించి బహుజన కులాలు రాజ్యాధికారాన్ని సాధించుకోగలమని నిరూపించి బహుజన కులాలకు ఆత్మగౌరవాన్ని ఆత్మస్థైర్యాన్ని నింపిన గొప్ప రాజనీతిజ్ఞుడు కాన్షీరాం అన్నారు. భారతదేశ రాజకీయాలను ఒక కుదుపు కుదిపి బహుజన కులాల వైపు అగ్రకులాలు చూసే స్థాయికి తీసుకెళ్లిన రాజకీయ దురంధరుడు కాన్షీరాం, బహుజన కులాలకు రాజ్యాధికారాన్ని సాధించి అగ్రవర్ణ పార్టీల కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్ లో బహుజన రాజ్యాన్ని నిర్మించి మనువాద నాయకుల గుండెల్లో నిద్రపోయిన బహుజన కులాల రాజ్యాధికార సాధకుడు కాన్షీరాం అని శనిగరపు రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల వినయ్ అంబేడ్కర్ నియోజకవర్గ ఇన్చార్జ్ అమ్మ సాంబయ్య కర్రె రమేష్ ముత్యాల నరేందర్ పసుల బిక్షపతి దుర్గాప్రసాద్ మేకల విష్ణు పసుల రాజు నాగుల పవన్ కళ్యాణ్ మడికొండ రవళి శనిగరపు అనిల్ మారపెల్లి హరీష్ రాహుల్ మనోజ్ ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తిదాం

### డాక్టర్ గుగులోతు రవి

తెలంగాణ ప్రభుత్వం జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమం లో భాగంగా కుష్ఠు వ్యాధిగ్రాస్తుల గుర్తింపు ఉద్యమం ఈ నెల మార్చి 16 వ తారీకు నుండి మార్చి 31 వరకు ప్రతి ఆశ ఏ ఎన్ ఎం ఎస్ ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ప్రతి రోజు రెండు వరాలు లెప్రసీ లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలని డాక్టర్ రవి ఆశాలకు, ఏ ఎన్ ఎం ఎస్ శిక్షణ



కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఈ రోజు నిర్వహించడం జరిగింది. డాక్టర్ రవి మాట్లాడుతూ కుష్ఠు వ్యాధి మైక్రో బాక్టీరియం లెప్రే అనే బాక్టీరియా వలన వచ్చే అతి సామాన్యమైన వ్యాధి.కుష్ఠు వ్యాధి ముఖ్యంగా చర్మానికి, నరాలకు సోకుతుంది. కుష్ఠు వ్యాధి మచ్చలు సహజ చర్మపు రంగు కంటే తక్కువ లేదా ఎరుపు లేదా రాగి రంగు కలిగి ఉంటాయి.మచ్చలపై స్పర్శ ఉండదు. నొప్పి ఉండదు. దేహంలో ఏ ప్రదేశంలోనైనా రావచ్చును. కుష్ఠు వ్యాధి చాలా నెమ్మదిగా పెరిగి, వ్యాధి లక్షణాలు బహిర్గతం కావటానికి సగటున 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వరకు పడుతుంది. కుష్ఠు వ్యాధి ఎవరికైనా రావచ్చును. దీనికి వయస్సు లింగ బేధం లేదు. కుష్ఠు వ్యాధి వంశ పారంపర్యం కాదు, శాపం –పాపం అంతకన్నా కాదు. కుష్ఠు వ్యాధి యం. డి. టి. ( బహుళ ఔషధ చికిత్స )తొ 6 నెలల నుండి 12 నెలల్లో పూర్తిగా నయం అవుతుందని వివరించడం జరిగింది.ప్రారంభదశలో గుర్తించి యం డి టి చికిత్స ఇచ్చినచో కుష్ఠు వ్యాధి అంగవైకల్యానికి దారితీయదు. కుష్ఠు వ్యాధి చికిత్స అన్ని ఆరోగ్య కేంద్రములలో ఉచితముగా లభించును. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి,సూపెర్వైసోర్ కృష్ణ, సుదర్శన్, లక్ష్మికుమారి, పద్మ ,పల్లె దవాఖాన సిబ్బంది, ఏ ఎన్ ఎం ఎస్ ఆశాలు పాల్గొన్నారు.

## నీరుడి బిక్షపతి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పిఎసిఎస్ చైర్మన్!

### చింతల వెంకట్ రామ్ రెడ్డి!!

సాక్ష్యం న్యూస్,శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని పోతుల బొగుడ గ్రామానికి చెందిన నిరుడి బిక్షపతి నిన్న సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రజా నాయకులు శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్ రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదగా 5,000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించడం



జరిగింది. ఇట్టి కార్యక్రమంలో షేర్వయ విశ్వనాథం గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్ బిక్షపతి, దప్పు నర్సింలు ,బాలరాజు ,ఆగమయ్య, చాపల దుర్గయ్య ,మంద దశరథ, మంద నర్సింలు, కుష%శీ% ,నిరుడి కిష్టయ్య ,పందుల వెంకటేశం ,బాల నరసింహులు ,కుమ్మరి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్ చేయడం అన్యాయం

## సీతక్క ములుగు నియోజకవర్గం లో సమస్యల తీష్ట

## బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు

ములుగు ప్రతినిధి మార్చి 15 సాక్ష్యం న్యూస్: ములుగు జిల్లా ఏటూరునాగారం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక విలేఖర్లతో సమావేశం నిర్వహించారు. స్వంత నియోజక వర్గంలో సమస్యల పరిష్కారానికి చొరవ చుపెట్టడం లేదని మంత్రి సీతక్క పై బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమరి లక్ష్మినర్సింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సస్పెండ్ పై తీవ్రంగా ఖండించారు.హేయమైన చర్యకు నిరసన తెలిపే స్వేచ్చను కూడా కోల్పోయమన్నారు.పోలీసులతో అడ్డుకుని నిరంకుశ పాలన చేస్తుంది కాంగ్రేస్ ప్రభుత్వం.అన్నారు.ములుగు నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న సీతక్క ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు.పనులను ఆంధ్ర కాంట్రాక్టర్లకు అప్పగించటంతో నాణ్యత. కొరవడింది అన్నారు.గోదావరి నది పరివాహక ప్రాంతంలో సారవంతమైన భూములు ప్రతీ యేట వరద ముంపునకు గురై రైతులు నష్టపోతున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం 133 కోట్లతో కరకట్ట పనులు చేపట్టారు.ఆ పనులను ప్రారంభించినట్లే



చేసి నిలిపి వేశారు. అన్నారు గత ప్రభుత్వం ఇచ్చిన రైతు బంధును పూర్తి స్థాయిలో అమలు చేసి రైతులను ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు.మంగపేట మండలం కమలాపురం బిల్ట్ కార్మాగారం ప్రారంభం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసింది.కార్మాగారం ప్రారంభమయ్యేలా చేసి కార్మికులకు న్యాయం చేయాలన్నారు.దొడ్ల వద్ద జంపన్నవాగు పై బ్రిడ్జీ నిర్మాణం నిలిచిపోయి గిరిజన ప్రాంతాలైన కొండాయి, మల్యాల, ఐలాపూర్ గ్రామాల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా బ్రిడ్జి పనులు మొదలు పెట్టలేదు.కన్నీళ్ళను కార్చడం కాదు బాధితుల కన్నీళ్లు తుడవాలని ఎద్దేవా చేశారు.గోదావరి తీర ప్రాంత రైతుల ప్రధాన పంట మిర్చి గిట్టుబాటు ధర లేక మిర్చీ రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.మద్దతు ధర క్వింటాకు 25 వేలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఆరు హామీలతో గద్దనెక్కిన కాంగ్రేస్ ప్రభుత్వంకు స్థానిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెబుతారన్నారు.ఇక నుండి ప్రజా సమస్యలపై నిత్యం నిరసనల ద్వారా పోరాడుతామని బిఅర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబుఅన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి.మాజీ గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద నాయక్ ఏటూరు నాగారం మండల పార్టీ అధ్యక్షులు,గడదాసు సునీల్ కుమార్ ,కాకులమర్రి ప్రతి రావు , ఏటూర్ నాగారం గ్రామ కమిటీ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా గారు ,మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ , తాటి కృష్ణ ,తాడూరి రఘు, కన్నాయిగూడెం మండల పార్టీ అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య,మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి,కుమ్మరి చంద్రబాబు,గండే పెల్లి నర్సయ్య జాడి. బోజారావు,కాళ్ల రామకృష్ణ, మాదరి రామయ్య,దొడ్డ కృష్ణ, కావిరి చిన్నికృష్ణ మాదరి రాంబాబు,కొండ గొర్ల తిరుపతి,బట్టు రమేష్,రాజు యాదవ్,దడిగల లక్ష్మణ్,చిప్ప నాగరాజు,లొట్ట పెట్టాల రాజేష్,ఎక్కడి కోటయ్య,రామన్నగూడెం గ్రామకమిటీ అధ్యక్షులు ఇట్టం నాగరాజు,వావిలాల ముత్తయ్య,మంద పెల్లి చంద్రం,మందపల్లి సాగర్, తదితరులు పాల్గొనడం జరిగింది

## జనగామ జిల్లాలో ఎండిన పంటలకి ఎకరానికి 50,000 నష్టపరిహారం ఇవ్వాలి

సాక్ష్యం న్యూస్ జనగామ జిల్లా బ్యూరో
జనగామ జిల్లాలో ఎండిన వరి మరియు ఇతర పంటలకు నష్టపరిహారం ఎకరాకు







50 వేల రూపాయల చొప్పున ఇచ్చి రైతాంగాన్ని ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని 16న ఘన్పూర్ కు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్పందించి రైతులకు భరోసా ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కోరారు. శనివారం రోజున జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ వద్ద సిపిఎం జిల్లా కమిటీ నిర్వహించిన రాస్తారోకోలో పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలాలు తగ్గడంతో రైతుల పంటలు దారుణంగా ఎండిపోయినాయని అన్నారు. యాసంగిలో నీటి వనరులు ఆధారంగానే రైతులు తక్కువ ఎకరాల్లో పంటలు వేయడం జరిగింది. వేసిన కొద్దిపాటి పంటలు కూడా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చెరువులు కుంటలు నింపకపోవడంతో రైతుల పంటలు ఎండిపోయినాయని అన్నారు. వర్షాకాలంలో అంతంత మాత్రంగానే రైతులు పంటలు పండించడం జరిగిందన్నారు.

యాసంగిలోనైనా పంట పండుతుందని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది రైతులందరికీ బ్యాంకు రుణాలు మాఫీ కాకపోవడం బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం రైతు భరోసా మొత్తం రైతులకు బ్యాంకు ఖాతాలో జమ కాకపోవడం పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికార యంత్రాంగం నీటిపారుదల శాఖ అధికారులు జనవరి ఫిబ్రవరి మాసాల్లో దేవాదుల కాలువల ద్వారా రిజర్వాయర్లు చెరువులు కుంటలలో నీళ్లను నింపితే ఇలాంటి దారుణ పరిస్థితిలో ఉండేవి కావని అధికారుల పాలకుల నిర్లక్ష్యమే జిల్లాలో రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయని వివరించారు. కావున ప్రభుత్వం స్పందించి జిల్లాలో పూర్తిస్థాయిలో ఎండిన పంటలను ఎనమరేషన్ చేయించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు %జు% అహల్య బొట్ల శేఖర్ బూడిద గోపి ఎండి అజారుద్దీన్ నాయకులు బాల్నే వెంకటమల్లయ్య కుర్ర ఉప్పలయ్య దారావత్ మహేందర్ అజ్మీర సురేష్ నాయక్ కన్నెబోయిన బాలరాజ్ మంగ బీరయ్య బొట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ మణిరత్నం బండ సౌందర్య మల్లేష్ రాజా సుధాకర్ కర్రే రాములు కర్రే సత్తయ్య కిష్టయ్య ఓర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశ రాజకీయాలను మలుపు తిప్పిన ఫూలే అంబేద్కర్ వారసుడు కాన్శిరాం - జినక సువార్త కృష్ణ మూర్తి

**బి సి ల రిజర్వేషన్ కాన్షీరాం గారి బహుజన ఉద్యమ ఫలితమే - జినక కృష్ణ మూర్తి**

**కాన్షీరామ్ పని విధానం లో మండలము లో బూతు సెక్టార్ కమిటీ లను త్వరిత గతిన పూర్తి చేద్దాము - గుగులోత్ మోహన్ నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 15 సాక్ష్యం న్యూస్
డోర్నకల్ నియోజక వర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్ ఆధ్వర్యంలో మరిపెడ మండల సెక్రటరీ గుగులోత్ మోహన్ అధ్యక్షతన బాంసేఫ్, డి ఎస్ 4 , బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాత మాన్యవర్ కాన్శిరం జయంతి రోజున పూల మాలలు వేసిన బహుజన్ సమాజ్ పార్టీ శ్రేణులు. ఈ కార్య క్రమానిక్ ముఖ్య అతిథిగా నియోజక వర్గ మహిళ కన్వీనర్ జినక సువార్త కృష్ణ మూర్తి , విశిష్ట అతిథి గా మండల అధ్యక్షులు జినక కృష్ణ మూర్తి హాజరు అయ్యారు. బహుజన్ సమాజ్ పార్టీ నియోజక వర్గ మహిళ కన్వీనర్ జినక సువార్త కృష్ణ మూర్తి మాట్లాడుతూ భారత దేశం లో ఉన్న బీసీ ల రిజర్వేషన్ల కోసం ఆ రోజు అంబేద్కర్ కమిషన్ కోసం పట్టు పడితే కాకా కాలేర్కార్ కమిషన్ ను వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ల కు రిజర్వేషన్ లు ఇవ్వకుండా ఉన్న సమయం లో బీసీ లకు రిజర్వేషన్ లు ఇస్తాము అని ప్రభుత్వము లో వచ్చిన జనతా ప్రభుత్వం ను



ఒత్తిడి చేయగా వారుకూడా కాకా కలేర్కర్ కమిషన్ రిపోర్ట్ పాతది అని బి పి మండల్ కమిషన్ ను వేసి తప్పుకున్నది.ఆ తరువాత కూడా బీసీ కమిషన్ సిఫార్సు లు ఇచ్చిన కూడా కాలయాపన చేసి 1994 లో అది కూడా రిజర్వేషన్ ల మీద 50% సీలింగ్ పెట్టీ స్వతంత్ర భారత దేశం బీసీ లకు రిజర్వేషన్ 45 సంవత్సరాల తరువాత ఈ మనువాద పార్టీ లు వారి వారసులు ఇవ్వడం జరిగింది ఈ మొత్తం ప్రక్రియలో తన జీవితాంతం ఉద్యమము చేసింది కన్షీరాం మాత్రమే అని జీనక కృష్ణ మూర్తి తెలిపారు. విశిష్ట అతిథి గా బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు జినక కృష్ణ మూర్తి హాజరు అయ్యి మాట్లాడుతూ బీసీ ల రిజర్వేషన్ల కోసం దేశ వ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు, ఎన్నో సెమినార్ లు చేసి బీసీ ల రిజర్వేషన్ లు సాధించి పెట్టినది మాన్య వార్ కాన్షీరం అని వారి ఉద్యమ ఫలితమే బీసీ ల రిజర్వేషన్ అని తెలిపారు. భారత దేశం లో ఎంఎల్ఏ లు గా యంపీ లు గా బీసీ లకు ఎవరు బి ఫారం ఇవ్వని నిస్సహాయ స్థితి లో బీసీ లకు బి ఫారం లు ఇచ్చి భారత దేశ లో రాజ్యాధికారం లో భాగస్వామ్యం చేయడం కోసం మాత్రమే బహుజన్ సమాజ పార్టీ నీ కాన్షీరం ఏర్పాటు చేసారు అని కృష్ణ మూర్తి గుర్తు చేశారు, అలాగే మొహర్ నాయక్ మాట్లాడుతూ ఈ రోజు దేశం లో బీసీ లకు శత్రువులు ఎవరో మిత్రులు ఎవరో తెలుసుకోలేని మొద్దు నిద్రలో బీసీ లు ఉన్నారు అని తెలిపారు, త్వరలో మండలం లో రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ తో శిక్షణ తరగతులు జరుపుతము అని అందుకోసం మండలం లో.ఉన్న ప్రతి పంచాయతీ నుండి బహుజన సమాజ పార్టీ కోసం పని చేయగల సమర్థులకు మండల అధ్యక్షులు జినక కృష్ణ మూర్తి ఆధ్వర్యం లో పార్టీ లో బాధ్యతలు ఇస్తాము అని మీరు ఈ పార్టీ లో ఉన్న మీరు మాత్రమే బాగుపడతారు కానీ మన యొక్క పిల్లల భవిష్యత్ ను నాశనం చేసిన వారు ఐతారు కావున అతి త్వరగా మన ఇంటి పార్టీ లోకి రావాలని దాని కోసం మహనీయుల మార్గం లో కన్షిరం పని విధానం లో పని చేస్తాము అని తెలిపారు. అలాగే మండల ఇ సి సభ్యులు రామ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో మన సత్తా చాటాలి అని అందరూ సిద్ధముగా ఉండాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో మండల సీనియర్ బహుజన్ నాయకులు గుగులోత్ దేవేందర్ , జినక ఉపేందర్ కత్తుల శ్రీను . కార్తీక్ . శ్రీకాంత్ , మహిళ నాయకులు పాల్గొన్నారు

## వికసిత భారత్ యువత లక్ష్యం కావాలి

సాక్ష్యం న్యూస్ . సదాశివపేట
సంగారెడ్డి జిల్లా సదాశివపేట వికసిత భారత్ యువత లక్ష్యం కావాలి కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు



క్రీడల శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో 29 సంవత్సరాల లోపు ఉన్న యువత ఎవరైనా పాల్గొనవచ్చునని తారా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. మై భారత్ పోర్టల్ లో 29 సంవత్సరాల లోపు ఉన్న యువత ఒక నిమిషము వీడియోను వికసిత భారత్ అంశముపై చేసి అప్లోడ్ చేస్తే వారికి జిల్లా యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందని, దీనికి చివరి తేదీ 16 మార్చ్ 2025 అని తెలిపినారు. జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్ నోడల్ జిల్లా మెదకని, అందులోకి సంగారెడ్డి ,కామారెడ్డి జిల్లాలు వస్తాయని, ఈ జిల్లాలకు సంబంధించిన యువత ఒక నిమిషం నిడివి గల వీడియోను వికసిద్భారత్ పై తయారుచేసి మైభారత్ పోర్టల్లో అప్లోడ్ చేయాలని, అందులో ఎంపిక కాబడిన అభ్యర్థులు మెదక్ లో జరిగే జిల్లాస్థాయి యూత్ పార్లమెంటులో పాల్గొంటారని, జిల్లాస్థాయిలో గెలుపొందిన అభ్యర్థులు, రాష్ట్రస్థాయిలో రాష్ట్రస్థాయిలో గెలుపొందిన అభ్యర్థులు ఢిల్లీలో జరిగే యూత్ పార్లమెంట్ లో పాల్గొనడానికి అవకాశం ఉంటుందని, ఇటువంటి అవకాశాన్ని యువత ఉపయోగించుకోవాలని తెలిపినారు. దీనికి 29 సంవత్సరాల లోపు ఉన్న యువత ఎవరైనా అర్హులని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ జ్యోష్ణ, డాక్టర్ సుమతీదేవి తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కోసం పోరాడుతామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఉద్ఘాటించారు. శనివారం హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో హనుమకొండ, వరంగల్ జిల్లాల టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. హనుమకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విరాహత్ అలీ మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ల విషయములో కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. డెస్క్ జర్నలిస్టులతో సహా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ అందే విధంగా టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని అన్నారు. నేడు అక్రిడిటేషన్ లు అంగట్లో సరుకుగా మారాయని, గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారముగా అక్రిడిటేషన్ నిబంధనలు పెట్టి చిన్న పత్రికలను ఏబీసీడీలుగా వర్గీకరించారని, బాషా ప్రాతిపదిక నిబంధనతో ఉర్దూ పత్రికలకు అన్యాయం చేస్తే కోర్టుకు వెళ్లి ఆ నిబంధనలను తొలగించామని అన్నారు. అలాగే జర్నలిస్టులకు ఆరోగ్య పథకం కావాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని టీయూడబ్ల్యూజే పోరాడుతున్న దని, ఇటీవలే ఆర్థిక శాఖ, ఆరోగ్య శాఖ మంత్రులను కలిసి విన్నవించడం జరిగిందని, ప్రభుత్వ ఉద్యోగులతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా జేహెచ్ఎస్ ప్రారంభించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. ఇప్పటికే ప్రెస్ అకాడమీ ద్వారా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు లక్ష రూపాయలతో పాటు జర్నలిస్టు భార్యకు ఐదేళ్ల పాటు నెలకు రూ. 3వేల పెన్షన్ అందించడం జరుగుతున్నదని, జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం టీయూడబ్ల్యూజే కృషి చేస్తూనే వాటి కుటుంబాలను ఆదుకునేందుకు టీయూడబ్ల్యూజే కృషి చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడే సంఘం టీయూడబ్ల్యూజే మాత్రమే నని, ఏ ప్రభుత్వానికి భజన చేయలేదు కనుకనే డెబ్భై ఏండ్లు గా టీయూడబ్ల్యూజే ను పటిష్ఠం చేయాలని సూచించారు. హైదరాబాద్ తరువాత వరంగల్, హనుమకొండ జిల్లా కేంద్రాలు



(ఐజేయూ) రాష్ట్రంలో మొనగాడు సంఘంగా జర్నలిస్టుల గుండెల్లో నిలిందని అన్నారు. డెస్క్ జర్నలిస్టులతో సహా జర్నలిస్టుల అక్రిడిటేషన్ లపై ఇతరులు చేస్తున్న గ్లోబెల్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ మాట్లాడుతూ జిల్లాల్లో నిర్మాణ పరంగా టీయూడబ్ల్యూజే కీలకమైనవి అని, నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతూ సంఘం ప్రతిష్టను పెంచాలని సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏదైనా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ లు అర్హులైన వారందరికీ అందేలా పోరాడాలన్నారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు,సీనియర్ నాయకులు దాసరి క్రిష్ణా రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎం. రాంచందర్, హనుమకొండ, వరంగల్ జిల్లా కార్యదర్శులు తోట సుధాకర్, మట్టా దుర్గా ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పి. వేణు మాధవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం. రజనీకాంత్,గుంటి విద్యాసాగర్, రెండు జిల్లాల ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కొమ్మాల జాతరకు కదిలిన కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్లు

## ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , ఎంపీ బలరాం నాయక్

నర్సంపేట మార్చి15 (సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతరను పురస్కరించుకొని నర్సంపేట నియోజకవర్గం నుండి వందలాదిగా కదిలిన కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్లను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మహబూబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పూర్వం నుండి హెూలీ పర్వదినం నుండి ప్రారంభమయ్యే కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు నర్సంపేట నియోజకవర్గం తో పాటు వరంగల్ జిల్లాలో ప్రభ బండ్లను కట్టే ఆనవాయితీ కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ తరఫున నర్సంపేట నియోజకవర్గంలోని వందలాది గ్రామాల నుంచి ప్రభలు కట్టి





లక్ష్మీ నరసింహ స్వామి జాతరలో ఉత్సాహంతో మెల తిరిగి లక్ష్మీ నరసింహ స్వామి కరుణాకటాక్షాలకు పాత్రులై ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అంతేకాకుండా కొమ్మల లక్ష్మీ నరసింహ స్వామి ఎంతో మహిమ గల దైవమని ఆ లక్ష్మీనరసింహస్వామి దీవెనలతో నర్సంపేట నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని,పెద్ద ఎత్తున ప్రబల వెంట గ్రామాలలోని ప్రజలు,మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు భాజా భజంత్రీలతో కాంగ్రెస్ పాటలతో నాట్యాలాడుతూ పాల్గొన్నారు.

# సమగ్ర సమాచారంతో బడ్జెట్ రూపకల్పన చేయాలి: మేయర్ గుండు సుధారాణి

## అన్ని విభాగాల అధికారులతో సమీక్షా

వరంగల్ ప్రతినిధి (సాక్ష్యం న్యూస్ )
సమగ్ర సమాచారంతో బడ్జెట్ కు రూపకల్పన చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్లో జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడ్ తో కలసి 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూపకల్పనపై అన్ని విభాగాధిపతులతో మేయర్ సమీక్షించారు. ఈసందర్భంగా ఆదనవు



కమిషనర్, అన్ని విభాగాల అధికారులు వివిధ అంశాలలో బల్దియా ఖర్చుపెడుతున్న,కేటాయించినున్న ఆర్థిక అంశాలను మేయర్, కమిషనర్ కు వివరించారు. బడ్జెట్ కు సంబంధించి వివిధ విభాగాల వారు ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే కమిషనర్ కు సూచించాలని తద్వారా బడ్జెట్ సమగ్రంగా ఆమోదయోగ్యంగా ఉండేలా రూపకల్పన చేయాలని ఈ సందర్భంగా మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఏం హెచ్ ఓ డా.రాజా రెడ్డి బయలాజిస్ట్ మాధవ రెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం సెక్రటరీ అలీవేలు డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి జే ఏ ఓ సరిత హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణ లో అలసత్వాన్ని సహించేది లేదు: బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ ప్రతినిధి (సాక్ష్యం న్యూస్ )
పారిశుద్ధ్య నిర్వహణ లో అలసత్వాన్ని సహించేది లేదని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు. శానిటేషన్ తనిఖీల్లో భాగం గా కమిషనర్ శనివారం 57 వ డివిజన్ ఎన్ జీ ఓస్ కాలనీ లో క్షేత్ర స్థాయి లో పర్యటించి కొనసాగుతున్న పారిశుధ్య ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ పారిశుద్ధ్య సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా నిర్వహిస్తున్న లాగ్ బుక్ లను పరిశీలించి చేసిన పని గురించి అడిగి తెలుసుకొని మాట్లాడుతూ చేసిన పని నమోదు తో పాటు స్థానికుల సంతకాలు లాగ్ బుక్ లో తీసుకోవాలని జవాన్ లకు పిన్ పాయింట్ ప్రోగ్రాం పై అవగాహన కలిగి ఉండాలని అందులో పేర్కొన్న అంశాలను ఖచ్చితం గా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి జవాన్లు తదితరులు పాల్గొన్నారు



# పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (144) సెక్షన్ అమలు

## ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

మాహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
మార్చి.15 సాక్ష్యం న్యూస్
జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఇద్దరు ఆశాలను నియమించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి



పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. శనివారం నాడు, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలపై రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారీ , సంబందిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు (46) సెంటర్లలో బాయ్స్ (4189), గర్ల్స్ (4005), మొత్తం (8194) మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. అలాగే ఎక్కడా కూడా మాస్ కపింగ్ కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సెల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. అలాగే 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్స్ సౌకర్యం వంటి అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో వెహికల్ లో మాత్రమే పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు ఏఎస్ఐలు, ఒక సబ్ సెంట్రీతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఇబ్బంది లేకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు వచ్చే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. తప్పనిసరిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. హాల్ టికెట్ల డౌన్లోడ్ విషయం, సెంటర్ల వివరాలు తదితర అంశాల కోసం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, నెంబర్, 9492585375, లకు సంప్రదించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో తొర్రూరు ఆర్డేఓ గణేష్, డీఈఓ డాక్టర్ రవీందర్ రెడ్డి, . డిపి.ఓ హరిప్రసాద్, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, మహబూబాబాద్, తొర్రూర్ మున్సిపల్ కమిషనర్లు శాంత కుమార్, రవీందర్,డిపోస్టల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సులభతర విద్యా బోధన అందించుటకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య బోధన ప్రారంభించిన కలెక్టర్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.



సులభతర విద్యా బోధన అందించుటకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ( ఏఐ ) ద్వారా కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జెల్లీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావాలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక రిజ్ఞానాన్నిఅందిపుచ్చుకునేందుకు అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు వరంగల్ జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు వరంగల్ జిల్లాలో కూడా ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

### 10వ తరగతిలో పది కి పది జీపీఏ సాధిస్తే

### దావత్ ఇస్తా : కలెక్టర్

పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్



సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తానని తెలిపారు. మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలన్నారు. స్టోర్ రూమ్ లో సరుకులను బియ్యాన్ని పరిశీలించి సక్రమంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అంగన్వాడి కేంద్రంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని తెలుసుకొని మధ్యాహ్నం అందించిన భోజనాన్ని, అందిస్తున్న ఆరోగ్య పాల ప్యాకెట్ గడువు తేదీలను పరిశీలించి తాజావి ఎప్పుడికవుడు అందించాలన్నారు. అంగన్వాడి కేంద్ర భవనానికి పెయింటింగ్ వేయకపోవడం, నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ భవనంలోని కిటికీలకు వెంటనె మెష్ లు ఏర్పాటు చేయాలని, నిర్వహణ సక్రమంగా చేస్తూ మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అంగన్వాడి సూపర్వైజర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సృజన్ తేజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,అంగన్వాడి సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద


ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
ఇండస్ట్రియలైజేషన్ గ్లోబలైజేషన్ వల్ల వచ్చిన సమస్యలను అధిగమించినట్లయితే సుస్థిరమైన జీవితం సాగించవచ్చునని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ సదస్సును ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ వినియోగదారుల హక్కుల 2025 దినోత్సవాన్ని స్థిరమైన జీవనశైలికి ఒక సరైన పరివర్తన అనే అంశంపై వినియోగదారులను చైతన్య పరచుటకు ఐక్యరాజ్యసమితి ఎంపిక చేసిందన్నారు. ఇండస్ట్రియలైజేషన్ గ్లోబలైజేషన్ వల్ల వచ్చిన సమస్యలను అధిగమించినట్లయితే సుస్థిరమైన జీవితం సాగించ వచ్చని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ముప్పు కలిగించడంతోపాటు ప్రజల




ఆరోగ్యానికి హానికరమని, ప్లాస్టిక్ వాడటం వల్ల క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధులు సంభవించి మరణించారని పేర్కొన్నారు. వినియోగదారుల హక్కుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వినియోగదారులకు అవగాహన కల్పించడంలో భాగంగాఆరోగ్యపరమైన జీవితం సాగించడానికి ప్రతిరోజు చేయాల్సిన వ్యాయామం ప్రాముఖ్యతను కూడా వివరించాలన్నారు. స్థిరమైన జీవనశైలికి మారడం అంటే పర్యావరణం సమాజం, ఆర్థిక వ్యవస్థల పట్ల బాధ్యతతో వ్యవహరించి భవిష్య తరాల కోసం ఒక మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడమే అని అన్నారు. స్థిరమైన జీవన శైలికి మారడానికి పర్యావరణానికి హాని కలిగించని ఉత్పత్తులను వాడాలని, స్థానిక మరియు తాజా ఆహారాన్ని వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా జాతీయ కమిషన్ సభ్యులు నరసింహారావు, జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, ఎం వి ఐ శోభన్ బాబు, ఎన్పీడీసీఎల్ ఎస్సీ గౌతమ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, డిసిఐసి, డీసీపీసీ అధ్యక్షులు రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు, జిల్లా చౌక ధరల అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, జిల్లా ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీస్ అధ్యక్షలు, సభ్యులు, పెట్రోల్ బంక్ అసోసియేషన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన వరంగల్ కలెక్టర్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను



వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి ప్రమాదానికి గురైన కారు

### నలుగురు అక్కడిక్కడే దుర్మరణం

శ్రీకాకుళం,మార్చి15(సాక్ష్యం): శ్రీకాకుళం జిల్లాలో శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లావేరు మండలం బుడమూరు వద్ద జాతీయ రహదారిపై బైక్‌ను తప్పించబోయి కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు పాతపట్నం మండలానికి చెందిన వారిగా గుర్తించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.

## పబ్లిక్ సర్వీసెస్ రూల్స్ మార్పు చేస్తూ ఉత్తర్వులు

అమరావతి,మార్చి15(సాక్ష్యం): స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ఏపీ పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ గ్యారంటీ రూల్స్‌ను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. 2018లో తీసుకొచ్చిన ఏపీ పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ గ్యారంటీ రూల్స్‌ను సవరిస్తున్నట్టు పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ నోటిఫికేషన్ జారీ చేశారు. లిఫ్ట్‌లు, ఎస్కలేటర్ల ఉత్పత్తి, ఏర్పాటు లైసెన్సులను 15-21 రోజుల్లోగా జారీ చేసేలా సర్వీస్ డెలివరీ గ్యారంటీ రూల్స్‌లో మార్పులు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. పారిశ్రామిక, వాణిజ్య నిర్మాణాల్లో వినియోగించే లిఫ్ట్‌లు, ఎస్కలేటర్ల ఉత్పత్తి, బిగింపు, లైసెన్సుల జారీ, రెన్యువల్ తదితర అనుమతుల కోసం ఈ సవరణ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ అంశానికి సంబంధించిన బిల్లును ఇటీవలే ఏపీ శాసనసభ కూడా ఆమోదించింది.

## భీమిలి బీచ్‌లో అక్రమ కట్టడాల తొలగింపు

### హైకోర్టు ఆదేశాలతో రంగలోకి దిగిన అధికారులు

విశాఖపట్టణం,మార్చి15(సాక్ష్యం): విశాఖ జిల్లా భీమిలి బీచ్‌లో విజయసాయిరెడ్డి కుమార్తె నేహా రెడ్డి అక్రమ కాంక్రీట్ నిర్మాణాలను కూల్చివేయాలని ఏపీ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు పైపైన నిర్మాణాలను తొలగించి మమ అనిపించారు. పాక్షికంగా తొలగిచడంపై జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మరో మారు హైకోర్టును ఆశ్రయించారు. అక్రమ నిర్మాణాలు పూర్తిగా తొలగించాలని అధికారులను ఆదేశించింది. నిర్మాణాల తొలగింపునకు అయ్యే ఖర్చును నేహారెడ్డి నుంచి వసూలు చేయాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు.. బీచ్ సందర్శకులకు ఇబ్బంది లేకుండా కట్టడాలు తొలగిస్తున్నారు. సుమారు 10 అడుగుల మేర భూమి లోపల వరకు తవ్వి కాంక్రీట్ గోడలను ధ్వంసం చేస్తున్నారు.

## వివేకా హత్య కేసు దర్యాప్తో వేగం పెంచండి

### గవర్నర్‌ను కలిసి విన్నవించిన సునీత

విజయవాడ,మార్చి15(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ను మాజీమంత్రి, దివంగత వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం సాయంత్రం విజయవాడ రాజ్‌భవన్‌కు వెళ్లిన సునీత రెడ్డి తన తండ్రి హత్య కేసుపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. వివేకాను అతి కిరాతంగా హత్య చేశారని, ఈ కేసులో తనకు న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. కేసు దర్యాప్తు వేగవంతం చేసేలా చూడాలని కోరారు. హత్య జరిగిన నాటి నుంచి నేటి వరకూ జరిగిన పరిణామాలను గవర్నర్‌కు వివరించారు. కాగా, ఈరోజు వైఎస్ వివేకా వర్ధంతి సందర్భంగా ముందుగా పులివెందులలో సునీత నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తన తండ్రి హత్య కేసులో సాక్షులంతా ఒక్కొక్కరిగా అనుమానాస్పద స్థితిలో మృతిచెందుతున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. హత్య జరిగి ఆరేళ్లు గడిచిపోయాయని, అయినా కేసు మాత్రం కొలిక్కి రాలేదంటూ సునీత రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత సమయం గడిచినా సీబీఐ కోర్టులో కనీసం ట్రయస్ కూడా ప్రారంభం కాలేదని విమర్శించారు. కేసును సీబీఐ తిరిగి దర్యాప్తు చేపట్టాలని కోరుకుంటున్నట్లు చెప్పారు సునీత. అయితే కేసు దర్యాప్తును అడ్డుకునేందుకు కొన్ని శక్తులు పని చేస్తున్నాయని ఆరోపించారు. వివేకాను చంపిన నిందితుల్లో ఒక్కరు మినహా అందరూ బెయిల్‌పై బయటే తిరుగుతున్నారని, సాక్షులు మాత్రం చనిపోతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షులను వాగ్మూలం వెనక్కి తీసుకోవాలంటూ నిందితులు హడలెత్తిస్తున్నారని సునీత చెప్పుకొచ్చారు. ఇన్నేళ్లయినా తమ కుటుంబానికి న్యాయం జరగడం లేదని, నిందితులకు కఠిన శిక్ష పడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## టీడీపీ కార్యకర్త దారుణ హత్య

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

అమరావతి,మార్చి15(సాక్ష్యం): ఏపీలో హత్య రాజకీయాలతో జనం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతున్నారు. కర్నూలులో టీడీపీ నేత సంజన్న హత్య జరిగి 24 గంటలు గడవక ముందే మరో టీడీపీ కార్యకర్త దారుణ హత్యకు గురయ్యారు. చిత్తూరు జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లాలోని పుంగనూరు మండలం కృష్ణాపురంలో టీడీపీ కార్యకర్త రామకృష్ణను ప్రత్యర్థులు కిరాతకంగా హత్య చేశారు. పాత కక్షలతో మాజీ వాలంటీర్, వైసీపీ కార్యకర్త వెంకటరమణ కొడవలితో రామకృష్ణని నరికాడు. తీవ్రంగా గాయపడిన రామకృష్ణను మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. రామకృష్ణ పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే అతడు కన్నుమూశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పుంగనూరు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యకు గురైన రామకృష్ణ.. నాలుగైదు రోజుల క్రితం ఓ వీడియోను రిలీజ్ చేశారు. వైసీపీ వ్యక్తుల నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ అందులో తెలిపారు. ఎన్నిసార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా వన్ సైడ్‌గా వ్యవహరిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశాడు టీడీపీ కార్యకర్త. వీడియో రిలీజ్ చేసిన నాలుగు రోజుల్లోనే ఈరోజు రామకృష్ణ దారుణ హత్యకు గురవడం సంచలనం రేపింది. కాగా.. అటు కర్నూలులోనూ టీడీపీ నేత సంజన్న దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. జిల్లాలోని శరీన్‌నగర్‌కు చెందిన సంజన్నను కొందరు వ్యక్తులు కత్తులతో నరికి చంపారు. దుండగుల దాడిలో టీడీపీ నేత తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించగా... అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు తెలిపారు. సంజన్న గతంలో వైసీపీలో పనిచేశారు. కాటసాని రాంభూపాల్ రెడ్డితో విబేధాల కారణంగా టీడీపీలో చేరారు. అయితే శరీన్‌నగర్‌కు చెందిన రామాంజనేయులు (అంజి)తో సంజన్నకు కొంతకాలంగా విబేధాలు ఉన్నాయి. ఈ క్రమంలో నిన్న రాత్రి మెడిటేషన్ సెంటర్‌కు వెళ్లి వస్తుండగా.. అంజి, అతడి అనుచరులు దారి కాసి మరీ సంజన్నపై దాడి చేశారు. కత్తులతో కిరాతంగా నరకడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. ఆస్పత్రికి తరలించేలోపే సంజన్న ప్రాణాలు కోల్పోయాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఎలాంటి గొడవలు జరగకుండా శరీన్‌నగర్‌లో పికెటింగ్ ఏర్పాటు చేశారు.

## పవన్‌కల్యాణ్ మాటలకు చిరంజీవి ఫిదా

అమరావతి,మార్చి15(సాక్ష్యం): జనసేన పార్టీ ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ ఇచ్చిన పవర్ ఫుల్ స్పీచ్‌పై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. తమ్ముడు పవన్ స్పీచ్ చూసి ఫిదా అయిపోయానని అన్నారు. తమ్ముడి స్పీచ్ గురించి చెబుతూ చాలా ఎమోషల్ అయ్యారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ‘ ప్రియమైన నా తమ్ముడు పవన్ కల్యాణ్.. జనసేన పార్టీ ఆవిర్భావ సభలో నువ్వు ఇచ్చిన స్పీచ్ చూసి ఫిదా అయిపోయాను. సభలో పాల్గొన్న అశేష జనసంద్రంలానే నా మనసు కూడా ఉప్పొంగిపోయింది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడొచ్చాడన్న నమ్మకం మరింత బలపడింది. ప్రజా సంక్షేమం కోసం ఉద్యమస్ఫూర్తితో నీ జైత్రయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆశీర్వదిస్తున్నాను. జనసైనికులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు’ అని పేర్కొన్నారు.

# 2029 ఎన్నికలు లక్ష్యంగా పనిచేయాలి

## కడపలో మహానాడులో మహిళలే కీలకం

## తణుకు సభలో పార్టీ శ్రేణులకు బాబు సూచన

భీమవరం,మార్చి15(సాక్ష్యం): ప్రతి కార్యకర్త 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. తాను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలతో సమావేశం అవుతున్నానని, అలాగే ప్రతి ఎమ్మెల్యే కూడా వారిని కలవాలని ఆదేశించారు. తణుకు నూలి గ్రౌండ్స్‌లో నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఉండి మాజీ ఎమ్మెల్యే రామరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..’ గడిచిన ఐదేళ్లపాటు నాతో సహా టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఇబ్బందులు పడ్డారు. టీడీపీకి ఒక పటిష్టమైన యంత్రాంగం ఉంది. ఇకపైనా పార్టీ యంత్రాంగం ఎప్పటికప్పుడు మరింత పటిష్టంగా ఉండాలి. ఎన్ని ఒడిదుడుకులు, ఇబ్బందులు వచ్చినా టీడీపీ ఎప్పుడూ అధైర్య పడలేదు. ఎన్ని కష్టాలు ఎదురైనా కార్యకర్తలు ఎప్పుడూ నా వెంటే ఉన్నారు. ఎప్పటికప్పుడు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నన్ను ఆదరిస్తూనే ఉన్నారు. ఎవ్వరికీ దక్కని గౌరవం టీడీపీకి, నాకూ దక్కింది. అది నా పూర్వ జన్మ పుణ్యం. గత ఎన్నికల్లో జనసేనతో పొత్తు పెట్టుకున్నాం. ఆంధ్రప్రదేశ్ బాగుపడుతుందనే బీజేపీతో కలిసి పని చేస్తున్నాం. ఏపీ సర్వనాశనం అయిపోతుందనే కలిసి వెళ్లాలనే నిర్ణయించి ముందుకు వెళ్తున్నాం. ముఖ్యమంత్రిగా ఉండి చాలా కష్టాలు చూస్తున్నా. సీఎం అంటే అనుభవించడం కాదు. ఏపీ సమస్యలు ఎలా పరిష్కరిస్తారని చాలామంది అడిగారు. దానికి ఒకటే మార్గం.. ఒకటి పారిపోవడం లేదా రెండు ÷ట్ చేయటం. నేను ÷ట్నే ఎంచుకున్నా. 9 నెలలుగా ఆర్థిక వ్యవస్థ వెసులుబాటు లేదు. గత ప్రభుత్వం వల్ల వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయి. వ్యవస్థలు సరిగా పనిచేయడం లేదు. సూపర్ సిక్స్‌లో ఇప్పటికే కొన్ని హామీలు అమలు చేశాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను అభివృద్ధితోపాటు మిగిలిన వాటిని సంక్షేమానికి వాడుతున్నామని అన్నారు. టీడీపీ పదవులు ఇచ్చేటప్పుడూ రెండు విషయాలను గుర్తు పెట్టుకుంటుంది. అనుభవం పార్టీకి అవసరం, పరిగెత్తే యువ రక్తం కూడా అవసరం. మొన్న ఎన్నికల్లో ప్రజల ఆమోదం తీసుకుని సీట్లు కేటాయించాం. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా అభ్యర్థులను ఎన్నిక చేశాం. కుటుంబ పెద్ద తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే కుటుంబం అంతా నాశనం అవుతుంది. ప్రజల ఆమోదంతోనే ఎవరెవరికి ఏమి చేయాలనేది నిర్ణయిస్తా. ప్రతి క్యాడర్ పార్టీని బలోపేతం చేయడానికి పనిచేయాలి. అలా కాకుండా పార్టీకి ఇబ్బంది కలిగించే ప్రయత్నం చేస్తే ఒకటి రెండుసార్లు చూస్తా. తర్వాత పనిష్మెంట్ గట్టిగా ఉంటుంది. ఎక్కడైనా కార్యకర్తల కాంట్రాక్ట్ బిల్లులు రాజకీయంగా ఆపి ఉంటే చర్య తీసుకునే బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదేనని అన్నారు. ఈసారి మహానాడు కడపలో పెడుతున్నాం. టీడీపీ పుట్టిన తర్వాత మొదటిసారి కడపలో పెడుతున్నాం. పార్టీని గెలిపించేది, నడిపించేది బలహీన వర్గాలు మాత్రమే. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ముగ్గురూ బలహీనవర్గాలకు చెందిన బీసీ నేతలే. పార్టీని నమ్ముకున్న టీడీపీ కుటుంబ సభ్యులందరినీ పైకి తీసుకురావడానికి ఏం చేయాలనే దానిపై ఆలోచిస్తున్నా. పార్టీ సభ్యులు ఆఫీసుకి వస్తే సొంత బంధువుల మాదిరిగా అల్పాహారం, విందు ఇచ్చి పంపించే పార్టీ ఒక్క టీడీపీయే. నిన్న కన్నా నేడు ఇంకా బాగా పని చేయడానికి నేను సిద్ధంగా ఉన్నా. అలాగే కార్యకర్తలూ సిద్ధంగా ఉండాలి. మీ మైండ్‌లో ఎప్పుడూ 2029 ఎన్నికలను గుర్తుపెట్టుకోవాలి. మహిళలకు త్వరలో 1/3 రిజర్వేషన్స్ అసెంబ్లీ, పార్లమెంటులో వస్తున్నాయి. ఇవాళ మగవారితో సమానంగా ఆడబిడ్డలూ పోటీపడే అవకాశం వచ్చిందని’ చెప్పారు.






# నా జీవితంలో ఎన్నో అలుపెరగని పోరాటాలు

## సహకరించండి.. మరింత అభివృద్ధి చేస్తాం

## 22 ఏళ్లలో రాష్ట్రాన్ని నెంబర్‌వన్ చేస్తా : నారా చంద్రబాబునాయుడు

అమరావతి,మార్చి15(సాక్ష్యం): జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా తణుకులో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్ద ప్రజలతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంను ప్రజలు పలు ప్రశ్నలు వేశారు. దానికి చంద్రబాబు సమాధానం ఇచ్చారు. ‘47 ఏళ్ల క్రితం అసెంబ్లీకి వెళ్లాను. 41 ఏళ్లుగా అసెంబ్లీకి వెళుతున్నాను. పదేళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేశాను. నా జీవితం అంతా అలుపెరుగని పోరాటం. నా చివరి రక్తపు బొట్టు వరకు మీకు సేవ చేయాలనేదే నా సంకల్పం. ఇప్పటి వరకు ఎంత పనిచేశానో, రాబోయే 5, 10 ఏళ్లలో అంతకంటే రెట్టింపుగా పనిచేస్తాను. మీ సహకారం ఇవ్వండి. రాబోయే 22 ఏళ్లలో మన రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా చేస్తాను’ అని చంద్రబాబు తెలిపారు. అలాగే అడిగిన మరికొన్ని ప్రశ్నలకు కూడా సీఎం రిప్లై ఇచ్చారు. ఆరోగ్యశ్రీలో కొన్ని టెస్టులు చేయడం లేదని నందిని అనే మహిళ ప్రశ్నించారు. అలాగే పెన్షన్ కోసం సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసినా ఇవ్వడం లేదని మరొకరు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ముఖ్యమంత్రి సమాధానమిస్తూ.. ‘నేను వచ్చింది మీకు బాధ్యతలు కూడా గుర్తు చేయడానికి. ఇలా ఏ సీఎం అయినా నాలాగా వచ్చారా.. ఎవరికైనా మైక్ ఇచ్చారా.. ఎవరైనా వచ్చినా పరదాలు కట్టుకుని వచ్చా రు.. విమానంలో అలా తిరిగి వెళ్ళిపోయేవారు. ఇది ప్రజా ప్రభుత్వం.. సంక్షేమం, అభివృద్ధి రెండు చేయాలనేదే నా అభిమతం. 2004లో టీడీపీని గెలిపించి ఉంటే ఏపీ ఎక్కడికో వెళ్ళిపోయేది. 2019లో నన్ను గెలిపించి ఉంటే, విభజన రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. దానిలో నా తప్పు ఉంది. గుజరాత్‌లో స్థిరమైన ప్రభుత్వం వలన అభివృద్ధి సాధ్యమైంది. స్థిరమైన ప్రభుత్వం ఉంటే అభివృద్ధి స్థిరంగా సాగుతుంది” అని చెప్పుకొచ్చారు. ఏపీలో ఇప్పుడు ఉన్నది ప్రజాప్రభుత్వమన్నారు. వైసీపీకి అధికారం ఇస్తే ఏపీని అంధకారంలోకి నెట్టేశారని మండిపడ్డారు. వేరే వాళ్లు వస్తే ఏదో చేస్తారని ఓట్లేశారన్నారు. ఐదేళ్లలో విపరీ తంగా అపపులు చేసి వెళ్లారని సీఎం వ్యాఖ్యలు చేశారు. మన ఆరోగ్యానికి ఎందుకు ఇబ్బందులు వస్తున్నాయో ఆలోచించాలన్నారు. తిండి, తాగేనీరు, అపరిశుభ్రత వలన వస్తున్నాయని కూడా గమనించాలన్నారు. ఆరోగ్య శ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్‌తో 25 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించామన్నారు. విజన్ రూపొందించడమే కాదని.. తలసరి ఆదాయం పెరిగిందా లేదా అని పరిశీలిస్తున్నామని అన్నారు. వారసత్వంగా 87 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలిపోయారని...దానిని తీయడానికి నాలుగైదు నెలలు పడుతుందన్నారు. స్వర్ణాంధ్ర కోసం ఉద్యమం చేస్తూనే, స్వచ్ఛాంధ్ర కోసం ఉద్యమం చేయాలన్నారు. వేస్ట్ ఎనర్జీ కింద కంపోస్టు తయారుచేయడానికి ఒక టెక్నాలజీ వచ్చిందని తెలిపారు. బయో డైవర్సిటీ పేరుతో 10 లక్షలతో మెటీరియల్ పెడితే, కంపోస్టు తయారు చేయవచ్చని చెప్పారు. తణుకు ఎన్టీఆర్ పార్క్‌ను తాను డెవలప్ చేశానని.. కానీ దానిని నాశనం చేశారని ఫైర్ అయ్యారు. ‘ఒక బాధ్యత కలిగిన ప్రభుత్వం వచ్చినపుడు, మీరు కూడా బాధ్యతతో వ్యవహరిస్తే, మంచి ఫలితాలు వస్తాయి. ఒకప్పుడు పారిశధ్య కార్మికులను చులకనగా చూసేవారు. వారు మన ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. వారిపై గౌరవం పెరిగింది.. మునిసిపల్ కార్మికులు అందరిని ఆదుకుంటాం. మీ పరిసరాలు, మీ ఇల్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. సమాజం కోసం, స్వర్ణాంధ్ర కోసం స్వచ్ఛందంగా పనిచేయడానికి ముందుకు వచ్చారు..వారిని అభినందించాలి. వారి కోసం ఒక యాప్‌ను రూపొందిస్తాం. ప్లాస్టిక్ చాలా ప్రమాదకరం.. పశువులు వాటిని తిని, చనిపోతున్నాయి. ప్లాస్టిక్ వలన తినే తిండి కూడా విషం అయిపోతున్నది. క్యాన్సర్ వచ్చినప్పుడు బాధ పడుతున్నాం. కానీ క్యాన్సర్ కారణమైన ఆహారం గురించి ఆలోచించాలి. రాష్ట్రంలో క్యాన్సర్ రాకుండా చేయడానికి నోరి దత్తాత్రేయుడుని సలహాదారుగా నియమించాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై యుద్ధమే చేయాలి. దానివలన చెడు పరిణామాలు ఉన్నాయి. ప్రమాదకరమైన ప్లాస్టిక్ తయారుచేసే వారిని నియంత్రిదాం’ అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.



# బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి ఎంపీ బైరెడ్డి శబరి సవాల్

## అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ ఘాటు వ్యాఖ్యలు

అమరావతి,మార్చి15(సాక్ష్యం): వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ‘ఏం అభివృద్ధి చేశారో చర్చించడానికి నేను సిద్ధం. సిద్దార్ధ రెడ్డి సిద్ధమా’ అంటూ ఎంపీ సవాల్ విసిరారు. ‘బైరెడ్డి అంటే నేను... సిద్దార్ధ రెడ్డి కాదు. కేసులు, అరెస్టుల గురించి సిద్దార్ధ రెడ్డి మాట్లాడుతున్నారు.. అసలు అక్క అని చూడకుండా నాపై కేసులు పెట్టించారు.. మా కార్యకర్తలపై దాడులు చేయించారు. ఏనాడూ బయటకు రాని మా అమ్మపై వ్యక్తిగత విమర్శలు చేశారు. నేను మర్చిపోను. జగన్ తల్లిని, చెల్లిని ఎలా చేశారో.. ఇక్కడా అదే చేస్తున్నారు. చాలా రోజులుగా సోషల్ మీడియాలో వ్యూస్ రాలేదని సిద్ధార్ధ రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు’ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 9 నెలలుగా సిద్ధార్థ రెడ్డి ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కార్యకర్తల గురించి మాట్లాడే హక్కు సిద్ధార్ధ రెడ్డికి లేదన్నారు. ఫుల్ బాటిల్ వేయడం బాగా అలవాటైనట్టుంది అని ఎద్దేవా చేశారు. జగన్ మళ్ళీ రావాలని అనుకుంటున్నారని.. అయితే కల్తీ మద్యం, డ్రగ్స్, గంజాయి మళ్లీ రావాలని జగన్ రావాలనుకుంటున్నారా అని నిలదీశారు. వైసీపీ నేతల అవినీతిని తమ ప్రభుత్వం ఖచ్చితంగా బయట పెడుతుందని స్పష్టం చేశారు. సిద్ధార్థ రెడ్డి స్క్రిప్ట్ బాగా చదువుతారని.. సినిమాల్లో ట్రై చేసుకుంటే బెటర్ అంటూ ఉచిత సలహా ఇచ్చారు. ఆడుదాం ఆంధ్రాలో అవినీతి బయటికి వస్తుందని... శిక్ష తప్పదని అన్నారు. స్కూలు పిల్లలకు కూడా డ్రగ్స్ అందుబాటులోకి తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ ఒక్కొక్కటి అమలు చేస్తున్నారని తెలిపారు. డైవర్షన్ పాలిటిక్స్ అవసరం లేదని ఎంపీ తెలిపారు. కాగా.. కర్నూలులో హత్యకు గురైన సంజన్న కుటుంబాన్ని ఎంపీ బైరెడ్డి శబరి పరామర్శించారు. ఈ సందర్భంగా భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు బైరెడ్డి శబరి. కక్షలకు, వర్గపోరుకు కుటుంబాలు బలి కాకూడదని.. సంజన్న కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా ఎంపీ అన్నారు. ‘నా కుటుంబ సభ్యుడిని నేను కోల్పోయాను. సంజన్న కుటుంబానికి నేను అండగా ఉంటా. ఈ హత్య వెనుక ఉన్న వారిని ఎవరినీ వదలపెట్టను. హత్య చేసిన వారికి టీడీపీకి సంబంధం లేదు. ఇద్దరి మధ్య గొడవ ఉన్నా హత్యలు చేసుకోవడం తగదు. ఖచ్చితంగా అందరికీ శిక్ష పడుతుంది. ఇది ప్రీప్లాన్డ్‌గా జరిగినట్లు తెలుస్తోంది. ఇంకోసారి ఇలాంటివి జరగకుండా చూస్తాం. హంతకులు ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీకి ఓటు వేయాలని కత్తులు, కొడవల్లతో బెదిరిస్తూ తిరిగారు’ అని ఎంపీ బైరెడ్డి శబరి వెల్లడించారు.

## వెంకటపాలెంలో శ్రీవారి కళ్యాణోత్సవం

### పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం దంపతులు

అమరావతి,మార్చి15(సాక్ష్యం): వెంకటపాలెంలో శ్రీవారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి సీఎం దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అమరావతి పునర్నిర్మాణం విజయవంతంగా జరగాలంటూ శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నారు. కళ్యాణ వేదిక వద్దకు ముఖ్యమంత్రి చంద్రబాబు సతీసమేతంగా విచ్చేశారు. వేద పండితుల నుంచి ఆశీస్సులు తీసుకున్నారు. ÷ూజధానిలో ప్రతీ ఇంటికి కళ్యాణ ఆహ్వాన పత్రిక అందజేశారు. రాజధాని గ్రామాల ప్రజలు స్వామివారి కళ్యాణోత్సవానికి భారీగా తరలి వచ్చారు. శ్రీనివాస కళ్యాణానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. శ్రీనివాస కళ్యాణం భక్తులందరూ వీక్షించేలా అతిపెద్ద ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. 600 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేశారు. 5 డ్రోన్, 70 సీసీ కెమెరాలతో నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారు. 2 వేల మంది శ్రీవారి సేవకులతో భక్తులకు సేవలు అందిస్తున్నారు. భక్తులకు శ్రీవారి లడ్డూ ప్రసాదంతో కూడిన కిట్‌ను టీటీడీ అధికారులు అందిస్తున్నారు.

## పారిశుధ్య కార్మికుడితో లోకేశ్ ముఖాముఖి

గుంటూరు,మార్చి15(సాక్ష్యం): స్వచ్ఛాంధ్ర మిషన్‌లో భాగంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుడు ఎమ్.నాగార్జునతో ముఖాముఖి నిర్వహించారు. మంగళగిరి ఏకో పార్కులో పరిశుద్య కార్మికుడితో కలిసి చెత్తను తొలగించారు. చీపురు పట్టి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. కార్మికుడి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఎక్కడ చదువుతున్నారు అని వివరాలు అడిగారు. తమ పిల్లలు ఇద్దరిని ప్రభుత్వం పాఠశాలలో చదివిస్తున్నాను అని తెలిపారు.మంగళగిరి అభివృద్ధికోసం ఏఏ పనులు చేపట్టాలని కార్మికుడిని ప్రశ్నించారు. స్వచ్ఛ మంగళగిరి కోసం ప్రభుత్వం నుంచి ఎలాంటి కార్యక్రమాలు చేయాలని అడిగారు. వీధిలో చెత్త వేయకుండా చెత్త బండ్లులో వాటిని వేస్తే వీధులు పరిశుభ్రంగా ఉంటాయని కార్మికుడు సూచించాడు.

## జాతీయ విద్యావిధానం హిందీని బలవంతంగా రుద్దలేదే

### అలాంటప్పుడు దానిని వ్యతిరేకించడం సరికాదు

### ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ వెల్లడి

అమరావతి,మార్చి15(సాక్ష్యం): భాషా వివాదంపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఒక భాషను బలవంతంగా విధించడం లేదా ఒక భాషను వ్యతిరేకించడం సరికాదన్నారు. ఈ రెండూ భారత జాతీయ, సాంస్కృతిక ఏకీకరణ లక్ష్యాన్ని సాధించడంలో సహాయ



పడవన్నారు. హిందీని ఒక భాషగా తానెప్పుడూ వ్యతిరేకించలేదని క్లారిటీ ఇచ్చారు పవన్. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ హిందీని అమలు చేయనప్పుడు.. దాని విధింపు గురించి తప్పుడు కథనాలను వ్యాప్తి చేయడం ఎందుకు అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఇలా చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ప్రకారం.. విద్యార్థులు విదేశీ భాషతో పాటు ఏదైనా రెండు భారతీయ భాషలను(తమ మాతృభాషతో సహా) నేర్చుకునే సౌలభ్యాన్ని కలిగి ఉంటారన్నారు. హిందీ వద్దనుకుంటే.. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలీ, మైతేయి, నేపాలీ, సంతాలి, ఉర్దూ లేదా మరే ఇతర భారతీయ భాషనైనా ఎంచుకోవచ్చన్నవారు. బహుళ-భాషా విధానం ఎంపికతో విద్యార్థులను ప్రోత్సహించడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశం గొప్ప భాషా వైవిధ్యాన్ని కాపాడడానికి ఉపకరిస్తుందన్నారు. రాజకీయ ఎజెండాల కోసం నూతన విద్యా విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, పవన్ తన వైఖరిని మార్చుకున్నారని చెప్పడం సదరు వ్యక్తుల అవగాహనా రాహిత్యాన్ని ప్రతిబింబిస్తుందని విమర్శించారు. జనసేన పార్టీ ప్రతి భారతీయునికి భాషాపరమైన స్వేచ్ఛ, విద్యా ఎంపిక సూత్రానికి కట్టుబడి ఉందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# ధోనీ కెప్టెన్సీ అద్భుతం..

## ధోనీది మాస్టర్ మైండ్స్: వెంకటేశ్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్లో అత్యంత ఖరీదైన ఆటగాళ్లలో ఒకరు కోల్ కతా నైట్ రైడర్స్ కి చెందిన వెంకటేశ్ అయ్యర్.. గతేడాది ఐపీఎల్ టైటిల్ సాధించడంలో తను కీలకపాత్ర పోషించాడు. బ్యాట్ తో మెరుపులు మెరిపించడంతోపాటు, బౌలింగ్ లోనూ ఒక చేయి వేయగల సిసలైన ఆల్ రౌండర్ తను. అందుకే రూ.23.75 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించి కేకేఆర్ అతడిని కొనుగోలు చేసింది. రిషభ్ పంత్ (రూ.27 కోట్లు), శ్రేయస్ అయ్యర్ (రూ.26.75 కోట్లు) తర్వాత అత్యంత ఖరీదైన ప్లేయర్ గా తను నిలిచాడు. ప్రజెంట్ కేకేఆర్ కెప్టెన్ గా వెటరన్ అజింక్య రహానేను ప్రకటించినా, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వెంకటేశ్ ను వైస్ కెప్టెన్ గా నియమించారు. ఇక గతంలో కెప్టెన్సీకి సంబంధించి చెన్నై సూపర్ కింగ్ మాజీ కెప్టెన్ ఎంఎస్ ఎధోనీ నుంచి 2023లో తను నేర్చుకున్న విషయాన్ని వెంకటేశ్ పంచుకున్నాడు. చెన్నైతో మ్యాచ్ ఆడుతున్నప్పుడు ఒక ఫీల్డర్ స్థానాన్ని మార్చి తనను ఔట్ చేసినట్లు వెంకటేశ్ తెలిపాడు.



నిజానికి ఆ మ్యాచ్ లో 4 బంతుల్లో 9 పరుగులు చేసిన తను.. దీపక్ చాహర్ బౌలింగ్ తో తర్వాతి బంతి కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపాడు. అయితే ఇంతలో డీప్ స్క్వేర్ లెగ్ లో ఉన్న ప్లేయర్ ను మార్చి, అతడి స్థానాన్ని షార్ట్ థర్డ్ మ్యాన్ దిశగా పెట్టాడని పేర్కొన్నాడు. అది కూడా కొంచెం ఎడంగా పెట్టినట్లు గుర్తు చేసుకున్నాడు. అయితే ఆ తర్వాతి బంతికే తను నేరుగా ఆ ఫీల్డర్ చేతిలోకి బంతిని కొట్టి ఔటైనట్లు పేర్కొన్నాడు. మ్యాచ్ తర్వాత ధోనీతో ఈ విషయంపై సంప్రదింపులు జరిపానని, ధోనీ చెప్పిన విషయం విని తను షాక్ కు గురైనట్లు తెలిపాడు. అప్పటికే తన బ్యాటింగ్ పై ఒక అంచనాకు వచ్చిన ఎంఎస్ ధోనీ.. ఫీల్డింగ్ లో మార్పులు చేసినట్లు మ్యాచ్ ముగిసిన అనంతరం తనతో చెప్పినట్లు వెంకటేశ్ పేర్కొన్నాడు. తను బంతిని కొడుతున్న విధానం, యాంగిల్ ను చూసి, ఫీల్డర్ ను అక్కడ మోహరించినట్లు వెల్లడించాడు. అప్పటికే ఈ విషయాన్ని పదే పదే రీప్లేలో కెమెరాల్లో ప్రసారం అవుతుందని గుర్తు చేసుకున్నాడు. మొత్తానికి బ్యాటర్ల బలానికి అనుగుణంగా ఫీల్డర్లను పెట్టి, ధోనీ పై చేయి సాధించినట్లు వెంకటేశ్ పేర్కొన్నాడు. ఇక ఐపీఎల్ ఈనెల 22 నుంచి ప్రారంభం అవుతుండగా, తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ గా కేకేఆర్ బరిలోకి దిగుతోంది. ఈడెన్ గార్డెన్స్ లో జరిగే ఈ మ్యాచ్ లో మూడుసార్లు ఫైనలిస్టు.. రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. తర్వాతి రోజు హైదరాబాద్ కు చెందిన ఫ్రాంచైజీ సన్ రైజర్స్ హైదరాబాద్ బరిలోకి దిగనుంది. ఉప్పల్ మైదానంలో జరిగే ఈ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ తో సన్ రైజర్స్ తలపడనున్నారు. అలాగే అదే రోజు చెన్నై తో ముంబై ఇండియన్స్ అమీతుమీ తేల్చు కోనుంది.

# సూర్యకుమార్‌కు ముంబయి జట్టు పగ్గాలు?

## పాండ్య, బుమ్రా గైర్హాజరీతో నిర్ణయం



**2025 ఐపీఎల్‌కు రంగం సిద్ధమైంది. మరో వారం రోజుల్లో టోర్నమెంట్ ప్రారంభం కానుంది. మార్చి 22న కోల్‌కతా- ఆర్సీబీ మ్యాచ్‌తో ఈ ఎడిషన్‌కు తెర లేవనుంది. ఈ క్రమంలో ఈసారి ఏయే జట్టుకు ఎవరు కెప్టెన్‌గా వ్యవహరించనున్నారో క్లారిటీ వచ్చేసింది. అయితే మోస్ట్ సక్సెస్‌ఫుల్ ముంబయి ఇండియన్స్ జట్టు కెప్టెన్సీలో మాత్రం మార్పు జరిగే ఛాన్స్ ఉంది! ఎందుకంటే? ఈ ఎడిషన్‌లో ముంబయి మార్చి 23న చెన్నై సూపర్ కింగ్స్‌తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌కు చెన్నై చెపాక్ స్టేడియం వేదిక కానుంది.**

అయితే ఈ మ్యాచ్‌లో ముంబయి జట్టుకు రెగ్యులర్ సారథి హార్దిక్ పాండ్య కాకుండా స్టార్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరించే ఛాన్స్ ఉంది. ఆ మ్యాచ్‌కు పాండ్య దూరం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.2024 ఎడిషన్‌లో ముంబయి మూడుసార్లు స్లో ఓవర్ రేట్‌కు గురైంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం సింగిల్ సీజన్‌లో ఓ జట్టు మూడు లేదా అంతకంటే ఎక్కువ సార్లు స్లో ఓవర్ రేట్‌కు గురైతే, ఆ టీమ్ కెప్టెన్‌కు రూ.30 లక్షల జరిమానా, ఒక మ్యాచ్ నిషేధం పడుతుంది. ఈ క్రమంలో గత సీజన్ లీగ్ దశలోనే హార్దిక్ సస్పెన్షన్‌కు గురయ్యాడు. అయితే ఆ సీజన్‌లో ముంబయి క్వాలిఫైయర్‌కు అర్హత సాధించకపోవడం వల్ల, హార్దిక్‌పై సస్పెన్షన్ కొనసాగుతూ వచ్చింది. ఇలా ఐపీఎల్ నిబంధనలతో పాండ్యకు షాక్ తగిలినట్లైంది! దీంతో తాజా ఎడిషన్‌లో తొలి మ్యాచ్‌కు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక వైస్‌కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా కూడా గాయం కారణంగా తొలి రౌండ్ మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. దీంతో పాండ్య, బుమ్రా గైర్హాజరీలో సూర్య కెప్టెన్‌గా జట్టును నడిపించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మరోవైపు జట్టులో మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్ రోహిత్ శర్మ ఉన్నప్పటికీ, అకడు సారథ్యం బాధ్యతలు తీసుకోకపోవచ్చు. అందుకే మేనేజ్‌మెంట్ కూడా సూర్యకే తాత్కాలిక బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉంది. ఇక మిగిలిన సీజన్ మొత్తానికి హార్దిక్ మళ్లీ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు.

ముంబయి జట్టు ఐపీఎల్ 2025 :
రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, తిలక్ వర్మ, ట్రెంట్ బౌల్ట్, నమన్ ధీర్, రాబిన్ మింజ్, కరణ్ శర్మ, దీపక్ చాహర్, ర్యాన్ రికెల్టన్, విల్ జాక్స్, అశ్వని కుమార్, మిచెల్ సాంట్నర్, రీస్ టోప్లీ, శ్రీజిత్, రాజ్ అంగద్ బావా, బెవాన్ జాకబ్స్, వెంకట పెన్మెట్సా, అర్జున్ తెందూల్కర్, లిజాడ్ విలియమ్స్, విఘ్నేష్ పుత్తూరు, ముజీబ్ అర్ రహ్మాన్

### ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు దారుణంగా విఫలం

భారత బ్యాడ్మింటన్ ఆటగాళ్ల వైఫల్యం కొనసాగుతోంది. ప్రతిష్ఠాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు దారుణంగా విఫలమయ్యారు. మరోసారి టైటిల్ లేకుండానే ముగించారు. ప్రిక్వార్టర్స్‌లో వరల్డ్ నెంబర్ 2ను ఓడించి ఆశలు రేకెత్తించిన లక్ష్యసేన్.. క్వార్టర్స్‌లోనే ఇంటి ముఖం పట్టాడు. ఏకపక్షంగా సాగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో వరల్డ్ నెంబర్ 15 ర్యాంకర్ అయిన లక్ష్యసేన్ 10-21, 16-21 తేడాతో వరల్డ్ నెంబర్ 6.. లి షి ఫెంగ్(చైనా) చేతిలో ఓడిపోయాడు. ఫెంగ్‌పై గెలుపోటముల్లో 7-3తో మెరుగైన రికార్డ్ కలిగిన లక్ష్య సేన్ ఈ సారి అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. కేవలం 17 నిమిషాల్లో తొలి గేమ్ విజయం సాధించిన ఫెంగ్.. రెండో గేమ్‌లోనూ జోరు కొనసాగించాడు. లక్ష్య పుంజుకున్నప్పటికీ చైనా ప్లేయర్ ఏ అవకాశం ఇవ్వలేదు. 37 షాట్‌ల సుదీర్ఘ ర్యాలీని గెలిచి లక్ష్య ఒక దశలో 10-8తో లీడింగ్‌లో నిలిచాడు. అయితే 14-14తో లక్ష్యసేన్‌ను సమం చేసిన చైనా ప్లేయర్ అదే జోరు కొనసాగించి మ్యాచ్‌ను త్వరగా ముగించాడు.గతేడాది మహిళల డబుల్స్‌లో సెమీఫైనల్ చేరి సంచలనం సృష్టించిన పుల్లెల గాయత్రి, ట్రీసా జాలీ జోడీ.. ఈ సారి క్వార్టర్స్‌లోనే వెనుదిరిగింది. గాయత్రి, ట్రీసా జోడీ 14-21, 10-21 తేడాతో రెండో సీడ్ షెంగ్సూ, టాన్ నింగ్(చైనా) చేతిలో ఓటమిపాలైంది. చైనా షట్లర్ల జోరు ముందు భారత జోడీ తేలిపోయింది. వరుస గేమ్‌ల్లో గెలిచిన చైనా జోడీ సెమీస్‌కు దూసుకెళ్లింది. ఈ టోర్నీలో వెటరన్ షట్లర్ పీవీ సింధు తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. 16వ ర్యాంకర్ అయిన సింధు 21-19, 13-21, 13-21తో కిమ్ గ వున్ (కొరియా) చేతిలో ఓటమిపాలైంది.

# ఇంగ్లాండ్ సిరీస్‌లో రోహిత్ కెప్టెన్ గా కొనసాగేనా?

**ఇటీవల రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీం ఇండియా ఛాంపియన్ ట్రోఫీని గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు భారత జట్టు జూన్‌లో మైదానంలోకి అడుగుపెడుతుంది. అది ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడేందుకు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. కానీ ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే రోహిత్ శర్మ ఈ పర్యటనలో టీం ఇండియా తరఫున ఆడతాడా.. ఆ సమయంలో అతడు కెప్టెన్ గా వ్యవహరిస్తాడా లేదా ? అతని కెప్టెన్సీలో భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనలో ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది కాబట్టి ఈ ప్రశ్నలన్నీ తలెత్తుతున్నాయి. ఈ పర్యటన సందర్భంగా రోహిత్ టెస్ట్‌ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని కూడా వార్తలు వచ్చాయి. అయితే ఇటీల తన రిటైర్మెంట్ వార్తలను తిరస్కరించారు. ఇప్పుడు అతని కెప్టెన్సీ గురించి కూడా ఒక కీలక అప్ డేట్ వచ్చింది.**

ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన తర్వాత రోహిత్ శర్మ కెరీర్‌లో ఒక పెద్ద మలుపు తిరిగింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన ఒక నివేదిక ప్రకారం.. రోహిత్ శర్మ మరో పెద్ద పర్యటనకు జట్టును కెప్టెన్‌గా నియమించడానికి భారత క్రికెట్ నియంత్రణ మండలి, దాని సెలక్షన్ ప్యానెల్ సపోర్ట్ దక్కించుకున్నాడు. దీని అర్థం ఇంగ్లాండ్ పర్యటనలో రోహిత్ శర్మ కెప్టెన్‌గా కొనసాగే అవకాశం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడం వల్ల రోహిత్ టెస్ట్ కెరీర్ కొనసాగుతుందని అర్థం అవుతుంది. 2024-25 ఆస్ట్రేలియా పర్యటనలో టీం ఇండియా 3-1 తేడాతో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ సమయంలో రోహిత్ ప్రదర్శన పై విమర్శలు వచ్చాయి. రోహిత్ సిరీస్ చివరి మ్యాచ్‌లో ఆడకూడదని నిర్ణయించుకున్నాడు. రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకోవడంతో ఈ సిరీస్ ముగిసిన వెంటనే అతను టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతాడని అభిమానుల్లో పుకార్లు వ్యాపించడం ప్రారంభించాయి. కొంతమంది సీనియర్లు కూడా రోహిత్ టెస్ట్ ఫార్మాట్‌ను విడిచిపెట్టాలని భావించారు. కానీ రోహిత్ తన విమర్శకులకు తగిన సమాధానం ఇస్తూ ఒక పెద్ద ప్రకటన ఇచ్చాడు. సిడ్నీ టెస్ట్ రెండో రోజు లంచ్ సమయంలో స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ రోహిత్ శర్మ మాట్లాడుతూ, 'ఇప్పుడు పరుగులు రావడం లేదు, కానీ 5 నెలల తర్వాత కూడా అవి రావని హామీ లేదు. నేను కష్టపడి పనిచేస్తాను. కానీ ఈ నిర్ణయం రిటైర్మెంట్ గురించి కాదు. బయట ల్యాప్‌టాప్, పెన్ను, కాగితం పట్టుకుని కూర్చున్న వ్యక్తులు రిటైర్మెంట్ ఎప్పుడు వస్తుందో, నేను ఏ నిర్ణయాలు తీసుకుంటారో అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ సిరీస్‌లోని 3 మ్యాచ్‌లలో రోహిత్ 3, 6, 10, 2, 9 పరుగులు చేశాడు. అంటే భారత కెప్టెన్ 5 ఇన్నింగ్స్‌లలో 6.20 సగటుతో మొత్తం 31 పరుగులు చేశాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్ సిరీస్‌లో బిసిసిఐ కొత్త కెప్టెన్‌తో వెళ్లవచ్చని ప్రచారం జరిగింది. కానీ ప్రస్తుతానికి అది జరిగేలా కనిపించడం లేదు.



### నా దినచర్య, అభ్యాసాన్ని మార్చుకున్నా


**భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి**

భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్తుతం టీమ్ ఇండియాలో సుపరిచితమైన పేరు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం యశస్వి జైస్వాల్ స్థానంలో చివరి నిమిషంలో అతన్ని జట్టులోకి తీసుకున్నారు. జట్టులోకి వచ్చినందుకు అతను సెలెక్టర్లు , కెప్టెన్ రోహిత్ శర్మ నుండి విమర్శలను కూడా ఎదుర్కొన్నాడు. అయితే, అతను ఆటతీరుతో అందర్నీ ఆకట్టుకున్నాడు. జట్టు టైటిల్ గెలవడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. 2021 టీ20 ప్రపంచ కప్ నుంచి టీమిండియా ముందుగానే నిష్క్రమించిన తర్వాత తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని అతను వెల్లడించిన షాకింగ్ విషయం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఈ సమయంలో అతను తన జీవితంలోని కొన్ని కఠినమైన అనుభవాలను పంచుకున్నాడు. టోర్నమెంట్ నుంచి భారత్ నిష్క్రమించిన తర్వాత, భారతదేశానికి తిరిగి రావద్దని తనను హెచ్చరించారని, చెన్నైలోని తన ఇంట్లో వారిని కూడా బెదిరించినట్లు వరుణ్ వెల్లడించాడు. 'ఇది నాకు చెడ్డ సమయం' అని వరుణ్ ఒక యూట్యూబ్ షోలో ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. ప్రపంచ కప్‌కు ఎంపిక కావడానికి నేను న్యాయం చేయలేకపోతున్నానని భావించి నేను నిరాశకు గురయ్యాను. నేను ఒక్క వికెట్ కూడా తీయలేకపోయానని బాధపడ్డాను. ఆ తర్వాత మూడు సంవత్సరాలు నన్ను ఎంపిక చేయలేదు. కాబట్టి, నా అరంగేట్రం కంటే జట్టులోకి తిరిగి వచ్చే మార్గం చాలా కష్టమని నేను భావిస్తున్నాను. 2021 %u%20 ప్రపంచ కప్ తర్వాత జట్టు నుండి తొలగించిన తర్వాత తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ ముగిసిపోవచ్చని వరుణ్ భావించినట్లు తెలిపాడు. రెండవ అవకాశం లభిస్తుందనే హామీ లేకుండా తాను ఎలా మార్పును ఎదుర్కోవలసి వచ్చిందో.. కష్టపడి పనిచేయాల్సి వచ్చిందో వివరించాడు. '2021 సంవత్సరం తర్వాత నేను నా గురించి చాలా విషయాలు మార్చుకోవాల్సి వచ్చింది. నా దినచర్య, అభ్యాసాన్ని మార్చుకోవలసి వచ్చింది. గతంలో నేను ఒక సెషన్‌లో 50 బంతులు ప్రాక్టీస్ చేసేవాడిని, తర్వాత దాన్ని రెట్టింపు చేశాను.

## సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు

# గుడ్‌న్యూస్

**ఐపీఎల్‌లో బరిలో నితీశ్‌కుమార్ రెడ్డి**
**నితీశ్‌కు బీసీసీఐ గ్రీన్ సిగ్నల్**



సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గుడ్‌న్యూస్. యంగ్ ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్ రెడ్డి ఈ ఐపీఎల్‌లో బరిలో దిగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో గాయపడ్డ నితీశ్ ప్రస్తుతం నేషనల్ క్రికెట్ అకాడమీ కోలుకుంటున్నాడు. తాజాగా అతడు పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు. ఈ మేరకు బీసీసీఐ నుంచి నితీశ్‌కు ఫిట్‌నెస్ క్లియరెన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరిగిన ఫిట్‌నెస్ టెస్టులను నితీశ్ దిగ్విజయంగా పూర్తి చేశాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. యో-యో టెస్టు కూడా పాస్ క్లియర్ చేశాడని సమాచారం. దీంతో ఐపీఎల్‌లో ఆడేందుకు బీసీసీఐ నితీశ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్లు తెలిసింది. ఇక త్వరలోనే నితీశ్ సన్‌రైజర్స్ క్యాంప్‌లో కలవనున్నాడు. అయితే దీని గురించి ఇంకా అధికారిక పకటన రావాల్సి ఉంది. కాగా, 2025 ఐపీఎల్ కోసం నితీశ్‌ను సన్‌రైజర్స్ రూ.6 కోట్లకు రిటైన్ చేసుకుంది. 2023లో ఐపీఎల్ అరంగేట్రం చేసినా, గతేడాదే నితీశ్ వెలుగులోకి వచ్చాడు. 13 ఇన్నింగ్స్‌లో 303 పరుగులు బాది సత్తా చాటాడు. అందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక బంతితోనూ రాణించి 3 వికెట్లు తీశాడు. ఈ క్రమంలో సన్‌రైజర్స్‌కు కీలక ప్లేయర్ గా మారిపోయాడు.

# ఈసారి మరింత బలంగా టైటాన్స్

ఐపీఎల్లో 2022లో ప్రవేశించిన గుజరాత్ టైటాన్స్ జట్టు.. కొద్ది కాలంలోనే తన ఆటతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆడిన తొలి సీజన్ లో నే విజేతగా నిలిచిన టైటాన్స్.. తర్వాత సీజన్లో రన్నరప్ గా నిలిచింది. ఇక గతేడాది మాత్రం ఎనిమిదో స్థానంలో నిరాశపర్చింది. తొలి రెండు సీజన్లలో అటు బ్యాట్, ఇటు బంతితో కెప్టెన్ గా హార్దిక్ పాండ్యా జట్టును ముందుకు నడిపించాడు. గత సీజన్ లో అతను వెళ్లిపోవడంతో శుభమాన్ గిల్ సారథ్య బాధ్యతలు మోశాడు. ఇక గతేడాది మెగావేలంలో తాము ఎక్కడైతే బలహీనంగా ఉన్నామో, అక్కడ ఫోకస్ పెట్టి, మెరికల్లాంటి ప్లేయర్లను కొనుగోలు చేయడం ప్లస్ పాయింట్. పేపర్ పై చూస్తే చాలా బలంగా కనిపిస్తున్న టైటాన్స్, మైదానంలో అలాంటి ప్రదర్శన చేయాలని ఆ జట్టు అభిమానులు కోరుకుంటున్నారు. గతేడాది మెగావేలం సందర్భంగా కొంతమంది కీలక ప్లేయర్లను వదిలేయక తప్పలేదు. డేవిడ్ మిల్లర్, మోహిత్ శర్మ, మహ్మద్ షమీ, నూర్ అహ్మద్ లాంటి వాళ్లను రిలీజ్ చేసి, వేలంలో జోస్ బట్లర్, కగిసో రబాడ, గ్లెన్ ఫిలిప్స్ లతో పాటు కొంతమందిని కొనుగోలు చేసింది. జట్టు బ్యాటింగ్ విషయానికొస్తే కెప్టెన్ గిల్, బట్లర్, సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, గ్లెన్ ఫిలిప్స్, షారూఖ్ ఖాన్ లతో పటిష్టంగానే ఉంది. ఆల్ రౌండర్ గా రషీద్,వాషింగ్టన్ సుందర్ అటు బ్యాట్ తోనూ, ఇటు బంతితోనూ సత్తా చాటగలరు. ఇక బౌలింగ్ విషయానికొస్తే భారత పేసర్లు మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఇషాంత్



శర్మలతోపాటు విదేశీ ప్లేయర్లు రబాడ, గెరాల్డ్ కొయెట్జీలతో బలంగా కనిపిస్తోంది. సరైన కూర్పుతో ముందుకు వెళితే నాకౌట్ లోకి ఈజీగా వెళ్లగలుగుతుంది. వేలానిక ముందు మిల్లర్ ను రిలీజ్ చేసి టైటాన్స్ తప్పు చేసిందా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మిడిలార్డర్లో తను వేగంగా పరుగులు సాధించి, ఒంటిచేత్తో మ్యాచ్ ను మలుపు తిప్పగల సామర్థ్యం అతని సొంతం. అలాంటి ప్లేయర్ ప్రస్తుతం జట్టులో లేదు. అయినప్పటికీ టాపార్డర్ లో మాత్రం బట్లర్ లాంటి విధ్వంసకర ఆటగాళ్లతో ప్రమాదకరంగా ఉంది. అతను స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే ప్రత్యర్థులకు గడ్డు కాలమే. ఏదేమైనా మరోసారి ఈ సీజన్ లో టాప్-2లో ఉండాలని ఆ జట్టు టార్గెట్ పెట్టుకుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

గుజరాత్ టైటాన్స్ పూర్తి స్క్వాడ్: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, గ్లెన్ ఫిలిప్స్, షారుక్ ఖాన్, రాహుల్ తేవాటియా, నిషాంత్ సింధు, షెర్ఫేన్ రూథర్ ఫర్డ్, మహిపాల్ లోమ్రోర్, రషీద్ ఖాన్, సాయి కిషోర్, అర్షద్ ఖాన్, జయంత్ యాదవ్, కరీం జనత్, వాషింగ్టన్ సుందర్, కుమార్ కుషాగ్ర, అనుజ్ రావత్, జోస్ బట్లర్, గెరాల్డ్ కోయెట్జీ, మనవ్ సుథార్, గుర్నూర్ బ్రార్, ఇషాంత్ శర్మ, కగిసో రబాడ, కుల్వంత్ ఖేజ్రోలియా, ప్రసిద్ కృష్ణ, మహ్మద్ సిరాజ్.



## ఘనంగా జరుపుకున్న "అనగనగా ఆస్ట్రేలియాలో" మూవీ ట్రైలర్ లాంచ్

సహాన ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ పై బి.టి.ఆర్ శ్రీనివాస్ నిర్మాణ సారథ్యంలో తారక రామ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం అనగనగా ఆస్ట్రేలియాలో. తాజాగా ఈ చిత్ర ట్రయిలర్ విడుదల అయింది. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఎంతో వినుత్నంగా జరిగిన ఈ కార్యక్రమంలో రచయిత, దర్శకుడు తారక రామ పాల్గొన్నారు. సినిమా గురించి ఎన్నో ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.దర్శకుడు తారక రామ మాట్లాడుతూ.. ఈ చిత్ర షూటింగ్ మొత్తం ఆస్ట్రేలియాలోనే చేశామన్నారు. అయితే నటీనటులు, సాంకేతిక నిపుణులు మాత్రం తెలుగు వారే అని వెల్లడించారు. తెలుగు వాడు అయిన తాను ఆస్ట్రేలియాలో ఐటీ జాబ్ చేసుకుంటూ అక్కడే సెటిల్ అయినట్లు చెప్పారు. చిన్నతనం నుంచి సినిమాలపై ఇష్టంతో జాబ్ చేసుకుంటూనే ఫిల్మ్ కోర్స్ లో మాస్టర్స్ చేసినట్లు చెప్పారు. సినిమాపై ఉన్న ఇష్టమే తనను ఈ సినిమా తీసేలా చేసిందని చెప్పారు. ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్ వాతావరణం చాలా వింతగా ఉంటుందని, అలాంటి పరిస్థితుల్లో సినిమా చేయడం చాలా కష్టమైనప్పటికీ ఈ చిత్రాన్ని పూర్తి చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. మొత్తం షూటింగ్ 122 రోజుల్లో 83 లోకేషన్స్ లో పూర్తి చేసినట్లు చెప్పారు. చాలా మంది స్క్రిప్ట్ చదవి ఈ చిత్రం ఇక్కడ చేయడం కష్టమన్నారు. అయినా పట్టువిడువ కుండా పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం కేవలం తెలుగులోనే రిలీజ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ చిత్రం మార్చి 21 ప్రేక్షకుల ముందుకు వస్తుంది అందరూ ఆశీర్వదించాలని దర్శకుడు తారక రామ పేర్కొన్నారు. అనగనగా ఆస్ట్రేలియాలో మూవీ ట్రైలర్ చాలా ఆసక్తిగా ఉంది. చాలా రోజుల తరువాత మంచి థ్రిల్లర్ ను చూడబోతున్నట్లు ట్రయిలర్ చూస్తే అర్థం అవుతుంది. హాలీవుడ్ గడ్డపై తీయడమే కాదు హాలీవుడ్ మేకింగ్ కనిపిస్తుంది. యదార్థసంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించడం కూడా చాలా ఆసక్తికరంగా ఉంది. మనదగ్గర ఎలాంటి సంఘటనలు జరుగుతాయో మనకు ఒక ఆలోచన ఉంటుంది కానీ విదేశాల్లో జరిగే సంఘటనలు ఎలా ఉండబోతాయో తెలియాలంటే మార్చి 21 వరకు వేచి చూడాల్సిందే.

## పొయెటిక్ లవ్ స్టోరీ మూవీ "కాలమేగా కరిగింది" ట్రైలర్ రిలీజ్, ఈ నెల 21న విడుదలకు వస్తున్న సినిమా



వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమాను శింగర క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన "కాలమేగా కరిగింది" సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు. "కాలమేగా కరిగింది" సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే – ఫణి, బిందు విద్యార్థులుగా ఉన్నప్పటి నుంచి ప్రేమికులు. అమాయకత్వం నిండిన స్వచ్ఛమైన ప్రేమ వారికి ఎంతో సంతోషాన్నిస్తుంది. తమ ప్రేమే లోకంగా జీవిస్తుంటారు ఇద్దరు. కలహాలే లేని ఈ ప్రేమ కథను కాలం విడదీస్తే ఆ జ్ఞాపకాలు వెతుక్కుంటూ కథానాయకుడు ఫణి ప్రయాణం సాగిస్తాడు. బిందుతో కలిసి చదువుకున్న స్కూల్, తామిద్దరు మాట్లాడుకున్న ప్లేస్ లు...అన్నింటిలో ప్రేమను గుర్తుల్ని పోగేసుకుంటాడు. ఈ ప్రేమికులు తిరిగి ఎలా కలిశారు అనేది ట్రైలర్ లో ఆసక్తిని కలిగించింది. ఈ ప్లెజంట్ లవ్ స్టోరీని పొయెటిక్ గా అందంగా రూపొందించారు దర్శకుడు శింగర మోహన్. గుడప్పన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ట్రైలర్ లో ఆకట్టుకుంది.



## సెన్సార్ పూర్తి చేసుకుని మార్చి 21న విడుదలకు సిద్ధమైన ది సస్పెక్ట్

ది సస్పెక్ట్ తెలుగు చిత్రం మార్చి 21న ప్రపంచ వ్యాప్తం గా రిలీజ్ కి రెడి అయ్యింది. ఇటీవలే సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం లో రుషి కిరణ్, శ్వేత, రూప, శివ యాదవ్, రజిత, ఏ కె న్ ప్రసాద్, మృణాల్ తదితరులు నటించారు. ఈ సినిమాకి రాధాకృష్ణ గర్నెపూడి దర్శకత్వం వహించగా టెంపుల్ టౌన్ టాకీస్ బ్యానర్ మీద కిరణ్ కుమార్ నిర్మించారు.క్రైమ్ థ్రిల్లర్ గా ది సస్పెక్ట్ కొత్తకోణంలో పరిశోధన మరియు ఒక హత్య చుట్టూ జరిగే కథ.కిరణ్ కుమార్ నిర్మాతగాటెంపుల్ టౌన్ టాకీస్ సమర్పణలో రాబోతున్నది సస్పెక్ట్ చిత్రం ప్రేక్షకులకు కొత్త ఫీల్ ఇస్తుంది అని చిత్ర యూనిట్ తెలియచేసారు .ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించిన కెమెరామెన్ రాఘవేంద్ర, మ్యూజిక్ డైరెక్టర్ ప్రజ్వల్ క్రిష్, ఎడిటర్ ప్రవీణ్ ప్రతిభ చిత్రంలో కనబడుతుంది. ఇటీవలే విడుదలైన ట్రైలర్ కు అద్భుతమైన రెస్పాన్స్ తో యూట్యూబ్ లో ట్రెండింగ్ లో ఉంది. ఈ చిత్రం ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంది అన్నారు నిర్మాత కిరణ్ కుమార్. ఈ చిత్రాన్ని ఎస్ కె ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఆంధ్ర మరియు తెలంగాణలో గ్రాండ్ గా మార్చి 21న విడుదల కానుంది.





## మార్చి 21న వస్తున్న "రాజుగారి దొంగలు"

లోహిత్ కల్యాణ్, రాజేష్ కుంచాడా, జోషిత్ రాజ్ కుమార్, కైలాష్ వేలాయుధన్, పూజా విశ్వేశ్వర్, టీవీ రామన్, ఆర్కే నాయుడు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రాజు గారి దొంగలు. ఈ చిత్రాన్ని నడిమింటి లిఖిత సమర్పణలో హిటాసో ఫిలిం కంపెనీ బ్యానర్ పై నడిమింటి బంగారునాయుడు నిర్మిస్తున్నారు. దర్శకుడు లోకేష్ రనాల్ హిటాసో రూపొందిస్తున్నారు. ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని మార్చి 21న ప్రపంచం వ్యాప్తంగా విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా దర్శకుడు లోకేష్ రనాల్ హిటాసో మాట్లాడుతూ మంచి వైవిధ్యమైన కథతో సస్పెన్స్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుందని, ఈ నెల 21న మీ ముందుకు తీసుకొస్తున్నామని తెలుగు ప్రేక్షకులందరు ఆదరించాలని అన్నారు.ఈ చిత్రానికి డీవోపీ – సందీప్ బదుల, ప్రకాష్ రెడ్డి, స్టోరీ రైటర్స్ – సుమంత్ పల్లాటి, సూరాడ బ్రహ్మ విజయ్, మ్యూజిక్ – నాఫల్ రాజా ఏఐఎస్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – రాజవంశీ, పీఆర్ఓ – చందు రమేష్, బ్యానర్ – హిటాసో ఫిలిం కంపెనీ, సమర్పణ – నడిమింటి లిఖిత, నిర్మాత – నడిమింటి బంగారునాయుడు, దర్శకత్వం – లోకేష్ రనాల్ హిటాసో.

## అర్జున్ S/O వైజయంతి' ఇంటెన్స్ ప్రీ-టీజర్ రిలీజ్



నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ఇప్పటికే ఫస్ట్ లుక్ స్ట్రాంగ్ ఇంపాక్ట్ ని క్రియేట్ చేసింది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు.

ఈ రోజు మూవీ ప్రీ-టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. రాబోయే ఇంటెన్స్ యాక్షన్, ఉత్కంఠను రుచి చూపించే అద్భుతమైన ప్రీ-టీజర్ విడుదలతో ఉత్సాహం న్యూ హైట్స్ కి చేరుకుంది. ప్రీటీజర్ లో కళ్యాణ్ రామ్ ఒక పడవపై కూర్చుని, సముద్రం వైపు చూస్తూ తన చూపులు కదలకుండా కనిపిస్తున్నారు. రక్తంతో తడిసిన అతని చొక్కా, అతని చుట్టూ ఉన్న అల్లకల్లోలాన్ని సూచిస్తుంది, పడవలు దగ్గరకు వస్తున్నప్పుడు అతని ఫెరోషియస్ లుక్ జరగబోయే పెద్ద యుద్ధాన్ని చూస్తోంది. ప్రీ-టీజర్ జరగబోయే బ్లాస్ట్ కి టోన్ సెట్ చేసింది. ఇది యాక్షన్ రోలర్ కోస్టర్‌ను అందిస్తుంది. అజనీష్ లోకనాథ్ స్వరపరిచిన నేపథ్య సంగీతం పవర్ ఫుల్ గా వుంది. టీజర్ మార్చి 17న విడుదల అవుతుంది.

ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్ రామ్ ప్రసాద్ అద్భుతమైన విజువల్స్ అందించగా, ఎడిటింగ్ తమ్మిరాజు నిర్వహించగా, స్క్రీన్‌ప్లేను శ్రీకాంత్ విస్సా రాశారు.

## అమెజాన్ ప్రైమ్ లో మన్యం ధీరుడు

అమెజాన్ ప్రైమ్ లో మన్యం ధీరుడు చిత్రం ఈరోజు విడుదల అయింది. ఈ సందర్భంగా విశాఖపట్నం అల్లూరు సీతారామ రాజు పౌర గ్రంథాలయంలో నిర్వహించిన సక్సెస్ మీట్ కి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆర్ వి వి మూవీస్ బ్యానర్ పై ఆర్ వి వి సత్యనారాయణ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం మన్యం ధీరుడు. ఇప్పటికే దేశవ్యాప్తంగా రిలీజ్ అయి సక్సెస్ సాధించిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ లో స్క్రీనింగ్ అవుతుంది.

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి రమణమూర్తి జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో అతి త్వరలో సినీ హబ్ గా విశాఖను మారుస్తామని దీనిపై ఇప్పటికే కమిటీలు వేశామన్నారు. రవీంద్ర భారతి తరహాలో శంకుస్థాపనలు కూడా చేశామని అతి త్వరలోనే దీన్ని పూర్తి చేసి విశాఖ ప్రజలకు అందుబాటులో ఉండే కార్యక్రమం చేస్తామని చెప్పారు. అల్లూరి సీతారామరాజు పాత్ర చేసినటువంటి ఆర్ వి వి సత్యనారాయణ గారిని ఎంతగానో కొనియాడారు. ఇలాంటి చిత్రాలు ప్రస్తుత జనాలకి ఎంతైనా ఉపయోగకరమని ఇది కచ్చితంగా చూడదగ్గ సినిమా అని చెప్పుకొచ్చారు. అనంతరం నిర్మాత, హీరో ఆర్ వి వి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సినిమా కోసం కత్తి యుద్ధం విలువిద్య లో శిక్షణ తీసుకున్నానని, బ్రిటిషర్లకు వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు చేసిన వీరోచిత పోరాటం ప్రేక్షకులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు. ఈ చిత్రం ఎస్ కే ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా రిలీజ్ కావడంతోపాటు ఓటీటి ప్లాట్ ఫామ్ లో కూడా అదే సంస్థతో ఏర్పాటు చేయడం జరిగిందని, దానికి చాలా ఆనందంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విశాఖ మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, డైరెక్టర్ యాద కుమార్, జి ఎస్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కన్నప్ప స్వగ్రామంలోని శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన డైనమిక్ హీరో విష్ణు మంచు



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప చిత్రాన్ని ఏప్రిల్ 25న విడుదల చేయబోతున్నారు. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటి వరకు రిలీజ్ చేసిన రెండు టీజర్‌లు, పాటలు సినిమా మీద అంచనాల్ని పెంచేసాయి. కన్నప్ప రిలీజ్ అయ్యేలోపు ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకుంటానని విష్ణు మంచు చెప్పిన సంగతి తెలిసిందే.తాజాగా విష్ణు మంచు భక్త కన్నప్ప సొంతూరికి వెళ్లారు. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట మండలంలోని ఊటుకూరు గ్రామానికి వెళ్లారు. గ్రామస్థులు, ఆలయ సిబ్బంది విష్ణు మంచుకి, కన్నప్ప టీంకు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ కన్నప్ప స్వగృహాన్ని సందర్శించారు. అక్కడి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాన్ని అభివృద్ధి చేస్తానని కూడా విష్ణు మంచు హామీ ఇచ్చారు. కన్నప్ప చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, కాజల్ అగర్వాల్, ప్రీతి ముకుందన్ వంటి వారు నటించారు. ఈ చిత్రానికి స్టీఫెన్ దేవస్సీ అందించిన పాటలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు శ్రోతల్ని అలరించిన సంగతి తెలిసిందే. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళీ, హిందీ భాషల్లో కన్నప్ప చిత్రాన్ని ఏప్రిల్ 25న భారీ ఎత్తున విడుదల చేయనున్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756